PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 42 సంచిక : 265 | విజయవాడ, శుక్రవారం 28 ఏప్రిల్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Friday 28 April 2023 | Rs

మహారాష్ట్ర రైతులు మరో విజయం

- ముగ్గురు మంత్రులను చర్చలకు పంపిన ప్రభుత్వం
- పలు డిమాండ్లకు అంగీకారం

• లోపలి పేజీలో.. •

30 నుంచి వేసవి సెలవులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని పాఠశాలలకు ఆదివారం నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 29వ తేదీ శనివారంతో ఈ విద్యాసంవత్సరం ముగుస్తుంది. చివరి రోజైన శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటుచేయాలని అన్ని పాఠశాలలకూ పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ గురువారం ఆదేశాలు జారీ చేశారు.

1 నుంచి 9వ తరగతి విద్యార్థుల రిపోర్టు కార్డులను తల్లిదండ్రులకు అందించాలని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాపురోగతిపై తల్లిదండ్రులకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేయాలని, తల్లిదండ్రులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు కూడా ఇవ్వాలని తెలిపారు. తల్లిదండ్రులకు ఫేస్‌మాస్కులు, శానిటైజర్లను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. పిల్లలు వేసవి సెలవుల కార్యకలాపాలలో పాల్గొనేందుకు తల్లిదండ్రులకు సూచనలు అందించాలన్నారు.

ఢిల్లీ పోలీసు ప్రధానకార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఐద్వా అధ్యక్షులు పికె శ్రీమతి టీచర్, ప్రధానకార్యదర్శి మరియం థావలే తదితరులు

పెల్లుబికిన ఆగ్రహం

- రెజ్లర్లకు మద్దతుగా ఢిల్లీ పోలీస్ భవన్ ఎదుట ఆందోళన
- రాష్ట్రపతి జోక్యానికి డిమాండ్
- దేశవ్యాప్తంగా ఆందోళనలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశం గర్వించదగ్గ అగ్రశ్రేణి రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడి చిత్రహింసలకు గురిచేసిన డబ్ల్యుఎఫ్ఐ చీఫ్, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను కాపాడుతున్న బిజెపి, మోడీ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఇన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నా మోడీ సర్కార్ మూగనోము పాటించడం సిగ్గు చేటు అని ప్రజా సంఘాలు విమర్శించాయి. రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు, సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఐదు ప్రజా సంఘాలు ఆందోళనకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం నాడు దేశంలోని వివిధ ప్రాంతాల్లో విస్తృత ప్రదర్శనలు, ధర్నాలు, మానహారాలు నిర్వహించారు. మోడీ సర్కార్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాష్ట్రపతి జోక్యం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ ఆందోళనల్లో వేలాది మంది మహిళలు పాల్గొన్నారు. పంజాబ్, హర్యానా, గుజరాత్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఒడిస్సా, అస్సాం, మణిపూర్, త్రిపుర, జమ్మూ కాశ్మీర్‌లలో నిరసన కార్యక్రమాలు హోరెత్తాయి,. ఏడుగురు మహిళా రెజ్లర్లు (ఇందులో ఒకరు మైనర్) ఫిర్యాదులు చేసినప్పటికీ ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం దిగ్భ్రాంతికరమని, రాజధాని నగరంలో శాంతిభద్రతల వ్యవస్థ పూర్తిగా పతనమైందని విమర్శించారు. . బాధిత మహిళలు న్యాయం కోసం వీధిలో మిగతా 7లో

ముగ్గురు ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య

ప్రజాశక్తి - యంత్రాంగం

పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేదనే కారణంతో ప్రాణాలను బలితీసుకుంటున్నారు. బుధవారం సాయంత్రం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించని ముగ్గురు విద్యార్థులు బలవంతంగా ఆత్మహత్య చేసుకున్నారు. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చారు. కుటుంబసభ్యులు, పోలీసుల వివరాల మేరకు.. చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లికి చెందిన జి.బాలు (19) గంగవరం మండలం మదర్‌థెరిస్సా కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నారు. రెండు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయిన విషయం కుటుంబసభ్యులు, స్నేహితులకు తెలిస్తే ఎగతాళి చేస్తారని..బుధవారం అర్ధరాత్రి పురుగుల మందు తాగారు. కుటుంబసభ్యులు గమనించి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు.

శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురానికి చెందిన బాలక కృష్ణరావు, గౌరమ్మల రెండో కుమారుడు బాలక తరుణ్(16). తల్లిదండ్రులు చెన్నైలో కూలి పనులకు వెళ్లడంతో తాతయ్య, నాయనమ్మ వద్ద ఉంటూ చదువుకుంటున్నారు. టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరుణ్ ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. అన్ని సబ్జెక్టుల్లో ఫెయిల్ అవ్వడంతో మనస్థాపానికి గురై టెక్కలి జిల్లా ఆస్పత్రి సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు.

విశాఖ జిల్లా మల్కాపురం పోలీసుస్టేషన్ పరిధి త్రినాధపురం హనుమాన్ దేవాలయం సమీపంలో నివసిస్తున్న ఆత్మకూరు వెంకటేశ్వరరాజు కుమార్తె అఖిలశ్రీ (16) గాజువాకలోని గాయత్రి కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. కొన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించకపోవడంతో ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

కేంద్ర నిధులపై దృష్టి

- అధికారులకు సిఎం ఆదేశం
- 'ఉపాధి'కి రూ.880 కోట్లు రావాలి
- తాగునీటికి రూ.900 కోట్ల విడుదలకు ఓకే

సమీక్షా సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులపై దృష్టి సారించాలని, శాఖాపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు. జల్‌జీవన్ మిషన్లో భాగంగా కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం ప్రయత్నించాలని, దీనికి అవసరమైన మ్యాచింగ్ గ్రాంటు త్వరలోనే విడుదల చేస్తామని ఆయన పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి సరఫరా పథకాలపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీర్ ఇన్ ఛీఫ్ (ఇఎన్‌సి) మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్‌కు సంబంధించి రూ.900 కోట్లు కావాల్సి ఉందని, మనం ఎంత విడుదల చేస్తే కేంద్రం కూడా అంతే మొత్తం విడుదల చేస్తుందని సిఎంకు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ..రాష్ట్రం నుంచి రూ.900 కోట్లు విడుదల చేస్తామని, కేంద్రం నుండి రావాల్సిన నిధులు వచ్చేలా చూడాలని ఆదేశించారు.

1500 లక్షల పనిదినాలు

ఉపాధి హామీలో భాగంగా 1500 లక్షల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకూ 215.17 లక్షల పనిదినాలు కల్పించామని అధికారులు సిఎంకు వివరించారు. పనిదినాల రూపంలో రూ.5280 కోట్లను, మెటీరియల్ రూపంలో రూ.3520 కోట్లు మొత్తంగా రూ.8800 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.880 కోట్లు కేంద్రం నుండి రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ డబ్బులు తెచ్చుకోవడంపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు.

సూపర్ మార్టులో రూ.30 లక్షల టర్నోవర్ లక్ష్యం

బహుళజాతి కంపెనీలతో జరిగిన ఒప్పందం మేరకు మహిళా మార్టు, చింతపండు ప్రాసెసిర్, లేస్‌పార్కు వంటివి ఇప్పటికే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఒక్కో సూపర్ మార్టులో కనీసం నెలకు రూ.30 లక్షలు టర్నోవర్ లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. కాకినాడ జిల్లా సామర్లకోటలో వస్త్ర పేరుతో ఏర్పాటు చేసిన దుస్తుల తయారీ యూనిట్లో 200 మంది మహిళలకు ఉపాధి దొరుకుతోందని, ట్రెండ్స్, జియో కంపెనీలతో ఒప్పందం చేసుకున్నామని అధికారులు వివరించారు. చిత్తూరు జిల్లా కురబలకోటలో చింతపండు యూనిట్ ద్వారా మూడువేల కుటుంబాలకు చేయూత ఇస్తున్నామని వివరించారు. మహిళల స్వయం సాధికారత కోసం అమల్జేస్తున్న పథకాల ద్వారా అందజేస్తున్న డబ్బులు వారి జీవనోపాధికి ఉపయోగపడేలా మరింత విస్తృత చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అర్హులైన మహిళలకు మరింత అవగాహన కల్పించి బ్యాంకుల నుండి కూడా రుణాలు ఇప్పించి ఉపాధి మార్గాలను సమర్థవంతంగా కొనసాగించాలన్నారు. వారు తయారు చేసే వస్తువులకూ మంచి మార్కెటింగ్ సదుపాయం కల్పించాలన్నారు.

రోడ్ల నాణ్యతపై దృష్టి

రోడ్ల నిర్మాణ నాణ్యతపై అధికారులు మరింత దృష్టి సారించాలని అధికారులను సిఎం ఆదేశించారు. రోడ్డు వేస్తే కనీసం ఐదేళ్లపాటు ఉండేలా చూడాలన్నారు. ఇంజినీర్లు వీటి నాణ్యతపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, సిఎస్ డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ స్పెషల్ సిఎస్ బుడిగి రాజశేఖర్, కమిషనర్ సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి బకాయిలు విడుదల చేయాలి

- పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి
- సిఎంకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు లేఖ

2

పోలీసులపై ఫిర్యాదులకు కంప్లైంట్స్ అథారిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని పోలీసులపై వచ్చే ఫిర్యాదులను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీని ఏర్పాటు చేసింది. పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులుగా ముగ్గురు రిటైర్డు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది.

అథారిటీ సభ్యులుగా రిటైర్డు ఐఎఎస్ ఉదయలక్ష్మి, రిటైర్డు ఐపిఎస్ అధికారులు కెవిబి గోపాలరావు, బత్తిన శ్రీనివాసులును ప్రభుత్వం నియమించింది. వీరు పోలీసులపై వచ్చే ఫిర్యాదులను నమోదు చేసుకుని విచారణ చేస్తారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు విశాఖపట్నం, కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలకు రాజమండ్రి, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు గుంటూరు, రాయలసీమ జిల్లాలకు కర్నూలు కేంద్రంగా కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రతి కేంద్రంలో ముగ్గురు రిటైర్డు డిఎస్‌పి, అడిషనల్ ఎస్‌పి స్థాయి అధికారులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

'అమూల్'ని తరిమేద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

- రాష్ట్ర డెయిరీలకు సహకారమివ్వాలి
- అఖిలపక్ష రైతు సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర పాడి పరిశ్రమ నుంచి 'అమూల్'ను తరిమేద్దామని అఖిల పక్ష రైతు సంఘాలు బుధవారం నాడు ముక్తకంఠంతో తీర్మానించాయి. సహకార రంగాన్ని నిర్వీర్యం చేసే గుత్తాధిపత్య ధోరణలను సహించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పాయి. రాష్ట్రంలో దశాబ్దాలుగా పాడి రైతులకు అండగా వున్న సహకార డెయిరీలను నిర్వీర్యం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం గుజరాత్‌కు చెందిన అమూల్ డెయిరీకి ప్రోత్సాహకాలు ఇవ్వడం తగదని ఆక్షేపించాయి. లాభాలన్నీ గుజరాత్‌కు తరలించుకుపోయే అమూల్‌కు ఇచ్చే ప్రోత్సాహకాలను నిలిపివేసి, రాష్ట్రంలోని పాడిరైతులకు డివిడెండ్ రూపంలో లాభాలను పంచిపెట్టే రాష్ట్ర సహకార డెయిరీలకు ఇవ్వాలని డిమాండ్ చేశాయి.

స్థానిక సహకార డెయిరీలను పరిరక్షించాలని, రైతు పండించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో రౌండ్‌టేబుల్ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు పాడిరైతులకు రూ.4 బోనస్ ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ నాలుగేళ్లలో ఒక్కపైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఐదు దశాబ్దాలుగా రైతులకు అండగా వున్న విజయ, సంగం డెయిరీల నిర్వీర్యానికి ప్రభుత్వం కుట్రలు చేయడం తగదన్నారు. చిత్తూరు జిల్లాలో శ్రీజ మహిళా కో-ఆపరేటివ్ సొసైటీ కూడా పాలసేకరణ చేస్తోందని, ఇలాంటి సంస్థలకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా, రాష్ట్రంలోని రూ.వేల కోట్ల విలువ చేసే రాష్ట్ర డెయిరీల ఆస్తులను అమూల్‌కు కారుచౌకగా 99 ఏళ్లపాటు లీజుకివ్వడం సరికాదన్నారు. ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తోందని విమర్శించారు. అలాగే ప్రతిగింజనూ కొంటామన్న ప్రభుత్వం.. ఆచరణలో చేతులెత్తేసిందని విమర్శించారు. సివిల్ సప్లయ్ మిగతా 2లో

తాడేపల్లిలోని పంచాయితీరాజ్ కమిషనరేట్ వద్ద నిరసన తెలియజేస్తున్న సర్పంచులు

సర్పంచుల సమస్యలు పరిష్కరించాలి

- మంత్రికి సర్పంచుల సంక్షేమ సంఘం వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సర్పంచుల సమస్యలు, డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం కోరింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి బి ముత్యాలనాయుడును సంఘం నాయకులు గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు కింద రూ.2010 కోట్ల బాకీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని పేర్కొన్నారు. అంసెబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ప్రవేశించి కేంద్రానికి పంపితే నిధులు విడుదలవుతాయని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో గ్రీన్ అంబాసిడర్ల జీతాలు రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీ సర్పంచుల ఆధీనంలోనే గ్రామ సచివాలయాల కార్యకలాపాలు జరగాలని కోరారు. గౌరవ వేతనం రూ.15 వేలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. గడపగడపకు కార్యక్రమంతో సమస్యల పరిష్కారానికి విడుదల చేస్తున్న రూ.20 లక్షల నిధులు సర్పంచుల పరిధిలో జరిగేలా ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. మైనర్ పంచాయతీ విద్యుత్ బిల్లులు, తాగునీటి సరఫరా, వీధిలైట్ల ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఆ సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, ఎపి పంచాయతీ పరిషత్తు ఛైర్మన్ జాస్తి వీరాంజనేయులు, నాయకులు కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.

విశాఖలో కిడ్నీ మాఫియా కలకలం

- కారు డ్రైవర్ ట్రాప్ చేసి కిడ్నీ దోపిడీ
- నడవలేని స్థితిలో యువకుడు
- ఆస్పత్రి సీజ్

ప్రజాశక్తి-మధురవాడ, పెందుర్తి, విశాఖ

విశాఖలో కిడ్నీ మాఫియా బండారం బట్టబయలైంది. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వారిని టార్గెట్ చేసిన ఈ ముఠా.. కిడ్నీ తీసుకుని మోసం చేసింది. బాధితుడి ఫిర్యాదుతో ఈ అరాచకాలు బయటపడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధురవాడ వాంబేకాలనీకి చెందిన జి.వినయ్‌కుమార్ కారు డ్రైవర్‌గా పని చేస్తూ తల్లితండ్రులు కనకదుర్గ, నరేంద్రతో కలిసి నివాసముంటున్నారు. వినయ్‌కుమార్‌కు ఎనిమిదేళ్ల క్రిందట వివాహమైనప్పటికీ వ్యక్తిగత కారణాలతో ఆరేళ్ల క్రితం విడాకులు తీసుకున్నారు. ఈ క్రమంలో స్థానికంగా ఉంటున్న కిడ్నీ రాకెట్ ముఠా సభ్యుడు కామరాజుతో వినయ్‌కుమార్‌కు పరిచయం ఏర్పడింది. తన ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగాలేవని ముఠా సభ్యులతో తన బాధను చెప్పుకున్నారు. ఇదే అదునుగా భావించిన కామరాజు కిడ్నీ అమ్మితే రూ.8.5 లక్షలు ఇస్తారని విజయ్‌ను నమ్మించాడు. దీంతో గతేడాది డిసెంబర్‌లో వినయ్‌కుమార్‌కు నగరంలోని ఓ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు చేయించారు. ఈ విషయం విజయ్‌కుమార్ తల్లిదండ్రులకు తెలియడంతో మందలించి హైదరాబాద్ పంపించారు. ఆ తర్వాత వినయ్‌కుమార్‌కు కామరాజు ఫోనుచేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. కిడ్నీ ఇస్తానని మోసం చేశావని, మీ ఇంట్లో సామన్లు తీసుకొచ్చేస్తానని, మీ అమ్మానాన్నలను రోడ్డు మీదకు లాగేస్తానని హెచ్చరించడంతో భయపడి విశాఖ వచ్చేశాడు. కిడ్నీ ముఠా సభ్యులు విజయ్‌కుమార్‌ను పెందుర్తిలోని తిరుమల హాస్పటల్‌కు తీసుకెళ్లి కిడ్నీ తీయించారు. రూ.8 లక్షలు చెల్లించడానికి అంగీకరించిన ముఠా సభ్యులు కేవలం రూ.2.5 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉన్నానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. తనతోపాటు మరికొందరి కిడ్నీలు కూడా లాగేశారని తెలిపాడు. దీనిపై స్పందించిన డిఎంహెచ్ఒ పి.జగదీశ్వరరావు, విమ్స్ డైరెక్టర్ రాంబాబు, ఎసిపి నరసింహామూర్తి తిరుమల హాస్పటల్‌కు చేరుకొని రికార్డులను పరిశీలించారు. డిఎంహెచ్ఒ జగదీశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఆస్పత్రికి ఎటువంటి అనుమతులూ లేవని, రిజిస్ట్రేషన్ లేకుండా ఐదేళ్లుగా నడుపుతున్నారని తెలిపారు.

కాలనీ వాసుల ఆందోళన

బాధితుడు వినయ్‌కుమార్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సాయంత్రం వాంబే కాలనీవాసులు ఆందోళన చేశారు. బాధితుడిని మంచం మీద పడుకోబెట్టి రోడ్డుకు అడ్డంగా ఉంచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పిఎం.పాలెం సిఐ తన సిబ్బందితో వచ్చి బాధితునికి మెరుగైన వైద్యం అందిస్తామని, ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. వినయ్‌కుమార్‌ను మెరుగైన వైద్యం కోసం కెజిహెచ్‌కు తరలించారు.

అనుమతులు లేకుండా నిర్వహణ

తిరుమల హాస్పటల్‌ను అధికారులు సీజ్ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎంహెచ్ఒ పి.జగదీశ్వరరావు, విమ్స్ డైరెక్టర్ రాంబాబు, ఎసిపి నరసింహామూర్తి తిరుమల హాస్పటల్‌కు చేరుకొని రికార్డులను పరిశీలించారు. అనుమతి లేకుండా ఆస్పత్రి నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో నిర్ధారించారు. ఈ నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. కలెక్టర్ ఆదేశాలతో ఆస్పత్రికి తహశీల్దార్ తాళాలు వేశారు.

'మోడీ... ఓ విష సర్పం'

- బిజెపికి ఖర్గే కౌంటర్
- ఆనక వివరణ

కల్బుర్గి : కర్ణాటకలో ఎన్నికల ప్రచార గడువు దగ్గర పడుతుండడంతో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. విద్వేషం బయట నుంచి వస్తోందని బిజెపి చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే కౌంటర్ ఇస్తూ ప్రధాని మోడీ ఓ విష సర్పం లాంటివారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు చేసినందుకు ఖర్గే క్షమాపణ చెప్పాలని బిజెపి డిమాండ్ చేసింది. గురువారం కల్బుర్గిలో జరిగిన ఒక ఎన్నికల బహిరంగ సభలో ఖర్గే మాట్లాడుతూ, ఈ వ్యాఖ్యలు చేశారు "మీరు ఈ విషయాన్ని సరిగ్గా అర్థం చేసుకోండి, మోడీ విషపూరితమైన సర్పం వంటివారు, అది విషమా కాదా అని పరీక్షించాలని చూడకండి, మీరు పరీక్షిస్తే, చచ్చిపోతారు. మోడీ వంటి వ్యక్తి మీకు ఇస్తున్నందున అది విషం కాదని మీరు అనుకోవచ్చు, కానీ మీరు పరీక్షించారో వెంటనే చనిపోవడం ఖాయం." అని ఖర్గే వ్యాఖ్యానించారు. ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో ఖర్గే గడగ్ జిల్లాలోని రాన్‌లో మరో ఎన్నికల సభలో మాట్లాడుతూ, తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలు మోడీని ఉద్దేశించినవి కావని, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్ధాంతానివని అన్నారు. ప్రధాని మోడీతో తన పోరాటం వ్యక్తిగత పోరాటం కాదని, ఇది సైద్ధాంతిక పోరు అని స్పష్టం చేశారు. ఎవరి మనోభావాలను దెబ్బతీయాలన్నది తన అభిమతం కాదని చెప్పారు. తెలుసో, తెలియకో ఎవరి భావాలైనా దెబ్బతింటే అది అస్సలు తన ఉద్దేశ్యమే కాదని ట్వీట్‌చేశారు. బిజెపి విషపూరితమైన పాము వంటిదన్నది తన ఉద్దేశ్యమని అన్నారు. వ్యక్తిగతంగా ఎవరిపైనా తనకు ఎలాంటి ద్వేషభావం లేదని అన్నారు. మోడీని ఉద్దేశించి తాను మాట్లాడలేదన్నారు. "బిజెపి అవినీతిలో కూరుకుపోయింది. ఎవరైనా దాన్ని ప్రశ్నిస్తే, వెంటనే ఐటి. ఇడి మిగతా 7లో

కొత్త పిఆర్‌సి కమిషన్‌పై త్వరలో నిర్ణయం : బొత్స

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన కొత్త పిఆర్‌సి కమిషన్ నియామకంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. పలు ఉద్యోగ సంఘాల నాయకులతో సచివాలయంలో గురువారం ఆయన మర్యాదపూర్వక సమావేశం నిర్వహించాంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 1 నుంచి ఉద్యోగులకు సంబంధించిన వివిధ అంశాలపై జీవోలు జారీ అవుతాయన్నారు. ఉద్యోగుల బకాయిల్లో 70 శాతం చెల్లించామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై చర్చించామని, అమలుకు స్పష్టమైన విధివిధానాలను రూపొందిస్తామన్నారు. ఎపి జెఎసి - అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి రూ.1800 కోట్ల బకాయిలు ఇంకా రావాలని, అవి ఎప్పుడు చెల్లిస్తారో తెలియదన్నారు. కొత్త డిఎపై రెండు, మూడు రోజుల్లో జివో వచ్చే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ ఛైర్మన్ కాకర్ల వెంకట రామిరెడ్డి మీడియాతో చెప్పారు.

సమస్యలు పరిష్కరించాలి

- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాలు
- ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వేర్వేరుగా వినతిపత్రాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్‌ను ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, ఆంధ్రద్రేశ్ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సంక్షేమ సంస్థ, ఎపి గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సంఘం విడివిడిగా కలిసి గురువారం వినతిపత్రాలు అందించాయి. ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ అబ్దుల్, కూన వెంకట సత్యనారాయణ కోరారు. ఉద్యోగులకు న్యూస్‌పేపర్ అలవెన్సులు రావడం లేదని తెలిపారు. ప్రమోషన్ ఛానల్‌ను రూపొందించి సర్వీస్ రూల్స్‌లో పొందుపరచాలని కోరారు. అర్హులైన వారికి ఈ ఏడాది చివరి నాటికి పదోన్నతులు కల్పించాలని తెలిపారు. మే 8 నుంచి బదిలీలు చేపడతామని అజయ్‌జైన్ వారితో అన్నారు. ఆర్థిక ప్రయోజనాల అంశాలను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, ఆర్థికేతర ప్రయోజనాల అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. బదిలీలను పారదర్శకంగా జరపాలని సంక్షేమ సంస్థ అధ్యక్షులు అరలయ్య, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అంజన్ రెడ్డి కోరారు. చట్టప్రకారం రెగ్యులర్ చేయాల్సిన సమయం కంటే మొదటి దఫా 9 నెలలు, రెండో దఫా 5 నెలలు ఆలస్యంగా చేశారని, ఆ కాలాలను రెగ్యులర్ చేయాలని కోరారు. విధుల నిమిత్తం మండల, ఇతర ప్రదేశాలకు చేస్తున్న ప్రయాణాలకు టిఎ, డిఎ ఇవ్వాలని తెలిపారు. ఒకరికే రిపోర్టింగ్ చేసే విధానం అమలు చేయాలని కోరారు. ఇహెచ్ఎస్ కార్డులు విడుదల చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, అసోసియేట్ ఛైర్మన్ ఫణిపేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

'అమూల్'ని తరిమేద్దాం

(మొదటి పేజీ తరువాయి

కార్పొరేషన్ ద్వారా రూ.40 వేలకోట్ల అప్పులను చేయించి, వాటితో ధాన్యం సేకరించకుండా బటన్ నొక్కుడు కార్యక్రమాలకు మళ్లించడం తగదన్నారు.

ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు మాట్లాడుతూ.. గుజరాత్‌కు చెందిన అమూల్‌కు ఇచ్చే సదుపాయాలను స్థానిక డెయిరీలకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇవ్వదని ప్రశ్నించారు. గ్రామాల్లోని పాలసేకరణ కేంద్రాలను సొసైటీలుగా మార్చి బలోపేతం చేయాలని కోరారు. రైతు సంఘాల నాయకులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, కెవివి ప్రసాద్, సీనియర్ న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు చలసాని శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఐద్వా రాష్ట్ర నాయకులు కె శ్రీదేవి తదితరులు మాట్లాడారు. కర్ణాటక తరహాలో రాష్ట్రంలోని పాడిరైతులు కూడా సంఘటితంగా అమూల్ డెయిరీని తరిమికొట్టాలని కోరారు. పాడి రైతులను ఆదుకునేందుకు క్షీరబంధు, ధాన్యం రైతులకు రైతుబంధు పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘం నాయకులు వి కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌరసమాఖ్య కన్వీనరు సిహెచ్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి బకాయిలు విడుదల చేయాలి

- పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి • సిఎంకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామీణ ఉపాధి హామీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సదుపాయాలు కల్పించడంతోపాటు వడదెబ్బతో మృతిచెందిన వారికి పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి గురువారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు లేఖ రాశారు.

'గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేదలకు ప్రధానమైన వనరు. పనులు బాగా కల్పించిన చోట పేదల వలసలు తగ్గాయి. పేదల కొనుగోలు శక్తి పెరిగింది. చిన్న, సన్నకారు రైతుల భూములు అభివృద్ధి చెందాయి. చెరువు పూడికతీతల వల్ల భూగర్భ జలాలు పెరిగినట్లు ప్రభుత్వ లెక్కలు తెలియజేస్తున్నాయి. ఉపాధి హామీ చట్టం అంటే గ్రామీణ పేదలకు ఒక వరం లాంటిది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టానికి కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించింది. పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించడం లేదు. సమ్మర్ అలవెన్సు రద్దు చేసింది. చేసిన పనికి నెలల తరబడి వేతనాలివ్వడం లేదు. రెండు పూటలా పని చేయించడం వల్ల వడదెబ్బకి అనేక మంది కూలీలు చనిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీచట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఎనిమిది సంవత్సరాలుగా ఈ పథకానికి ఇవ్వాల్సిన నిధులు సక్రమంగా విడుదల చేయడం లేదు. చట్టం ప్రారంభంలో 90 శాతం కూలీల ద్వారా, 10 శాతం మెటీరియల్ ద్వారా చేయాలని చట్టం నిర్ణయించింది. ప్రస్తుతం కూలీలకిచ్చే నిధులను భారీగా తగ్గించి మెటీరియల్ వర్క్ 40 శాతానికి పెంచడం వల్ల కూలీలకు భారీగా పనిదినాలు తగ్గిపోయాయి. కుటుంబానికి 100 రోజులు పని కల్పించాల్సి ఉండగా, మన రాష్ట్రంలో ప్రతి ఏడాది సగటున 50 రోజులకు మించి పని కల్పించడం లేదు. 100 రోజులు చేసిన కుటుంబాలు 15 శాతం మించడం లేదు. ఉదాహరణకు 2020-21లో కేంద్రం కూలీల వేతనాలకు రూ.2,592 కోట్లు కేటాయిస్తే, ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.1500 కోట్లు తగ్గించేసింది. దీనివల్ల రాష్ట్రంలో సుమారు 32 లక్షల కుటుంబాలకు పని కల్పిస్తే రూ.481 కోట్లు వేతనాలు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటికి రు.273 కోట్లు మాత్రమే చెల్లించారు. ఇంకా రూ.208 కోట్లు బకాయిలున్నాయి. వారం వారం కూలీ చెల్లించాలని చట్టం చెబుతుండగా పూట గడిచే పేదలు నెలల తరబడి కూలీలు చెల్లించకపోతే వారు ఎలా బతకగలరో మీకు తెలియనిది కాదు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోంది. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఈ పథకం సమర్థవంతంగా పనిచేసేలా నిధుల బకాయిలు విడుదల చేసేలా చూడగలరని కోరుతున్నాను' అని పేర్కొన్నారు. 'మన రాష్ట్రంలో ఫిబ్రవరి - జూన్ వరకు తీవ్రమైన ఎండల కారణంగా 20-30 శాతం సమ్మర్ అలవెన్సు ఇచ్చేవారు. ఈ ఏడాది రద్దు చేశారు. కొలతల ప్రకారం పని నిర్ణయించడం వల్ల పేదలు తెల్లారకముందే పనికి వెళ్లి ఎండ ఎక్కేలోపు ఇంటికి చేరుకునేవారు. ఈ ఏడాది రెండు పూటలా పని చేయాలని నిబంధనలు విధించడం వల్ల అనేక మంది పేదలు వడదెబ్బకు చనిపోతున్నారు. వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయమూ అందక అనాథలవుతున్నాయి. గతంలో పని చేసే చోట ఎండ తీవ్రత నుండి రక్షించడానికి టెంట్లు, మంచినీరు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ తదితర సౌకర్యాలు కల్పించేవారు. ప్రస్తుతం వీటన్నిటినీ రద్దు చేశారు. వెంటనే ఈ సౌకర్యాలను పునరుద్ధరించాలని కోరుతున్నాను. ఉపాధి హామీ చట్టం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం తమ బడ్జెట్‌లో కనీసం రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి. 100 రోజులు చేసిన కుటుంబాలకు అదనంగా 50 రోజులు ఇవ్వాలి. సమ్మర్ అలవెన్సు చెల్లించాలి. పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు, చనిపోయిన వారి కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. తక్షణమే బకాయిలున్న కూలీ వేతనాలు చెల్లించాలి' అని కోరారు.

తీవ్రమైన వడదెబ్బను తట్టుకోలేక చనిపోయినవారిలో కొంతమంది

- వెంకటరావు (60) - మాసంగి గ్రామం, కొత్తూరు మండలం, శ్రీకాకుళం.
- దట్టి నూకరాజు (47) - కోటపాడు గ్రామం, వి.మాడుగుల మండలం, అనకాపల్లి.
- చిన్న రామాంజనేయులు (25) - హెసూరు గ్రామం, పత్తికొండ మండలం, కర్నూలు.
- హిమామ్ (50)- రాయనిపేట గ్రామం, శింగనమల మండలం, అనంతపురం.
- కోట జయరాజు (51) - కృష్ణారావుపాలెం, ఎ.కొండూరు మండలం, ఎన్‌టిఆర్.
- ఎచ్చర్ల పార్వతి (47) నాగూరు గ్రామం, గరుగుబిల్లి మండలం, పార్వతీపురం మన్యం.

పక్షపాత ధోరణితో పోలీస్‌శాఖ

- డిజిపికి చంద్రబాబు లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ చట్టాన్ని ధిక్కరించి పక్షపాత ధోరణితో పనిచేస్తోందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులే అందుకు ప్రత్యక్ష సాక్ష్యమని పేర్కొన్నారు. కుప్పం కేసులపై డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డికి గురువారం ఆయన లేఖ రాశారు. వైసిపి నేతల ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలో 34 మంది టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులతో రౌడీషీట్లు తెరిచేందుకు రంగం సిద్ధం చేశారని తెలిపారు. పోలీసులు వైసిపి నాయకుల పట్ల ఒకలా, టిడిపి నాయకుల పట్ల మరోలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలీసు, రెవెన్యూ అధికారులు కలిసి టిడిపి కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి చట్టాన్ని సైతం దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించిన డిఎస్‌పి సుధాకర్ రెడ్డి, సిఐ శ్రీధర్, ఎస్ఐ కృష్ణయ్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మానవత్వం లేని ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వానికి మానవత్వం లేనిదని ట్విట్టర్‌లో చంద్రబాబు విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో మరణించిన బాలికకు రూ.8 లక్షల పరిహారం అందించాలని మానవ హక్కుల సంఘం (హెచ్‌ఆర్‌సి) చెప్పిందని తెలిపారు. ఇవ్వడం కుదరదంటూ ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లిందని పేర్కొన్నారు. ఇదేనా సంక్షేమ ప్రభుత్వం? కనీస మానవత్వం కూడా లేదా? అని ప్రశ్నించారు. చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాల్టీ పరిధిలోని గుల్లేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో కోడిగుడ్డు తిని మరణించిన చిన్నారి కుటుంబానికి హెచ్‌ఆర్‌సి చెప్పినట్టుగా పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

సీలేరు హైడ్రో ప్రాజెక్టు విస్తరణకు గ్రీన్ సిగ్నల్

- 2024 చివరి నాటికి పూర్తి • జెన్‌కో ఎమ్‌డి చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దిగువ సీలేరు హైడ్రో పవర్ ప్రాజెక్టు విస్తరణకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ పర్యావరణ అనుమతిచ్చినట్లు జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు వెల్లడించారు. అటవీ మంత్రిత్వశాఖ పరిధిలోని ఇంపాక్ట్ అసెస్‌మెంట్ విభాగం నుంచి ఆదేశాలు అందాయని తెలిపారు. ఈ అంశాలపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌కు విద్యుత్‌సౌధలో గురువారం వివరించారు. సీలేరు వద్ద అదనంగా వచ్చే రెండు 115 మెగావాట్ల జలవిద్యుత్ భవిష్యత్తులో ఇంధన డిమాండ్‌ను తీర్చడానికి దోహదపడుతుందని విజయానంద్ అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ అనేక రెట్లు పెరిగిందని, ఏప్రిల్ 20న రికార్డు స్థాయిలో 247 మిలియన్ యూనిట్ల(ఎంయు)కు చేరుకుందని అన్నారు. అదనపు యూనిట్లను ఇన్‌స్టాల్ చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఇప్పటికే ఉన్నాయని చక్రధర్‌బాబు వివరించారు. తక్కువ సమయంలో పనులు పూర్తవుతాయని, యూనిట్లను త్వరగా ప్రారంభించే అవకాశం ఉందని చెప్పారు. పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ సూచించిన నిబంధనలు పూర్తిచేశామన్నారు. అదనపు యూనిట్లను అందించే కాంట్రాక్టరు ఇప్పటికే అందుబాటులో ఉన్నందున, పనులను ఒకేసారి ప్రారంభించి వీలైనంత తక్కువ సమయంలో పూర్తిచేయవచ్చని తెలిపారు. రూ.415 కోట్లతో 2024 నాటికి వీటిని పూర్తిచేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. స్థానిక, చుట్టుపక్కల గ్రామాల ప్రయోజనాల కోసం రూ.11 కోట్ల వ్యయంతో పర్యావరణ పరిరక్షణ కేంద్ర మంత్రిత్వశాఖ పర్యావరణ నిర్వహణ ప్రణాళిక (ఇఎంపి)ను అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి సన్నద్ధంగా ఉందని, అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుందన్నారు. ఇప్పటికే కృష్ణపట్నం ప్లాంట్‌లో మూడో యూనిట్ మార్చి నుంచి పనిచేస్తోందని చెప్పారు. ఎన్‌టిటిపిఎస్‌లో మరో యూనిట్ మూడు నెలల్లో అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ సమీక్షలో జెన్‌కో డైరెక్టర్లు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోడీని గద్దె దింపాల్సిందే

ప్రజాశక్తి- యంత్రాంగం

మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించకపోతే ప్రజల మనుగడకే ప్రమాదం ఏర్పడుతోందని, దేశాన్ని తిరోగమనం వైపు తీసుకువెళ్తున్న బిజెపికి ప్రజలు బుద్ధిచెప్పాలని సిపిఎం, సిపిఐ నాయకులు కోరారు. బిజెపి ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రచారభేరిలో భాగంగా గురువారం పలు జిల్లాల్లో బహిరంగ సభలు జరిగాయి. ప్రకాశం జిల్లా అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ..దేశ సంపదను అంబానీ, ఆదానీలకు మోడీ దోచిపెడుతున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ధరలు తగ్గిస్తామని కేంద్ర, రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చాయని..అధికారంలోకి వచ్చిన తరువాత అన్నీ రకాల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్తమీద, పెరుగు, మజ్జిగ మీద కూడా పన్నులు వేసి ప్రజలను దోచుకుంటున్నాయని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. 2024లో బిజెపి అధికారంలోకి వస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందన్నారు. మైనార్టీల రిజర్వేషన్‌లు రద్దుచేసి దళితులు, వెనుకబడిన వర్గాలకు ఇస్తామని చెబుతూ ఆయా తరగతుల మధ్య చిచ్చుపెట్టే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. విజయనగరం కోట వద్ద జరిగిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..బిజెపి మద్దతునిచ్చే పార్టీలన్నీ ప్రజా ద్రోహులని విమర్శించారు. పార్లమెంట్‌లో ఏ చట్టం తెచ్చినా జగన్, చంద్రబాబు మద్దతు ఇస్తూనే ఉన్నారని దుయ్యబట్టారు. పార్వతీపురంలో జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం ప్రజల కోసమా?లేక పెట్టుబడిదారుల కోసమా?అని ప్రశ్నించారు. ప్రజల ప్రయోజనాల కోసం కేంద్రం ఎటువంటి సంస్కరణలు తీసుకురావడం లేదని, కేవలం పెట్టుబడిదారుల కోసమే పనిచేస్తుందని విమర్శించారు. తొలుత పార్వతీపురం ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి మెయిన్ రోడ్డు మీదుగా గిరిజన సామాజిక భవనం వరకు ర్యాలీ చేపట్టారు.



విజయనగరం బహిరంగ సభలో మాట్లాడుతున్న వై.వెంకటేశ్వరరావు

జల పద్దు ఎవరిది?

- హెడ్ ఆఫ్ అకౌంట్‌పై గందరగోళంలో అధికారులు
- వేసవి పనుల నిర్వహణ ఆర్‌డబ్ల్యుఎస్‌కు నిధులు విపత్తుల శాఖకు
- ఇప్పటికీ అకౌంటు లేని ఆర్‌డబ్ల్యుఎస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూపొందించే యాక్షన్ ప్లానుకు నిధుల కేటాయింపు ఎవరు చేయాలనే అంశంపై పైస్థాయి అధికారుల్లోనే తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ ఏడాది సుమారు రూ.95 కోట్లతో ప్లాను రూపొందించినప్పటికీ నిధులు ఎవరి ఖాతాలో వేయాలనేది ఇప్పటికీ స్పష్టత లేదు. నిధులు లేక ప్లాను అనుమతి పొందకపోవడం ఒకెత్తయితే, ఒకవేళ ఇస్తే ఎవరికి ఇవ్వాలనేది ఇప్పటికీ అంతకుచిక్కని ప్రశ్నగా మారింది. వేసవి యాక్షన్‌ప్లాన్‌లో ఇప్పటికీ గ్రామీణ నీటి పారుదల విభాగానికి హెడ్ ఆఫ్ ది అకౌంట్ లేకపోవడం విచిత్రం.

ప్రస్తుతం గ్రామీణ తాగునీటి సరఫరా విభాగానికి నిధులు ఇవ్వడానికి హెడ్ ఆఫ్‌ది అకౌంట్ లేదు. వేసవిలో యాక్షన్ ప్లాను రూపొందించేది ఆర్‌డబ్ల్యుఎస్ ఎక్కడ నీటి అవసరం ఉంది? అక్కడకు ఎంత సరఫరా చేయాలి? ఎలా చేయాలనే అంశాలన్నిటినీ ప్లాను రూపొందిస్తుంది. గతంలో నేరుగా ఆర్‌డబ్ల్యుఎస్‌కు నిధుల కేటాయింపు ఉండేది. గత ప్రభుత్వ హయాంలో వేసవి యాక్షన్ ప్లానును విపత్తులశాఖలోకి మార్చారు. నిధులు విపత్తులశాఖ నుండి కలెక్టర్లకు పంపిస్తున్నారు. జిల్లాల వారీ అవసరమైన నిధులు వారే విడుదల చేసే విధంగా వ్యవస్థలో మార్పులు చేశారు. వాస్తవంగా రాష్ట్రంలో వేసవి యాక్షన్ ప్లాను రూపొందించాల్సింది గ్రామీణ నీటిపారుదలశాఖ. ఎక్కడ ఎన్ని ట్యాంకర్లు పెట్టాలనేది అంచనా వేసేది కూడా ఆ విభాగమే. కొత్తగా రూపొందించిన విధానంలో ప్రణాళిక అంతా ఆర్‌డబ్ల్యుఎస్ చేస్తే కలెక్టర్లు అమలు చేయాలి. దీనికి సంబంధించి హెడ్ ఆఫ్‌ది అకౌంట్ నేరుగా విపత్తుల శాఖకే కేటాయించారు. విపత్తులశాఖకు జిల్లాస్థాయిలో కలెక్టర్రే ప్రధాన అధికారి. నీటిని సరఫరా చేసిన తరువాత ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు వివరాలను కలెక్టర్లకు పంపించాల్సి ఉంటుంది. వారు నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. దీనిపై అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కేటాయింపులూ ఆర్‌డబ్ల్యుఎస్‌కు చేస్తే నేరుగా పర్యవేక్షణ చేస్తామని, ఇప్పుడు ప్లాను రూపొందించడం, అమలు కోసం కలెక్టర్ వద్దకు వెళ్లడం ఆమోదించడం పెద్ద తతంగంగా ఉందని, పైగా నిర్వహణ ఒకరు, పర్యవేక్షణ ఒకరు చేయడం పనుల నిర్వహణలో జాప్యానికి కారణం అవుతుందని అంటున్నారు.

అడిగేది ఎవరు?

ప్రస్తుతం నీటి సరఫరాకు సంబంధించి ఆర్‌డబ్ల్యుఎస్ ప్లాను రూపొందించిన తరువాత నిధుల కేటాయింపు విపత్తులశాఖకు కేటాయించడంతో అసలు పని ఎవరు చేయాలి, నిధులు ఎవరిని ఏ శాఖ అడగాలనేది ప్రశ్నార్థకంగా మారింది. ప్లాను రూపొందించిన వారే అంచనాలు వేస్తారని, వారే పూర్తి అనుమతులు తీసుకుంటారని విపత్తులశాఖ అధికారులు చెబుతున్నారు. నిధులు విపత్తులశాఖకు ఇస్తున్నారని ఇచ్చారో లేదో తెలియక అడగాలో లేదో కూడా స్పష్టత ఉండటం లేదని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు అంటున్నారు. రెండు విభాగాల మధ్య గందరగోళం నెలకొనడంతో ప్రభుత్వం కూడా నిధుల విడుదలలో జాప్యం చేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

టీచర్ల బదిలీ జిఓ 187 ఉపసంహరణ

ప్రజాశక్తి-అమరావతి

ఉపాధ్యాయుల బదిలీ జిఓ 187ను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ గురువారం హైకోర్టులో మెమో దాఖలు చేసింది. ప్రభుత్వం తరపున న్యాయవాది వేగి కొండయ్య దాఖలు చేసిన మెమోను జస్టిస్ గన్నమనేని రామకృష్ణ పసాద్ గురువారం పరిశీలించారు. తదుపరి ఉత్తర్వులను మే 1న జారీ చేస్తామని చెప్పారు. జిఓ 187ను సవాల్ చేస్తూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. తుది ఉత్తర్వుల జారీ వరకు బదిలీల తుది జాబితాను ఖరారు చేయవద్దని గతంలో హైకోర్టు స్టే ఆదేశాలిచ్చింది. 2022-23 విద్యా సంవత్సరానికి ఏప్రిల్ 30 చివరి పని దినమని, 2023-24 విద్యా సంవత్సరం జూన్ 12న మొదలవుతుందని, ఈ నేపథ్యంలో జిఓను ఉపసంహరణ చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కొండయ్య వివరించారు.

భగీరథ జయంతి సందర్భంగా బుధవారం నాడు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

ఏలూరు జిల్లాలో ఫుడ్ పాయిజన్

- 17 మందికి అస్వస్థత

ప్రజాశక్తి - దెందులూరు (ఏలూరు జిల్లా)

కలుషిత ఆహారం తిని 17 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటన ఏలూరు జిల్లా దెందులూరు మండలం కొత్తగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని శింగవరం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి భీమడోలు మండలం గుండుగొలనులో జరిగిన ఒక ఫంక్షన్‌లో మిగిలిపోయిన ఆహార పదార్థాలను గురువారం ఉదయం శింగవరం గ్రామానికి చెందిన పలువురు పేదలకు పంపిణీ చేశారు. ఆహారం తిన్న వారంతా మధ్యాహ్నం సమయంలో వాంతులు, కడుపు నొప్పితో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్థానిక ఆర్‌ఎంపి కొంతమందికి చికిత్స అందించినా బాధితుల సంఖ్య పెరుగుతుండడంతో అప్రమత్తమైన స్థానికులు 108కు సమాచారం అందించారు. తీవ్ర అస్వస్థతకు గురైన 13 మందిని హుటాహుటీన ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో పది మంది చిన్నారులు, ఓ గర్భిణి, ఇద్దరు పురుషులు ఉన్నారు. మరో నలుగురికి ఇంటి వద్దే వైద్యం అందించారు. చికిత్స అనంతరం వారి ఆరోగ్యం కుదుట పడిందని, ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. వీరు తిన్న మటన్ బిర్యాని వల్లే సమస్య వచ్చిందని గుర్తించారు. దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఆదేశాల మేరకు అధికారులు ఆస్పత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఏలూరు ఆర్‌డిఓ పెంచల కిషోర్‌కుమార్ వైద్యాధికారులతో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

అమృతరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గాంధీ, స్టీల్‌ప్లాంట్ కార్మికులు

'అమృతరావు' స్ఫూర్తితో ఉక్కు పోరాటం

- తమనంపల్లి మునిమనవడు గాంధీ

ప్రజాశక్తి-ఉక్కునగరం, విశాఖపట్నం

ఉక్కుసాధకులు తమనంపల్లి అమృతరావు పోరాట స్ఫూర్తితో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకునేందుకు తాను సైతం సిద్ధంగా ఉన్నానని ఆయన మునిమనవడు గాంధీ తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 805వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ విభాగ కార్మికులు కూర్చున్నారు. దీక్షా శిబిరంలో విశాఖ ఉక్కు సాధకులు, స్వాతంత్ర సమరయోధులు, మాజీ శాసనసభ్యులు తమనంపల్లి అమృతరావు 34వ వర్ధంతి సందర్భంగా కార్మికులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. అమృతరావు కృషి ఫలితంగా ఏర్పడిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కార్మికులు చేస్తున్న ఈ పోరాటానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. త్వరలోనే ఈ పోరాటం తప్పక విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు.

దళితుల కోసం రూ.53 వేలకోట్లు ఖర్చు చేశాం : వైసిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఈ నాలుగేళ్ల కాలంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దళితుల కోసం రూ.53 వేలకోట్లు ఖర్చు చేసిందని వైసిపి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. చంద్రబాబు 14 ఏళ్లలో ముఖ్యమంత్రిగా దళితుల కోసం ఎంత ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం వారు మాట్లాడారు. 28 పథకాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసినట్లు చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. రూ.రెండు లక్షల కోట్లను పేదల ఖాతాల్లోకి జమచేస్తే, అందులో ఎక్కువ లబ్ధిపొందింది దళితులేనని అన్నారు. దళితులపై ఏ ప్రభుత్వంలో ఎంత ఖర్చు చేశారో అసెంబ్లీలో చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఈ చర్చల కోసం అవసరమైతే రెండు రోజులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేద్దామని సవాల్ చేశారు.

విశాఖ స్టీల్‌ను కొనేస్తా : కెఎ పాల్

ప్రజాశక్తి-అమరావతి

విశాఖ స్టీల్ ప్లాంటును గ్లోబల్ పీస్ సంస్థ ద్వారా ప్రజల నుంచి విరాళాలు సేకరించి కొనుగోలు చేసేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎ పాల్ హైకోర్టును ఆశ్రయించారు. రూ.8 వేలకోట్లయినా రూ.42 వేలకోట్లయినా సరే తన సంస్థ ద్వారా సేకరించగలనని చెప్పారు. ఈ పిల్‌ను విచారణ చేపట్టాలని ఆయన స్వయంగా హైకోర్టు చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ ఎన్ జయసూర్యతో కూడిన డివిజన్ బెంచ్‌ను కోరారు. విశ్వవ్యాప్తంగా తనకు పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, 5 బిలియన్ డాలర్లయినా సేకరించగలనని చెప్పారు. గ్లోబల్ పీస్ ద్వారా 44 లక్షల వితంతువులను, 32 వేల కుటుంబాలను ఆదుకున్నట్లు చెప్పారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఆదాయ, వ్యయాలపై అధ్యయనం కోసం తెలుగు తెలిసిన హైకోర్టు రిటైర్డు జడ్జిని నియమించాలని కోరారు. నోబెల్ కమిటీకి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ మంత్రి పురుషోత్తం రుపాలా లేఖ రాశారంటూ ఆ లేఖ ప్రతిని అందజేశారు.

ఆ కేసును కొట్టేయండి : ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ

బోగస్ ఆధార్ కార్డులతో తిరుమల శ్రీవారి దర్శనానికి యాత్రికులను తీసుకెళ్లారనే అభియోగాల కేసును కొట్టేయాలంటూ టీచర్స్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ హైకోర్టును ఆశ్రయించారు. టిటిడి విజిలెన్స్ అధికారుల ఫిర్యాదు మేరకు తిరుమల పోలీసులు నమోదుచేసిన కేసును కొట్టేయాలన్న పిటిషన్‌ను గురువారం జస్టిస్ బిఎస్ భానుమతి విచారణ జరిపారు. న్యాయవాది నర్రా శ్రీనివాసరావు వాదిస్తూ.. దర్శన సిఫార్సులు చట్ట నిబంధనల ప్రకారమే చేశారన్నారు. పిఎగా వేణుగోపాల్, డ్రైవర్లు ఆయన వద్ద పనిచేయడం లేదన్నారు. పూర్తి వివరాలు అందించేందుకు గడువు కావాలని పోలీసుల తరపున స్పెషల్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటసాయి కోరారు. దీంతో విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.

మార్గదర్శి కేసులో ఆడిటర్ రిమాండ్ రద్దు

మార్గదర్శి చిట్‌ఫండ్ నిధుల మళ్లింపు కేసులో ఆడిటర్ కుదరవల్లి శ్రవణ్‌కుమార్‌కు కింది కోర్టు రిమాండ్ విధించడాన్ని హైకోర్టు రద్దు చేసింది. విజయవాడ మూడో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు రిమాండ్ ఉత్తర్వులను న్యాయమూర్తులు జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ ఊటుకూరు శ్రీనివాస్‌తో కూడిన ధర్మాసనం తప్పుపట్టింది. డిపాజిటర్ల పరిరక్షణకు ప్రత్యేక చట్టం ఉందని, ఇలాంటి కేసులో అరెస్టయిన వారిని మెజిస్ట్రేట్ వద్ద హాజరుపర్చరాదని, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎదుట హాజరుపర్చాలని స్పష్టం చేసింది. చట్ట నిబంధనల్ని మేజిస్ట్రేట్ అమలు చేయలేదని తప్పుపట్టింది. సెషన్స్ జడ్జి కోర్టులో రూ.50 వేలతో రెండు పూచీకత్తులు సమర్పించాలని శ్రవణ్‌ను ఆదేశించింది. దర్యాప్తునకు సహకరించాలని షరతు విధించింది.రిమాండ్‌ను శ్రవణ్ సవాల్ చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌కు విచారణార్హత ఉందని తేల్చింది.

చంద్రబాబు అవకాశవాది

- మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర రాజకీయాల్లో చంద్రబాబు పచ్చి అవకాశవాది అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2019లో ప్రధాని మోడీని తీవ్రంగా దూషించిన చంద్రబాబు మళ్లీ బిజెపి పంచన చేరడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. జగన్‌ను సైకో అంటున్న చంద్రబాబే ఒక ముసలి సైకో అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు తన 14 ఏళ్ళ పాలనలో ఒక్క పేదవాడినైనా ధనవంతుడిని చేశారా? అని ప్రశ్నించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పేదలకు రూ.2 లక్షల కోట్లు నేరుగా పంచిన జగన్‌ను విమర్శించే నైతిక హక్కు చంద్రబాబుకు లేదన్నారు. గ్రామాల్లో ఐదారు గంటలు తిరిగినా చంద్రబాబును చూసేందుకు జనం రావడం లేదన్నారు. మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు ఆత్మహత్యకు చంద్రబాబు కారణం అన్నారు. గుంటూరు ఆస్పత్రిలో ఉన్న కోడెలను సమీపంలో ఉన్న చంద్రబాబు కనీసం పలకరించలేదన్న మానసిక క్షోభతో ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. సత్తెనపల్లి సభ జనాల్లేక అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. చంద్రబాబు ప్రసంగం మొత్తం అబద్ధాలతో సాగిందన్నారు.

విశ్వసనీయత లేని జగన్

- వర్ల రామయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశ్వసనీయత లేని రాజకీయ నాయకుడు వైఎస్ జగన్ అని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. ప్రతి చర్యలో జగన్ క్రిమినల్ మనస్తత్వం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని, పేదల ద్రోహి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు వయసు 73 అయినా, ఆయన ఆలోచనలు 23 ఏళ్ల యువకుడి కంటే గొప్పగా ఉంటాయని తెలిపారు. ముసలి పులికథను చంద్రబాబుకు ఉద్దేశించి చెప్పిన జగనే నిజమైన ముసలి పులి అని విమర్శించారు. తల్లిదండ్రుల్ని, కుటుంబాన్ని, పెద్దల్ని గౌరవించలేని జగన్ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఎలా గౌరవిస్తారని ప్రశ్నించారు. వివేకానందరెడ్డి హత్యకేసు నుంచి వైఎస్ అవినాష్‌రెడ్డిని కాపాడుకోవడానికి జగన్ తాపత్రయపడుతున్నారని అన్నారు. ఆస్తుల కోసం తన బాబాయిని చంపలేదని వైఎస్ షర్మిల చెప్పారని, ఇలా ఏనాడూ జగన్ ఎందుకు అనలేకపోయారని ప్రశ్నించారు. జగన్ దళితుల ద్రోహి అని తాను ఆధారాలతో సహా నిరూపిస్తానని అన్నారు.

ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు

- మే 5లోగా సిబిఐ ముందు లొంగిపోవాలి : హైకోర్టు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో,పులివెందుల

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్‌ను తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. మే 5లోపు సిబిఐ ముందు లొంగిపోవాలని, లేని పక్షంలో గంగిరెడ్డిని అరెస్ట్ చేయాలని సిబిఐకి న్యాయస్థానం ఆదేశించింది. గంగిరెడ్డి బయట ఉండటం వల్ల.. దర్యాప్తులో సహకరించడానికి ప్రజలు ఎవరూ ముందుకు రావడం లేదని, గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ చిల్లకూరు సుమలత గురువారం పై తీర్పును వెలువరించారు. కోర్టు ప్రారంభంకాగానే సిబిఐ పిటిషన్‌పై న్యాయమూర్తి ఎదుట ఇరు పక్షాలు వాదనలు వినిపించాయి. వివేకా హత్యకు నిందితులను గంగిరెడ్డే ప్రేరేపించారని, ఆయన బయట ఉంటే కేసు దర్యాప్తుకు ఆటంకం కలుగుతుందని సిబిఐ తరపు న్యాయవాది నాగేందర్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. గంగిరెడ్డి బెయిలును సమర్థిస్తూ ఎపి హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రద్దు చేసిందని తెలిపారు. సాక్ష్యాలను తుడిచివేయడంలో గంగిరెడ్డి కీలక పాత్ర పోషించారని, ఆయనకు బెయిల్ పొందే అర్హత లేదని వివేకా కుమార్తె సునీత తరపు న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదించారు. గంగిరెడ్డి తరుపున సీనియర్ అడ్వకేట్ శేషాద్రి నాయుడు వాదనలు వినిపిస్తూ.. బెయిల్ పొందడం నిందితుడి హక్కు అని , గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ప్రస్తావించారు. ఈ సమయంలో సిబిఐ న్యాయవాది కల్పించుకుని, చట్టపరమైన బెయిల్‌ను పొందినప్పుడు కేసు పూర్వాపరాలు, తీవ్రత, నిందితుడి పాత్రను పరిగణనలోకి తీసుకుని దాన్ని రద్దు చేయవచ్చని సుప్రీంకోర్టు కొత్తగా తీర్పునిచ్చిందని చెప్పారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, గంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేస్తున్నట్లు తీర్పునిచ్చారు.

కృష్ణారెడ్డి ఇంటి వద్ద సిబిఐ అధికారులు

వివేకా పిఎ భార్య, కుమారుడి విచారణ

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో అనుమానితుడిగా ఉన్న వివేకా పిఎ కృష్ణారెడ్డిని విచారించేందుకు ఆయన ఇంటికి గురువారం ఉదయం సిబిఐ అధికారులు వెళ్లారు. అయితే అతను ఇంటిలో లేకపోవడంతో ఆయన భార్య సుజాత, కుమారుడు రాజేశ్‌ను విచారించారు. వివిధ అంశాలపై సుమారు నాలుగు గంటల పాటు ఆరా తీశారు. వారి నుంచి కీలక సమాచారాన్ని సేకరించినట్లు సమాచారం. లయోలా కళాశాలలో కృష్ణారెడ్డి లైబ్రేరియన్‌గా పనిచేస్తుండటంతో అక్కడ కూడా వాకబు చేసినట్లు తెలిసింది. ఎంతసేపటికీ కృష్ణారెడ్డి ఇంటికి రాకపోవడంతో సిబిఐ అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. కేసు విచారణ కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో కృష్ణారెడ్డి ఇంటికి సిబిఐ అధికారులు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ధర్నా చేస్తున్న కార్మికులు, కుటుంబసభ్యులు

యుబి పరిశ్రమను ముట్టడించిన కార్మికులు

- ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

ప్రజాశక్తి - రణస్థలం (శ్రీకాకుళం జిల్లా)

శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం బంటుపల్లి వద్ద ఉన్న యునైటెడ్ బ్రేవరీస్ (యుబి) పరిశ్రమను సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు, కుటుంబ సభ్యులు గురువారం ముట్టడించారు. ప్రతి కార్మికుడికి పూర్తిస్థాయి పని దినాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి మాట్లాడుతూ.. యుబి పరిశ్రమ యాజమాన్యం మూడేళ్లుగా కార్మికులకు పూర్తిస్థాయి పని దినాలు కల్పించకపోడంతో 600 మంది కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. పరిశ్రమ పని దినాలు కల్పించనిపక్షంలో చట్ట ప్రకారం 50 శాతం వేతనాలు చెల్లించాలని, చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని యుబి యాజమాన్యాన్ని జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్(జెసిఎల్) ఆదేశించినా యాజమాన్యం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పరిశ్రమలోకి కార్మికులు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పరిశ్రమ గేటు వద్ద కార్మికులు బైఠాయించి, నినాదాలు చేశారు.

మద్దతు తెలిపిన ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

కార్మికుల ఆందోళనకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే జి.కిరణ్‌కుమార్ మద్దతు తెలిపారు. యాజమాన్యం అందుబాటులో లేదని, వారు వచ్చిన తరువాత కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎంపిపి పిన్నింటి సాయికుమార్, టిడిపి, జనసేన పార్టీ నాయకులు కార్మికులకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యుబి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఐ.నారాయణరావు, జె.గంగరాజు, నాయకులు పి.సత్యనారాయణ, టి.వెంకటరమణ, భద్రయ్య, చిన్న, కె.రమణ, రాము, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ నిధులకూ 'మద్యం'పైనే ఆధారం

- బెవరేజ్ కార్పొరేషన్ ద్వారా రుణ సేకరణ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నిధుల కోసం ప్రభుత్వం మద్యం అమ్మకాలపైనే ఆధారపడుతోంది. మద్యం అమ్మకాలు, మద్యంపై సేకరించే రుణాలు, మద్యంపై విధిస్తున్న అదనపు పన్నును ఆదాయంగా చూపిస్తూ తీసుకునే రుణాలే సంక్షేమ నిధులకు ఆసరాగా నిలుస్తున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ఆర్థికశాఖ కేంద్రానికి పంపించిన ఒక నివేదికలో రాతపూర్వకంగా వెల్లడించడం విశేషం. 2022-23 ఒక్క ఏడాదే రూ.13 వేల కోట్లకు పైగా నిధులను బెవరేజ్ కార్పొరేషన్ ద్వారా సేకరించారు. ఇక ప్రతి నెలా కావాల్సిన నిధులను కూడా మద్యంపైనే సమకూర్చుకుంటున్నారు. తాజాగా రాష్ట్ర రుణాలకు సంబంధించి కేంద్రానికి పంపించిన ఒక నివేదికలో ఈ అంశాలను ఆర్థికశాఖ పొందుపరచడం గమనార్హం.

ఇటీవల కాలంగా సంక్షేమ పథకాలకు వ్యయం పెరిగిపోవడంతో ఇతర మార్గాల ద్వారా నిధుల సమీకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే భవిష్యత్తులో మద్యంపై వచ్చే ఆదాయాన్ని గ్యారంటీగా చూపిస్తూ రుణాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఎపి బెవరేజ్ కార్పొరేషన్‌కు కూడా గ్యారంటీ ఇస్తూ భారీగా రుణాన్ని తీసుకుంటున్నారు. ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఏకంగా రూ.13,148.82 కోట్లను ఈ విధంగా రుణంగా సమీకరించుకున్నారు.

ఇందులో కొంత భాగాన్ని చెల్లించి వేయగా, ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఇంకా రూ.12,483.45 కోట్లు రుణం మిగిలి ఉంది. ఇక రాష్ట్రాభివృద్ధి సంస్థకు గ్యారంటీ ఇవ్వడంద్వారా సేకరించిన రూ.21,450 కోట్లను కూడా రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు, నాణ్యమైన విద్య, మహిళా సాధికారతకోసం ఖర్చు చేస్తున్నట్లు ఆర్థికశాఖ పేర్కొంది. మిగిలిన సంస్థలకు ఇస్తున్న గ్యారంటీల ద్వారా సేకరించే రుణాలను మాత్రం ఆయా శాఖల్లోని అవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు ఆర్థికశాఖ వివరించింది.

త్వరలో అంబేద్కర్ రాజకీయ పాఠశాల

- మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అంబేద్కర్ ఆలోచన విధానాలను, గాంధేయవాద సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు త్వరలో రాజకీయ పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు మాజీ మంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ తెలిపారు. గుంటూరులోని వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాజకీయాల్లో అంబేద్కరిజం ద్వారా సామాజిక దృక్పథం, పేదవాడికి సాయం అందించడం, సమాజంలో నిరాదరణకు గురైన తరగతులకు తగిన ప్రోత్సాహం ఇవ్వడం, రాజకీయాల్లో నైతిక విలువలు తదితర అంశాలపై వివిధ తరగతుల వారికి మేధావులు, వివిధ రంగాల నిపుణుల ద్వారా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సిఎం జగన్‌కు దక్కిందన్నారు. గతంలో 28 పథకాలు అమలు చేసినా కేవలం కొంతమందికి మాత్రమే అందేవని, ఇప్పుడు అన్ని పథకాల్లో దళితులకు తగిన ప్రాతినిధ్యం లభిస్తుందని తెలిపారు. కేవలం సబ్సిడీ రుణాలు మాత్రమే ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా అందేవని, ప్రస్తుతం రైతు భరోసా, అమ్మఒడి, చేయూత, చేదోడు, విద్యాదీవెన, వసతి దీవెన, విద్యా కానుక తదితర పథకాల్లో దళితులకు మెరుగైన లబ్ధి చేకూరుతుందని తెలిపారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence
Laurus Labs Limited
CIN: L24239AP2005PLC047518
Registered Office: Laurus Enclave, Plot Office 01, E. Bonangi (V), Parawada (M), Anakapalli (D) - 531021, Andhra Pradesh
Corporate Office: 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana
Phone: +91 40 6659 4333; Fax: +91 40 6659 4320
Email: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

NOTICE OF RECORD DATE

NOTICE is hereby given pursuant to the provisions of Section 91 of the Companies Act, 2013 and rules made thereunder and the Regulations 42 and 43 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, that the Board of Directors at their meeting held on April 27, 2023 approved the payment of 02nd interim dividend for FY 2022-23 @ Rs. 1.20 (60%) per share of Face Value of Rs. 2/- each and "May 10, 2023" is fixed as "Record Date" for determining the eligibility of the Shareholders and the Dividend amount will be paid on or after May 18, 2023.
Further, the notice is also available on the website of the Company at www.lauruslabs.com.

By Order of the Board
For **Laurus Labs Limited**
Place: Hyderabad
Date: April 27, 2023
Sd/- **G.Venkateswar Reddy**
Company Secretary

ఆదరణ పథకం తిరిగి ప్రారంభిస్తాం

- యువగళంలో నారా లోకేష్ హామీ

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

తాము అధికారంలోకి రాగానే ఆదరణ పథకాన్ని తిరిగి ప్రారంభిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ హామీనిచ్చారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర గురువారం కర్నూలు జిల్లా మంత్రాలయం మండలంలో కొనసాగింది. మాధవరం విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన యాత్ర రాయచూర్ సర్కిల్, చెట్నిహల్లి మీదుగా మంత్రాలయం విడిది కేంద్రం వరకూ సాగింది. మాధవరం మీదుగా పాదయాత్ర వెళ్తుండగా వలస కుటుంబాలు ఎదురవ్వడంతో వారి సమస్యలను లోకేష్ అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయానికి నీటివసతి లేక, చేసేందుకు పనులు లేక, ధరలు భారమై తెలంగాణ, గుంటూరుకి వెళ్లి పనులు చేసుకొని తిరిగి వస్తున్నాం అని కూలీలు తెలిపారు. 'తెలుగుదేశం ప్రభుత్వం రాగానే యుద్ధప్రాతిపదికన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి వ్యవసాయానికి నీరందిస్తాం. స్థానికంగానే ఉపాధి దొరికే మార్గాలు చూపుతాం. వలసలు ఆపుతామని' లోకేష్ హామీనిచ్చారు. అనంతరం మంత్రాలయంలో బిసి సామాజికవర్గం ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించారు. బిసిలకు అమలయ్యే ఏ సంక్షేమ కార్యక్రమం తమకు అందడం లేదని బోయ, వాల్మీకులు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. కురువ, వడ్డెర, కల్లుగీత కార్మికులను, రజకులను, మత్స్యకారులను వైసిపి ప్రభుత్వం దగా చేసిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. జగన్ కాన్వాయ్‌కి అడ్డుపడిన రైతులను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వంపై అందరూ పోరాడాలన్నారు. ఉపకులాల వారీగా నియోజకవర్గ స్థాయిలో తరువాత మండల స్థాయిలో కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గొర్రెలు కొనుగోలు చేయడానికి సబ్సిడీ రుణాలు, మందులు, దాణా, మేతలో రాయితీ అందిస్తామని హామీ ఇచ్చారు. బిసిల భద్రత కోసం బిసి రక్షణ చట్టం తీసుకువస్తామని హామీనిచ్చారు. అనంతరం మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం మొత్తంగా 13.6 కిలోమీటర్లు యాత్ర సాగింది. పాదయాత్రలో మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న లోకేష్

కండిషన్ మానిటరింగ్‌పై జాతీయ సదస్సును ప్రారంభిస్తున్న సమీర్ వి కామత్

కండిషన్ మానిటరింగ్ లగ్జరీ కాదు అవసరం

- డిఆర్‌డిఒ చైర్మన్ సమీర్ వి కామత్
- విశాఖలో ఎన్‌ఎస్‌టిఎల్‌లో కండిషన్ మానిటరింగ్‌పై జాతీయ సదస్సు

ప్రజాశక్తి -కరాస, విశాఖపట్నం

కండిషన్ మానిటరింగ్ అనేది లగ్జరీ కోసం కాదని, అవసరమని డిడిఆర్అండ్ డి సెక్రటరీ, డిఆర్‌డిఒ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ అభిప్రాయపడ్డారు. కండిషన్ మానిటరింగ్‌పై విశాఖలోని నేవల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరేటరీ (ఎన్‌ఎస్‌టిఎల్)లోని మానసి ఆడిటోరియంలో ఇండస్ట్రీ 4.0 థీమ్‌తో గురువారం జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును సమీర్ వి కామత్ ప్రారంభించి, మాట్లాడారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యంత్రాలను ఇంజినీర్లు రూపొందించాలని కోరారు. సాంకేతిక పురోగతికి అనుగుణంగా కండిషన్ మానిటరింగ్ అభివృద్ధికి ఈ సదస్సు రోడ్డు మ్యాప్ కావాలని ఆకాంక్షించారు. నేవల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్ డైరెక్టర్ జనరల్ సిద్ధికి మాట్లాడుతూ.. డిజైన్ దశలోనే తగిన జాగ్రత్తలు తీసుకుంటే సిస్టమ్‌లో విశ్వసనీయత, భద్రత, నిర్వహణ సామర్థ్యం పెంపుదలకు ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్‌ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 1990 నుంచి కండిషన్ మానిటరింగ్ డొమైన్‌లో ఎన్‌ఎస్‌టిఎల్ అగ్రగామిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిరల్ సూపరింటెండెంట్ సంజయ్ సాధు, డాక్టర్ వి.భుజంగరావు, పివిఎస్ గణేష్ కుమార్, డాక్టర్ టి.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్‌కు రూ.5,728 కోట్ల నష్టాలు

- సిటీ బ్యాంక్ స్వాధీనంతో ప్రభావం

న్యూఢిల్లీ : ప్రయివేటు రంగంలోని యాక్సిస్ బ్యాంక్ గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రూ.5,728.42 కోట్ల నికర నష్టాలు చవి చూసింది. సిటీ బ్యాంక్ ఇండియా కన్స్యూమర్ బిజినెస్‌ను స్వాధీనం చేసుకున్నట్లు మార్చి1న యాక్సిస్ బ్యాంక్ ప్రకటించింది. ఇందుకోసం రూ.11,603 కోట్లు చెల్లించింది. ఆ సంస్థ స్వాధీనానికి చెల్లింపులు చేయడంతో నష్టాలు చవి చూసింది. ఇంతక్రితం 2021-22 క్యూ4లో రూ.6,625 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ4లో యాక్సిస్ బ్యాంక్ నికర వడ్డీపై ఆదాయం 33 శాతం పెరిగి రూ.11,742 కోట్లకు చేరింది. డిపాజిట్లు 15 శాతం పెరిగినట్లు తెలిపింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.38 శాతం నుంచి 2.02 శాతానికి తగ్గాయని వెల్లడించింది. గడిచిన క్యూ4లో ఏడాదికేడాదితో పోల్చితే రుణాల జారీలో 19 శాతం వృద్ధిని కనబర్చింది. దేశీయ రుణాల విభాగంలో 23 శాతం పెరుగుదల నమోదయ్యింది. రిటైల్ రుణాల్లో 22 శాతం వృద్ధి సాధించింది. బ్యాంక్ బ్యాలెన్స్ షీట్ 12 శాతం పెరిగి రూ.13,17,326 కోట్లకు చేరింది. 2022-23కు గాను బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.1 డివిడెండ్‌ను ప్రకటించారు. గురువారం బిఎస్ఇలో యాక్సిస్ బ్యాంక్ షేర్ 0.76 శాతం తగ్గి రూ.881.05 వద్ద ముగిసింది.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited

Regd.Office: Laurus Enclave, Plot Office 01, E. Bonangi Village, Parawada Mandal, Anakapalli District, Andhra Pradesh - 531021.
Corp.Office: 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

(CIN: L24239AP2005PLC047518)

Extract of Audited Consolidated Financial Results of Laurus Labs Limited for the year ended March 31, 2023 and Unaudited Consolidated Financial results for the quarter ended March 31, 2023 which are prepared in compliance with Indian Accounting Standards.

(₹ in Crores)

SL. No.	Particulars	Quarter ended			Year ended	
		31-Mar-23	31-Dec-22	31-Mar-22	31-Mar-23	31-Mar-22
1	Total revenue from operations	1,380.90	1,544.82	1,424.83	6,040.55	4,935.57
2	Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items)	147.14	277.85	301.71	1,108.94	1,083.85
3	Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items)	147.14	277.85	301.71	1,108.94	1,083.85
4	Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items)	105.27	202.54	231.72	793.43	832.23
5	Total Comprehensive Income for the period	105.36	202.43	235.54	787.80	833.26
6	Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items) attributable to:					
	i) Equity holders of the Company	102.98	203.04	230.50	790.11	827.52
	ii) Non-controlling interests	2.29	(0.50)	1.22	3.32	4.71
7	Total Comprehensive Income for the period attributable to:					
	i) Equity holders of the Company	103.12	202.93	234.32	784.53	828.55
	ii) Non-controlling interests	2.24	(0.50)	1.22	3.27	4.71
8	Equity Share Capital	107.73	107.73	107.47	107.73	107.47
9	Reserves (Excluding Revaluation Reserve) and Non-controlling interests as shown in the Audited Balance Sheet				3,929.80	3,243.72
10	Earnings Per Share (Of ₹ 2/- each)					
	1. Basic : ₹ *	1.90	3.78	4.29	14.69	15.42
	2. Diluted : ₹ *	1.90	3.76	4.28	14.64	15.35

* Not annualised for quarter ended.

Notes :

1. Additional information on Audited standalone financial results for the year ended March 31, 2023 and Unaudited financial results for the quarter ended March 31, 2023

(₹ in Crores)

SL. No.	Particulars	Quarter ended			Year ended	
		31-Mar-23	31-Dec-22	31-Mar-22	31-Mar-23	31-Mar-22
1	Total revenue from operations	1,279.34	1,500.70	1,377.66	5,773.45	4,707.04
2	Profit before tax	136.80	270.34	284.97	1,051.43	975.41
3	Profit after tax	102.28	199.05	221.22	760.38	750.09
4	Total Comprehensive Income for the period	103.52	198.91	223.01	761.17	750.89

2. The above is an extract of the detailed format of Quarterly/Year ended Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Year ended Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com

3. The above financial results of the Company as reviewed by the Audit Committee has been approved by the Board of Directors at its meeting held on April 27, 2023.

By order of the Board
For Laurus Labs Limited

Place: Hyderabad
Date : April 27, 2023

Dr. Satyanarayana Chava
Whole Time Director & Chief Executive Officer

సంపాదకీయం

ఎందుకింత నిర్లక్ష్యం?

న్యాయం కోసం మహిళా రెజ్లర్లు రోడ్డెక్కడం భారత దేశ క్రీడా చరిత్రలోనే అసాధారణం. ఒలింపిక్స్‌లో నాలుగు సార్లు, కామన్వెల్త్, ఆసియాడ్‌లలో అనేక సార్లు పతకాలు సాధించి అంతర్జాతీయంగా భారత దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మహిళా రెజ్లర్లు ఇప్పుడు ఆత్మగౌరవం కోసం రాజధాని నడిబొడ్డున రెండుసార్లు ఆందోళనకు దిగాల్సిన పరిస్థితి రావడం చాలా బాధాకరం. భారత కుస్తీ సమాఖ్య (డబ్ల్యు.ఎఫ్.ఐ)పైన, ఆ సమాఖ్య అధ్యక్షుడు, నేరచరితుడు అయిన బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శర్మ పైన ఒక మైనరుతో సహా ఏడుగురు మహిళా రెజ్లర్లు వారం రోజుల క్రితం ఫిర్యాదు చేస్తే, దానిపై ఇంతవరకు ఎఫ్‌ఐఆరే నమోదు చేయని ఢిల్లీ పోలీసుల నిర్వాకాన్ని ఏమనాలి? న్యాయం కోసం సుప్రీం కోర్టు తలుపుతట్టాల్సిన పరిస్థితికి బాధితులను నెట్టిన పాపం ప్రభుత్వానిదే.. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం వెంటనే స్పందించి ఈ ఆరోపణలు తీవ్రమైనవంటూ శుక్రవారం విచారణ చేపట్టాలని నిర్ణయించింది. మరో వైపు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద 30 మంది రెజ్లర్లు, 200 మందికిపైగా క్రీడాకారులు గత కొన్ని రోజులుగా చేస్తున్న ఆందోళనకు సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, ఇతర రాజకీయ పార్టీల నాయకులు, పౌర సమాజం పెద్దయెత్తున మద్దతు పలకడం ఆహ్వానించదగ్గ పరిణామం. డబ్ల్యు ఎఫ్‌ఐని తన జేబు సంస్థగా మార్చుకుని, పదేళ్లుగా ఆ పదవిలో తిష్టవేసుక్కూర్చున్న బిజెపి ఎంపీ మహిళా అథ్లెట్లపై యథేచ్ఛగా లైంగిక వేధింపులు, క్రిమినల్ బెదిరింపులకు పాల్పడినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నాడు. భారత రెజ్లర్ల సమాఖ్య చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించాలని, డబ్ల్యు ఎఫ్‌ఐని సమూలంగా ప్రక్షాళన చేయాలని, ఆర్థిక అక్రమాలపై దర్యాప్తు జరిపించాలని మహిళా రెజ్లర్లు చేస్తున్న డిమాండ్లు అత్యంత న్యాయసమ్మతమైనవి. వీటిని పరిష్కరించడానికి బదులు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దోషిని కాపాడేందుకు యత్నించడం గర్హనీయం. సాధారణంగా మహిళా అథ్లెట్లు లైంగిక వేధింపుల గురించి ఫిర్యాదు చేయడానికి ముందుకురారు. అందులోనూ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినవారు అసలు ఇష్టపడరు. అటువంటిది వారు బహిరంగంగా రోడ్డెక్కారంటే బిజెపి ఎంపీ గారి వికృత సంస్కృతితో వారు ఎంత నరకయాతన అనుభవించారో అర్థమవుతుంది. బాధితులు జనవరిలో మొదటిసారి జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేసినప్పుడు డబ్ల్యుఎఫ్‌ఐ చీఫ్‌ను నెల రోజుల్లో తొలగిస్తామని, ఆయనపై వచ్చిన ఆరోపణలపై ఒక కమిటీని వేస్తామని, ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చింది. దీంతో ఆందోళనను విరమించారు. మేరీ కోమ్ నేతృత్వంలో అయిదుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక ఇచ్చి చాలా రోజులైనా దానిని బయటకు వెల్లడించలేదు. ఆ కమిటీ విశ్వసనీయత కూడా ప్రశ్నార్థకంగానే ఉంది. మూడు మాసాల క్రితం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవికి తిరిగి ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎన్నికల నిర్వహణకు ఒక అడ్‌హాక్ ప్యానెల్‌ను నియమించింది. మే 9న ఎన్నికలు జరపాలని నిర్ణయించింది. ఈ ఎన్నికల్లో డబ్ల్యు.ఎఫ్.ఐ చీఫ్ పదవిని మళ్లీ దక్కించుకోడానికి బ్రిజ్‌భూషణ్ పావులు కదుపుతున్నాడు. ఒక వేళ అది సాధ్యం కాని పక్షంలో ప్రస్తుతం సమాఖ్య ఉపాధ్యక్షుడిగా ఉన్న తన పుత్ర రత్నాన్ని అధ్యక్షుడ్ని చేయాలని చూస్తున్నాడు. దీంతో కడుపుమండిన రెజ్లర్లు ఏప్రిల్ 21 నుంచి మళ్లీ ఆందోళనకు దిగారు. 'మీ టూ ఉద్యమం' స్ఫూర్తితో వారు ధైర్యంగా గొంతెత్తుతున్నారు. 2012 నుండి 2022 వరకు భారత్‌లోను, విదేశీ గడ్డపైనా ఎప్పుడెప్పుడు ఎలా లైంగిక వేధింపులకు బ్రిజ్‌భూషణ్ పాల్పడినదీ ఆధారాలతో సహా తమ వద్ద ఉన్నాయని వారు చెబుతున్నారు. అయినా, దీనిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడానికి ముందు ప్రిలిమినరీ దర్యాప్తు జరపడానికి కొంత వ్యవధి కావాలని ఢిల్లీ పోలీసులు చెప్పడం హాస్యాస్పదం. కేంద్ర హోం మంత్రిత్వశాఖ అధీనంలో పనిచేసే ఢిల్లీ పోలీసుల తీరు ఇలా వుంటే రాజధానిలో మహిళలకు భద్రత ఎలా ఉంటుంది? నేర సామ్రాజ్యాధిపతి దావూద్ ఇబ్రహీంకు సాయం చేశారన్న ఆరోపణపై గతంలో ఉగ్రవాద నిరోధక చట్టం కింద ఒకసారి అరెస్టయిన వ్యక్తిని తీసుకొచ్చి రెజ్లర్స్ ఫెడరేషన్ అధ్యక్ష స్థానంలో కూచోబెడితే పరిస్థితి ఇలానే ఉంటుంది. బేటీ బచావో, బేటీ పఢావో (ఆడపిల్లలను రక్షించండి, చదివించండి) అని ప్రధాని ఇచ్చే నినాదానికి పూర్తి భిన్నంగా బిజెపి ఎంపీ తీరు ఉన్నది. ప్రభుత్వానికి ఏపాటి చిత్తశుద్ధి వున్నా బ్రిజ్‌భూషణ్‌ను ఆ పదవి నుంచి తక్షణమే తొలగించాలి. రెజ్లర్లు కోరుతున్నట్లుగా ఆయనపై దర్యాప్తు జరిపి కఠినంగా శిక్షించాలి.

మంచి మాట



స్త్రీల జీవిత లక్ష్యం ప్రేమ, పెళ్లి, పిల్లల్ని కనడం మాత్రమే కాదు. మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడాలి. అందుకు వారికి ఉద్యోగం కావాలి. పని చేయడానికి వీలుగా మహిళల వేషధారణ లోనూ మార్పు రావాలి.

- బార్బరా బోడికన్,

19వ శతాబ్దంలో ఇంగ్లండ్ మహిళల హక్కులకై పోరాడారు.

విశ్లేషణ

ప్రజల మనసులో మాట వినండి...

ఈ ధరాభారం మోయలేక సామాన్యుల నడ్డి విరుగుతున్నది. అసలు ధరలు ఆకాశాన్ని ఎందుకు అంటుతున్నాయన్నది మీ మధురస్వరం నుండి వినాలన్న సామాన్యుల ఎదురు చూపులు ఫలించేదెన్నడు? సంవత్సరానికి ఇస్తామన్న రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రజల ఖాతాల్లోకి వేస్తామన్న రూ.1.5 లక్షలు, వ్యవసాయాన్ని రెండింతల లాభం వచ్చేటట్లు చేస్తానన్న ఎన్నికల హామీల్లో ఒక్కటి కూడా నెరవేరలేదంటే ఈ మాటలు మీ మనసులో నుండి వచ్చినవి కావా? దేశాన్ని విశ్వగురువును చేస్తానన్నారే! అలాంటిది ప్రపంచ ఆహార సూచికలో 101వ స్థానానికి చేరి జనం పెడుతున్న ఆకలి కేకలు, పెరిగిపోతున్న నిరుద్యోగం, దేశం వంద లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయిన వైనం... ఇవేవీ మీ మనసులోని మాటల జాబితాలో స్థానం సంపాదించుకోలేదే?

వి. రాంభూపాల్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ (మనసులో మాట) కార్యక్రమం ఈ ఏప్రిల్ 30 నాటికి 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుంటుంది. ప్రపంచంలో ఏ దేశంలోనూ ఏ నాయకుడూ ఇలాంటి గొప్ప ప్రయోగం చేయలేదని బిజెపి అనుకూల మీడియా, ఆర్‌ఎస్‌ఎస్ భావజాల మేధావులు కీర్తి ప్రవచనాలు చేస్తున్నారు. టి.వి చర్చల్లో పాల్గొంటున్న పాలక అనుకూల పారాయణులు యథాశక్తి తమ పాండిత్యం ప్రదర్శిస్తున్నారు. నిజంగానే ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు తన మనసులోని మాట చెబుతున్నారా అనే సందేహం ప్రతి భారతీయుడిలో (అదానీ, అంబానీ లాంటి వారు మినహా) కలుగుతుంది. ఎందుకంటే ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఒక్కసారి కూడా మీడియా సమావేశం జరపలేదు కాబట్టి. ఎన్నికల ముందు చెప్పింది, నేడు చేస్తున్నది వేరు కాబట్టి. తొమ్మిదేళ్ల నాడు చెప్పినదానికి, చేసినదానికి పొంతన లేదు కాబట్టి. ప్రధాని మనసులో మాటను ప్రజలు వినడం కాదు, దేశ ప్రజల మనసులో మాటను ప్రధాని వినాలి.

బిజెపి మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ దృష్టిలో విజయదశమి పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత వుంది. ఆ రోజున ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సరిగ్గా అలాంటి విజయదశమి నాడు 2014 అక్టోబర్ 3న 'ప్రధాని మనసులోని మాట' కార్యక్రమాన్ని మోడీ ప్రారంభించారు. అంటే ఇది పక్కాగా ఆర్‌ఎస్‌ఎస్ మనసులో నుండి పుట్టిన కార్యక్రమం. ఇప్పటి వరకు ప్రధాని మాట్లాడిన 99 ఎపిసోడ్‌లలో అనేక చిన్న చిన్న విషయాలను కూడా మహా నాటకీయంగా చెప్పారు. కర్ణాటకలో సులగిట్టి నరసమ్మ మంత్రసానిగా ఎందరో గర్భిణీలకు సేవలందించిన విషయం గురించి ప్రధాని మన్ కి బాత్ లో చెబుతుంటే... పేదలకేమో మంత్రసానులు, సంపన్నులకు కార్పొరేటు ఆసుపత్రులు అన్న మీ నీతి అర్థంకాలేదు. విజయనగరం జిల్లాలోని ద్వారపూడి పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లలు తమ తల్లిదండ్రులకు రాత్రిపూట చదువు చెబుతున్న విషయం చెబుతుంటే నూతన విద్యావిధానం పేరుతో అత్యధికమంది పేదలను చదువులకు దూరం చేసే ఎత్తుగడ మీ మనసులో వుందని అనుకోలేదు. న్యూజిలాండ్‌లో ఎంపీగా ఎన్నికైన గౌరవ్ శర్మ అనే ప్రవాస భారతీయుడు సంస్కృతంలో ప్రమాణ స్వీకారం చేసిన విషయం పలుకుతుంటే రానున్న రోజుల్లో ప్రాచీనకాలం నాటి వేదాధ్యయనం తప్పనిసరి చేస్తారని గుర్తించలేకపోయాము. ఆసియాలో తొలి మహిళా లోకో పైలట్ సురేఖ యాదవ్ గురించి చెప్పినప్పుడు గుజరాత్‌లో బిల్కిస్ బానో, ఉన్నావోలో మైనర్ అమ్మాయి, ఢిల్లీ నగరంలో నిర్భయపై జరిగిన సామూహిక అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడలేదన్న భారతీయుల సందేహాలను మీ నూరవ మన్ కి బాత్ లో తీరుస్తారని ఆశించవచ్చా!

ప్రజల మనుసులోని మాట

మోడీ పాలనకు ముందు వంట గ్యాస్ రూ.399 ఉంటే నేడు రూ.1150 అయింది. పెట్రోలు రూ. 71 నుండి 110కి, డీజల్ రూ.55 నుండి రూ.97కు, వంటనూనె రూ. 83 నుండి 175కు పెరిగిపోయాయి. ఈ ధరాభారం మోయలేక సామాన్యుల నడ్డి విరుగుతున్నది. అసలు ధరలు ఆకాశాన్ని ఎందుకు అంటుతున్నాయన్నది మీ మధురస్వరం నుండి వినాలన్న సామాన్యుల ఎదురుచూపులు ఫలించేదెన్నడు? సంవత్సరానికి ఇస్తామన్న రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రజల ఖాతాల్లోకి వేస్తామన్న రూ.1.5 లక్షలు, వ్యవసాయాన్ని రెండింతల లాభం వచ్చేటట్లు చేస్తానన్న ఎన్నికల హామీల్లో ఒక్కటి కూడా నెరవేరలేదంటే ఈ మాటలు మనుసులో నుండి వచ్చినవి కావా? దేశాన్ని విశ్వగురువును చేస్తానన్నారే! అలాంటిది ప్రపంచ ఆహార సూచికలో 101వ స్థానానికి చేరి జనం పెడుతున్న ఆకలి కేకలు, పెరిగిపోతున్న నిరుద్యోగం, దేశం వంద లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయిన వైనం... ఇవేవీ మీ మనసులోని మాటల జాబితాలో స్థానం సంపాదించుకోలేదే? ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవలసిన పండుగ రోజులు మనుషుల ప్రాణాలు తీసే రోజులుగా మారుతుంటే మాట్లాడరేం?

దేశాన్ని పట్టి పీడిస్తున్న దారిద్ర్యం, నిరుద్యోగం, పెద్ద నోట్ల రద్దు ప్రభావం, కరోనా మృతుల సంఖ్య పెరగడంలో ప్రభుత్వ బాధ్యత, ప్రైవేటీకరణ విధానాలు, జిఎస్‌టి వల్ల ప్రజలపై పడిన అదనపు భారాలు, అదానీ అవినీతి, వ్యవసాయ రంగం దుస్థితి, రాజ్యాంగ సంస్థల దుర్వినియోగం, ప్రజాస్వామ్య హక్కులపై దాడి, న్యాయస్థానాలను బలహీనం చేసే చర్యలు, మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టే సహచర మంత్రుల ఉపన్యాసాలు, చివరకు తాము నియమించిన మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ పుల్వామా సంఘటనపై చేసిన వాఖ్యలు, తమ పార్టీకి చెందిన సుబ్రమణ్యస్వామి విమర్శల వంటివి ప్రజలను బాధిస్తున్నా... ప్రధాని మనసులోకి ఎక్కలేదు. వీటి గురించి ఆయన నోటి నుండి ఒక్క మాట రాకపోవడం ఆ మనసుకున్న మరకలకు నిదర్శనమా? దేశ సంపదను అవినీతి, అక్రమాల ద్వారా దోచుకొని దాచుకున్న కుబేరుల భరతం పట్టడానికి పెద్ద నోట్ల రద్దు అన్నారు. నల్ల డబ్బును వెలికి తీసి దేశాన్ని ముందుకు తీసుకువెళతామన్నారు. నోట్ల రద్దు నాడు చెప్పిన మాట ఏమైంది? బ్యాంకుల ముందు క్యూలో నిలబడి మరణించిన వారు ప్రధాని మనసులో లేరు. అందుకే వారికి కనీసం నివాళి కూడా అర్పించలేకపోయారు. కరోనా మహమ్మారిని ఎదుర్కోవడంలో మోడీ ప్రభుత్వం అత్యంత నేరపూరితంగా వ్యవహరించింది. అశాస్త్రీయ పద్ధతులు, లాక్‌డౌన్ వల్ల రోడ్లపైన లక్షల మంది వేల కిలోమీటర్ల దూరం నడిచిన తీరు భారతీయుల కళ్ళ ముందు కదులుతూనే వుంది. వ్యాక్సిన్ ఉత్పత్తి, పంపిణీలో అలసత్వం, ఆక్సిజన్ కొరత వల్ల ప్రజల ఆరోగ్యం క్షీణించింది. వేలాది ప్రాణాలు హరించుకు పోయాయి. ఒక జబ్బు కారణంగా కొద్దిరోజుల వ్యవధిలో కొన్ని వేల మంది మరణించడం స్వాతంత్ర్యానంతర చరిత్రలో ఇదే ప్రథమమేమో! కరోనా బాధిత మృతుల సమస్య ప్రధాని మనసులో లేదు. అందుకే మనసు విప్పి ఆయన మాట్లాడలేదు.

స్వావలంబన అంటే ప్రైవేటీకరణా?

దేశాభివృద్ధి, స్వావలంబన, మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా లాంటి నినాదాలు మాటల గారడీగా మారాయి. ప్రజల శ్రమతో, వారు చెల్లించిన పన్నులతో శతాబ్దాలుగా నిర్మించుకుంటూ వస్తున్న ప్రభుత్వ ఆస్తులను అతి చౌకగా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించేయడం మోడీ విధానం. 26,700 కిలోమీటర్ల జాతీయ రహదారులను లీజుకిస్తున్నారు. 43,300 కిలోమీటర్ల విద్యుత్ ట్రాన్స్‌మిషన్ లైన్లను ప్రైవేటీకరిస్తున్నారు. 600 మెగావాట్ల సామర్థ్యం గల జల విద్యుదుత్పత్తి కేంద్రాలను కూడా ప్రైవేటీకరించేందుకు సిద్ధమయ్యారు. 4,000 కిలోమీటర్ల ఐ.ఒ.సి, హెచ్‌పిసిఎల్ పైపులైన్లు అమ్మివేయడం...150 బొగ్గు గనులు, 761 ఖనిజ నిక్షేపాలు, 11 ఓడరేవులు, 400 రైల్వేస్టేషన్లు, 150 రైళ్లు, రైల్వేట్రాక్‌లు, షెడ్‌లు, 25 విమనాశ్రయాలు, 12 జాతీయ క్రీడా ప్రాంగణాలు, గోడౌన్లు ఇలా ఒక్కటేమిటి... ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడం, కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం చూస్తున్నాం. అయితే ప్రధాని మనసు లోని ప్రైవేటీకరణ మాట మాత్రం ఈ 99 ఎపిసోడ్‌లలో ఎక్కడా వినిపించలేదు.

పేదలపై భారాలు, సంపన్నులకు వరాలు

2017 జులై 1 నుండి అమలులోకి వచ్చిన జిఎస్‌టి పన్ను ల విధానం ప్రజలపై మోయలేని భారంగా మారింది. 2017–18లో కేంద్ర ప్రభుత్వానికి సిజిఎస్‌టి, ఐజిఎస్‌టి ఖాతాల్లోకి రూ. 1,93,678 కోట్లు వచ్చాయి. అంటే నెలకు సగటున రూ.34,728.22 కోట్లు రాగా, 2019–20 నాటికి రూ.5,20,793 కోట్లు కేంద్రానికి జమ అయ్యాయి. అంటే నెల కు సగటున రూ.43,399.41 కోట్ల భారం ప్రజలపై పడింది. ఇది కాకుండా నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయి.

ప్రధానికి అత్యంత ఆప్తమిత్రుడు గౌతమ్ అదానీ ఆర్థిక సామ్రాజ్య విస్తరణలో జరిగిన అక్రమాల గురించి దేశంలో, విదేశాల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగినప్పటికీ ప్రధాని మనుసును కదిలించలేకపోయాయి. సహచర పార్లమెంట్ సభ్యులు కొన్ని వారాలుగా ఆందోళన చేసినా జాయింట్ పార్లమెంట్ కమిటీ (జె.పి.సి) వేయడానికి కాదు కదా కనీసం అదానీ పేరు ప్రస్తావించడానికి కూడా ప్రధాని సిద్ధపడలేదు. 2014 నాటికి అదానీ ఆస్తుల మార్కెట్ విలువ రూ. 56,100 కోట్లు కాగా, 2022 నాటికి రూ. 16 లక్షల కోట్లకు ఎగబాకింది. దేశంలో ఒకవైపు దారిద్ర్యం, పేదరికం, మరోవైపు కుబేరుల సంఖ్య పోటీలు పడి పెరిగిపోవడానికి మీ విధానాలు కారణం కాదా? హిందువులు బంధువులు అంటున్న ఆర్‌ఎస్‌ఎస్ మార్గదర్శకత్వంలో పాలిస్తున్న మోడీ పాలనలో ఆర్థిక అసమానతలు భారీగా పెరిగి, 30 శాతం మంది దగ్గర దేశ సంపదలో 90 శాతం, అందులో ఒక్క శాతంగా వున్న మహా కుబేరుల దగ్గర 40.6 శాతం దేశ సంపద పోగుబడితే ఏ హిందువులు మీ బంధువులు?

నిరుద్యోగం పెరుగుదలపై అదుపు లేదు. కొత్త పరిశ్రమలు లేవు. ఉన్న ఉద్యోగానికి రక్షణ లేదు. కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్‌కోడ్‌ల పేరుతో కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చివేస్తున్నారు. సంవత్సరానికి ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాల ఊసే లేదు. 2019లో 18.7 కోట్ల మంది నిరుద్యోగులుగా వుండగా...2022 నాటికి ఆ సంఖ్య 20.5 కోట్లకు పెరిగింది. తాజా లెక్కల ప్రకారం దేశంలో డిగ్రీ పూర్తిచేసిన యువతలో 17 శాతం మంది నిరుద్యోగులుగా వున్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, కొత్త ఉద్యోగాల భర్తీ నిలిపివేత కారణంగా 2014లో 16.5 లక్షలుగా వున్న ఉద్యోగులు 2020 నాటికి 9.80 లక్షలకు తగ్గిపోయారు.

ఎందరో త్యాగాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్యం, అందులో భాగంగా రూపొందిన రాజ్యాంగం నేడు అత్యంత ప్రమాదంలో పడ్డాయి. రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలన్నీ కేంద్ర పాలకుల చేతుల్లో విలవిలలాడుతున్నాయి. లౌకికతత్వం, ఫెడరలిజం, ప్రజాస్వామ్యం అపహాస్య పదాలుగా మార్చబడుతున్నాయి. 11 రాష్ట్రాల్లో గెలిచిన ప్రభుత్వాలను అక్రమంగా పడగొట్టడం మీ మనసుకు నచ్చినప్పటికీ సగటు భారతీయుడికి నచ్చలేదు. న్యాయస్థానాలను కీలుబొమ్మలుగా మార్చుకోవడానికి అన్ని ప్రయత్నాలూ చేస్తున్నారు. ప్రశ్నించే గొంతుల అణచివేత, మేధావులపై అక్రమ నిర్బంధాలు/ హత్యలు, పాఠ్యపుస్తకాల్లో మత బీజాలు నాటేందుకు మహనీయుడు డార్విన్ మానవ పరిణామక్రమ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల నుండి తొలగిస్తున్న మీ ఆలోచన ఎంత ఆదిమ కాలం నాటిదో అర్థమవుతున్నది. ప్రశ్నించే గొంతులను ఎల్ల కాలం అణచిపెట్టడం ఎవరికీ సాధ్యం కాదు. మన్ కీ బాత్ చాటున జరుగుతున్న కపటత్వాన్ని దాచడం ఎల్లకాలం మీకు సాధ్యం కాదు.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు /

జ్ఞాపకం

'జైహింద్' ఆలోచన మన హైదరాబాదు వాడిదే!

దేవరాజు మహారాజు

'జైహింద్' అనే నినాదాన్ని ఆర్.ఎస్.ఎస్, జనసంఘ్, బిజెపి వారెవరూ సృష్టించలేదు. దేశభక్తి, దేశభక్తి – అని గొంతులు ఎండిపోయే విధంగా అరచి గీపెడుతున్న వారికి ఎవరికీ ఆ ఆలోచనే రాలేదు. దేశం గర్వించదగ్గ ఏ చిన్న పనీ వారు చేసింది లేదు. అయితే, మరి ఆ పని ఎవరు చేశారూ? జైహింద్ – అనే మాటను ఎవరు వాడుకలోకి తెచ్చారూ? అవి, స్వాతంత్ర్య పోరాటం సాగుతున్న రోజులు! సుభాష్ చంద్రబోస్ ఇండియన్ నేషనల్ ఆర్మీని రూపొందించుకున్న రోజులు. ఆ ఆర్మీలో దేశంలోని భిన్న ప్రాంతాల వారు ఉండేవారు. పరిచయస్తులు, మిత్రులు ఎవరైనా కలిస్తే వారు వేరు వేరు రకాలుగా అభివాదం చేసుకునేవారు. కొందరు 'నమస్కార్' అని, మరికొందరు 'రామ్ రామ్' అని, ఇంకొందరు 'అస్సలాము అలైకుం' అని సంభోదించుకునేవారు. సుభాష్ చంద్రబోస్ సెక్యులర్ భావాలు కలిగిన వాడు గనక, తన ఆజాద్ హింద్ ఫౌజ్ (ఆర్మీ)లో ఇన్ని రకాల పలకరింపు (విష్)లు ఉండటం ఆయన ఇష్టపడలేదు. దేశభక్తి ఉట్టిపడేలా, దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా అందరూ ఒకేరకంగా పలకరించుకోవాలని ఆయన కోరుకున్నారు. అందుకు ఒక మాటను, లేదా నినాదాన్ని రూపొందించమని మిత్రులకు, తన ఆర్మీలో ఉన్న ముఖ్యులకు సూచించారు.

అలా ఎందరో ఎన్నెన్నో రకాలైన మాటలు సూచించారు. తన నేషనల్ ఆర్మీలో మేజర్‌గా పనిచేసే ఒక వ్యక్తి ఒకరోజు వచ్చి – ఒకరికొకరు ఎదురుపడ్డప్పుడు 'హలో' అని పలకరించుకోవాలని సూచించాడు. సుభాష్ చంద్రబోస్‌కు అది నచ్చలేదు. ఒకరికొకరు అభివాదం చేసుకోవడానికి ఎలాంటి మాట కావాలో బోస్ అతనికి మరొకసారి వివరించాడు. అంతే...ఆ మేజర్ మరో రెండు మాటలు చెప్పాడు. ఒకటి 'జై హిందుస్థాన్' అని, మరొకటి 'జైహింద్' అని. వినగానే జైహింద్–అన్నది బోస్‌కు బాగా నచ్చింది. చిన్న మాటయినా అది బలంగా ఉందనిపించింది. జైహింద్–అంటే భారతదేశానికి జయము కలుగుగాక అని అర్థం. అప్పటి స్వాతంత్ర్యోదమ కాలానికి అది బాగా సరిపోతుందని అనుకున్నారు బోస్. అదే జైహింద్ అనే మాటను తన నేషనల్ ఆర్మీలో ప్రవేశపెట్టారు. ఆ మాటలో స్వాతంత్ర్యం సంపాదిస్తామన్న ఆత్మవిశ్వాసం ఉంది. దేశభక్తి ఉంది. పలకడానికి సుళువుగా ఉంటూనే, మనోబలాన్ని పెంచే శక్తి కూడా ఆ మాటలో ఉంది. సుభాష్ చంద్రబోస్ అన్నీ బాగా ఆలోచించి తన ఉపన్యాసాలలో కూడా ఆ మాట తరచూ ఉపయోగించేవారు. ఆ విధంగా 'జైహింద్' అనతి కాలంలో ఒక జాతీయ నినాదం అయ్యింది.

ఇంతకూ 'జైహింద్'కు రూపకల్పన చేసిన ఆ నేషనల్ ఆర్మీ మేజర్ ఎవరూ? అంటే – ఆయన మన హైదరాబాదు వాడే. పేరు ఆబిద్ హసన్ సఫ్రానీ. చిన్నప్పటి పేరు జైనుల్ ఆబిదీన్ హసన్. చిన్నప్పుడే ఆనాటి శాసనోల్లంఘన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. దానితో చదువు ఆగిపోయింది. కొంతకాలం తర్వాత ఇంజనీరింగ్ చదువుదామని జర్మనీ వెళ్ళాడు. అక్కడే నేతాజీని కలుసుకున్నాడు. అప్పుడు బోస్ జర్మనీలోనే ఉన్నారు. అప్పుడే ఆబిద్ జీవితం మలుపు తిరిగింది. చివరి దశలో ఉన్న ఇంజనీరింగ్ కోర్సు వదిలేసి, బోస్‌కు వ్యక్తిగత కార్యదర్శిగా చేరాడు. అప్పటికే జర్మన్ భాషపై కొంత పట్టు సాధించడం వల్ల, జర్మన్ భాష అనువాదకుడిగా కూడా నేతాజీకి సహాయపడ్డాడు. ఇండియాకు తిరిగి వచ్చాక ఇక్కడ ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఆజాద్ హింద్ ఫౌజ్)లో 1942–45 మధ్య ఆబిద్ హసన్ మేజర్‌గా పనిచేశాడు. ఆ తర్వాత ఐ.ఎఫ్.ఎస్ (ఇండియన్ ఫారెన్ సర్వీసు) సాధించాడు. 1948–1969 మధ్య కాలంలో డెన్మార్క్‌కు, ఆ తర్వాత ఈజిప్టుకు భారత రాయబారిగా సేవలు అందించాడు. 1984 ఏప్రిల్ 5న హైదరాబాద్ లోనే తన డెబ్బయి రెండవ యేట కన్నుమూశాడు. జీవితాన్ని దేశభక్తికి అర్పించిన మహోన్నతుడిగా నిలిచిపోయాడు.

మధ్యలో కొంతకాలం కాంగ్రెస్ సభ్యుడిగా ఉన్నా అందులో ఎక్కువ కాలం ఉండలేదు. దేశ విభజన జరిగి పాకిస్థాన్ విడిపోయిన తర్వాత ఐఎఫ్ఎస్ పూర్తిచేయడానికి తన పూర్తి సమయం కేటాయించాడు. నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు కార్యదర్శిగా ఉన్న రోజుల్లో ఆబిద్ ఆయన వెన్నంటే ఉండేవారు. ఆయన నౌకలో ఏ దేశం వెళ్ళినా, వెంట వెళుతూ ఆయనను దగ్గరుండి జాగ్రత్తగా

చూసుకునేవాడు. తర్వాత కాలంలో నేతాజీకి ఆబిద్ హసన్‌కు చుట్టరికం కూడా కలిసింది. నేతాజీ మేనల్లుడు అరబిందో బోస్ – ఆబిద్ హసన్ అన్న కూతురు సురయా హసన్‌ను పెళ్లి చేసుకున్నాడు.

సైన్యంలో మేజర్ గాను, విదేశాలలో భారత రాయబారి గానూ పనిచేయడమే గాక, ఆబిద్ హసన్‌కు ఉరుదూ, పర్షియన్ కవిత్వమంటే చాలా చాలా ఇష్టంగా ఉండేది. విశ్వకవి 'జనగణమన' గీతాన్ని ఆయన హిందుస్థానీ లోకి అనువదించాడు. హిందీ–ఉర్దూలు కలిసి ఏర్పడిందే హిందూస్థానీ భాష. "శుభ్ సుఖ్ చైన్ కి బార్ ఖా బర్ సే"గా అది చాలా ప్రాచుర్యం పొందింది. దానికి కెప్టెన్ రామ్‌సింగ్ ఠాకూరి సంగీతం సమకూర్చాడు. అయితే అది మిలట్రీ మార్చింగ్ సాంగ్‌లా ఉంటుంది. దీనికి కూడా మళ్ళీ ఒక ప్రాధాన్యత ఉంది. 15 ఆగస్టు 1947న దేశానికి స్వాతంత్ర్యం లభించిన మరునాడే నాటి తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఎర్రకోట మీద మువ్వన్నెల జెండాను ఎగరేసి జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆ సందర్భంలో ఆ కార్యక్రమానికి కెప్టెన్ ఠాకూరిని ఆయన మ్యూజిక్ బ్యాండ్‌ని నెహ్రూ ఆహ్వానించారు. స్వతంత్ర భారత దేశంలో తొలిసారి ఎర్రకోట దగ్గర ఆబిద్ హసన్ గీతం, కెప్టెన్ ఠాకూరి సంగీత సారథ్యంలో ప్రపంచానికి వినిపించడం జరిగింది. ఆబిద్ హసన్ సఫ్రానీ 'జనగణమన' గీతాన్ని హిందుస్థానీ లోకి అనువదించాడు. భావం, లయ ఏమాత్రం చెడకుండా అద్భుతంగా ఆవిష్కరించాడు.

గత చరిత్ర లోంచి ఎలుగెత్తి సగర్వంగా చెప్పుకోవాల్సిన ఇలాంటి ఘట్టాలు మనం చెప్పుకోం! అనవసరమైన వాటికి ప్రాధాన్యమిస్తుంటాం!! ఇక సమకాలీనంలోనైతే అవివేకపు అంశాలే ఎంతో ప్రాధాన్యమైనవిగా ప్రభుత్వ పెద్దలు గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. నిజాయితీగా ఆలోచించగల వారికి మాత్రమే ఈ విషయం బోధపడుతుంది!

/ వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, జీవశాస్త్రవేత్త /

వ్యాఖ్య

ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారానికి చైనా చొరవ

రష్యా సైనిక చర్యతో సంక్షోభం ప్రారంభమైన 427 రోజుల తరువాత తొలిసారిగా చైనా అధినేత సీ జిన్‌పింగ్ బుధవారం నాడు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ఫోన్ ద్వారా సంభాషించి సంక్షోభ పరిష్కారానికి చొరవ చూపటం హర్షణీయం. ఇది ముందుకు పోతే ఐరోపాకు తక్షణం, ప్రపంచమంతటికీ ఎంతో ఉపశమనం కలుగుతుంది. రాజకీయ పరిష్కారానికి వచ్చేందుకు ఇది పుతిన్–జెలెన్స్కీలకు ఒక మంచి అవకాశం. లోపల ఎవరి భయాలు, ఎవరి పట్టుదలలు వారికి ఉన్నప్పటికీ రెండు దేశాల తొలి స్పందన సానుకూలంగానే ఉంది. ఇరు పక్షాల మీద రోజు రోజుకూ ఒత్తిడి పెరుగుతోంది, దీని అర్థం వెంటనే ఏదో జరిగిపోతుందని కాదు. "ఉక్రెయిన్ సంక్షోభాన్ని సృష్టించటంలో గానీ లేదా దానిలో ఒక పక్షంగా చైనా లేదు. ఐరాస భద్రతా మండలి శాశ్వత సభ్యదేశం, ఒక బాధ్యత కలిగిన శక్తిగా ఊరికే చూస్తూ ఉండలేము, రాజుకున్న అగ్నికి ఆజ్యం పోయం, అన్నింటికీ మించి దీని వలన తమకు ఎలాంటి లబ్ధి కలగదని" జిన్‌పింగ్ స్పష్టం చేశారు. తొలి నుంచీ చైనా తటస్థంగా ఉన్న సంగతి తెలిసిందే. తెరవెనుక ఉంచి అసలు ఈ చిచ్చు రేపిన అమెరికా, ఇతర పశ్చిమ దేశాల ఆంక్షలను తోసిపుచ్చి రష్యా నుంచి చమురు, ఇతర వస్తువుల దిగుమతి, ఎగుమతులు వేరు. ఆ మాటకు వస్తే మన దేశం కూడా తటస్థంగా ఉండి అదే చేస్తున్నది. ప్రపంచ రాజకీయాల్లో అమెరికా పెత్తందారీ తనం, కుట్రలను ఎదుర్కొనే క్రమంలో పరస్పరం సహకరించుకో వాలన్న చైనా–రష్యా బంధం పటిష్టం చేసుకోవాలని కూడా నిర్ణయించినప్పటికీ ఉక్రెయిన్ అంశంలో చైనా తటస్థంగానే ఉంది.

భద్రతా మండలిలోని శాశ్వత దేశాలైన అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఈ సంక్షోభంలో ఉక్రెయిన్ కొమ్ముకాచి అన్ని రకాల సాయం అందిస్తూ ప్రపంచాన్ని మొత్తంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. జెలెన్స్కీ సేనలకు అస్త్ర శస్త్రాలను అందిస్తూ ఈ వివాదాన్ని మరింతగా పెంచి కొనసాగించేందుకు, తద్వారా తమ భౌగోళిక రాజకీయ లక్ష్యాలను సాధించుకొనేందుకు ఉక్రెయిన్‌ను బలి చేస్తూ పౌరులను నానా అగచాట్లకు గురిచేస్తున్నాయి. ఈ పూర్వ రంగంలో సీ జిన్‌పింగ్ చొరవ ఏ మేరకు ఫలిస్తుందన్నది ప్రశ్నార్థకమే కావచ్చుగానీ ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయరాదు. బీజింగ్‌లో రెండు సంవత్సరాలుగా లేని ఉక్రెయిన్ రాయబారిని ఫోన్ సంభాషణ జరిగిన వెంటనే జెలెన్స్కీ నియమించటం ఒక ముందడుగు, సానుకూల అంశం. జెలెన్స్కీతో సహా పశ్చిమ దేశాల నేతల మీద ఒత్తిడి పెంచుతుంది.

చైనాను రెచ్చగొడుతూ, దాని మీద తప్పుడు అభిప్రాయం కలిగించే ప్రచారదాడిలో భాగంగా రష్యాకు ఆయుధాలను అందించేందుకు పూనుకున్నట్లు కథనాలను వండివారుస్తున్న సంగతి తెలిసిందే. తామే తుమ్మి తామే తథాస్తు అనుకున్నట్లుగా వాటికి తెరదించేందుకు ఇప్పుడు సీ జిన్‌పింగ్ మాట్లాడినట్లు, నేరుగా ఆయుధాలు అందివ్వకపోవచ్చు అని శకుని పాచిక విసిరారు. అంటే వేరే దారిలో ఇవ్వనుందని చెప్పటమే. కొద్ది వారాల క్రితం మాస్కో పర్యటనలోనే తమ ప్రతిపాదనలను జెలెన్స్కీకి కూడా అందిస్తామని సీ జిన్‌పింగ్ ప్రకటించిన అంశాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి. ఉప్పు నిప్పుగా ఉన్న ఇరాన్–సౌదీ అరేబియాల మధ్య చైనా కుదిర్చిన సయోధ్య నెల రోజుల్లోనే సానుకూలంగా ముందుకు పోవటం వంటి పరిణామాలను చూసిన తరువాత ప్రపంచంలో చైనా పలుకుబడి కంటే దాని మీద విశ్వసనీయత పెరిగిందని చెప్పవచ్చు. తమ భౌగోళిక సమగ్రత అంటే 2014లో రష్యా స్వాధీనం చేసుకున్న క్రిమియాతో సహా 1991 నాటి పరిస్థితి పునరుద్ధరణ జరగాలని ఉక్రెయిన్ చెబుతున్నది. సంక్షోభ ప్రారంభంలోనే రెండు దేశాల మధ్య శాంతి, సయోధ్య కుదిర్చేందుకు నాటోలో భాగమైన తుర్కియె ప్రయత్నించిన సంగతి, నాలుగు దఫాల చర్చల తరువాత నిలిచిన అంశం తెలిసిందే. ఆక్రమాన్ని ముందుకు పోకుండా చేసింది కూడా అదే నాటో దేశాలన్న సంగతీ ఎరిగిందే. తమ సార్వభౌమత్వాన్ని ఉక్రెయిన్ గుర్తించి, నాటోలో చేరకుండా ఉండేందుకు అంగీకరిస్తే, తమ భద్రతకు హామీ ఇస్తే మిగతా అంశాలపై చర్చలకు సిద్ధమే అని గతంలో పుతిన్ సర్కార్ ప్రకటించింది. ఉభయ పక్షాలు రాజకీయ ఒప్పందానికి అంగీకరిస్తే తక్షణం ఐరోపాలో శాంతి ఏర్పడుతుంది. పరాయి దేశాల్లో కాందిశీకులుగా, స్వదేశంలో నెలవులు తప్పిన మిలియన్ల మంది ఉక్రేనియన్ల ఇబ్బందులూ తొలుగుతాయి.

రష్యా భద్రతకు హామీనిస్తూ దాని ముంగిటకు నాటోను విస్తరించకూడదని అమెరికా తలచుకొన్న మరుక్షణమే సంక్షోభానికి తెరపడుతుంది. కానీ దానికి ఏమాత్రం తావివ్వకుండా జెలెన్స్కీని తమ వ్యూహంలో ఒక బందీగా మార్చిన నాటో కూటమి పరిష్కారానికి దోహదం చేస్తుందా అన్నది పెద్ద ప్రశ్న. రష్యా గనుక పోరు నిలిపివేస్తే వెంటనే యుద్ధం ముగుస్తుంది, కానీ ఇప్పటికిప్పుడు ఉక్రెయిన్ పోరును ముగిస్తే ఆ దేశమే అంతం అవుతుందని అమెరికా భద్రతా మండలి ప్రతినిధి జాన్ కిర్బీ...చైనా శాంతి చొరవ మీద చేసిన వ్యాఖ్య ఉక్రెయిన్‌ను మరింత రెచ్చగొట్టటం, మరింత ఆజ్యం పోయటం గాక మరేమిటి?

– ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

అనంతపురం జెఎన్‌టియు బి.టెక్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు పరిధిలో నిర్వహించిన బి.టెక్ ప్రథమ సంవత్సరం ఒకటో సెమిస్టర్ (ఆర్20) రెగ్యులర్, సప్లిమెంటరీ, (ఆర్15), (ఆర్19) సప్లిమెంటరీ, ఎంబిఎ ఒకటో సెమిస్టర్ (ఆర్17) సప్లిమెంటరీ, ఎంసిఎ నాలుగు, ఐదో సెమిస్టర్ (ఆర్17) సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ ఆఫ్ వాల్యుయేషన్ ఆచార్య ఇ.కేశవరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య బి.చంద్ర మోహన్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫలితాల కోసం జెఎన్‌టియు వెబ్‌సైట్ http://jntuaresults.ac.inను సంప్రదించాలని తెలిపారు.

నాడు లాగేసుకున్నారు.. నేడు పంచేశారు..!

అరణ్యరోదనగా తుంపర్తి రైతుల గోడు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం పరిధిలోని పోతులనాగేపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని వ్యవసాయ భూములను తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బలవంతంగా లాగేసుకుంటే... వైసిపి హయాంలో ఇళ్ల పట్టాల కోసం లే అవుట్లు వేసి పంచేశారు. ప్రభుత్వాల నిర్ణయాలతో తరతరాలుగా భూమిపై ఆధారపడి బతుకుతున్న ఆ రైతు కుటుంబాల బాధలు అరణ్యరోదనే అవుతున్నాయి.

ధర్మవరం పట్టణంలోని పేదలకు ఇళ్ల స్థలాల నిర్మాణం కోసమని పోతులనాగేపల్లి గ్రామ పరిధిలో 90 మంది రైతులకు సంబంధించిన 210 ఎకరాల భూమిని 2018లో సేకరించాలని అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్ణయించారు. పట్టణానికి ఆనుకుని ధర్మవరం-పుట్టపర్తి రహదారి సమీపంలో ఉండటంతో అక్కడి భూములకు విలువ ఎక్కువగా ఉంది. ప్రభుత్వం మాత్రం ఎకరానికి రూ.3.50 లక్షలు మాత్రమే పరిహారమిచ్చే విధంగా నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ రైతులు సిపిఎం, ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఇంత తక్కువ మొత్తానికి ఇవ్వమని ఆందోళన చేయడంతో ఐదు లక్షల రూపాయలకు అధికారులు పెంచుతూ నిర్ణయం చేశారు. అయితే రైతులు అంగీకరించలేదు. భూసేకరణను అడ్డుకున్నారు. అయితే అప్పటి పాలకులు అధికారంతో కలిసి బలవంతంగా జెసిబిలతో పంటలను ధ్వంసం చేశారు. ఈ సమయంలో రైతులు పెద్దఎత్తున పోరాటానికి దిగారు. ఈ ఆందోళనకు అప్పటి ప్రతిపక్ష నాయకుడిగానున్న ఇప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కూడా మద్దతు తెలిపారు. మరోమారు అధికారులు చర్చలు జరిపి ఐదు లక్షలతోపాటు ఇళ్ల స్థలాలకు సేకరించిన భూమిలో నుంచి నాలుగు సెంట్ల నుంచి 20 సెంట్ల వరకు భూమిని నిర్వాసితులకు ఇస్తామని అప్పటి ఆర్డీవో లిఖితపూర్వకంగా హామీని సైతం ఇచ్చారు. ఇందుకు కొంత మంది రైతులు అంగీకరించారు. 38 మంది రైతులు ఈ పరిహారం అందుకున్నారు. తక్కిన వారు దీనికి కూడా అంగీకరించకుండా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇదే సమయంలో వైసిపి అధికారంలోకి వచ్చాక ఈ భూములను జగనన్న లే అవుట్ కింద మార్చి పేదలకు పంచివేశారు. నిర్వాసితులకు మాత్రం పరిహారం అందలేదు. ఇస్తామన్న భూమిని ఇంత వరకు ఇవ్వలేదు. ఈ ప్రాంతంలో ఎకరం మూడు కోట్ల వరకు విలువ ఉంటే తమకు ఐదు లక్షల రూపాయలు మాత్రమే ఇస్తే సరిపోదని, పెంచాలని కోరుతున్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లేందుకు బుధవారం నాడు కాన్వాయ్‌కు అడ్డంగా వెళ్లి వినతిపత్రం అందజేసే ప్రయత్నాన్ని నిర్వాసిత రైతులు చేశారు.

(ఫైల్)

న్యాయమైన పరిహారం ఇవ్వాలి

ఎం.ఇంతియాజ్, సిపిఎం జిల్లా కార్యదర్శి, సత్యసాయి జిల్లా.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బలవంతంగా భూసేకరణ చేస్తుంటే, రైతులకు అండగా సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం చేశాం. ఐదు లక్షల పరిహారంతోపాటు, 20 సెంట్ల వరకు స్థలమిస్తామని అప్పటి ధర్మవరం ఆర్డీవో లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారు. కాని అమలు జరగలేదు. వాస్తవిక ధర ఎకరానికి అక్కడ మూడు కోట్ల వరకు ఉంది. ఐదు లక్షలు ఇచ్చే పరిహారం నామమాత్రంగా ఉందని రైతులు చెబుతున్నారు. పెంచి ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభుత్వం పరిశీలించి పెంచి ఇవ్వాలి. అదే విధంగా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలి. దీనిపై రైతులు చేసే పోరాటానికి తమ మద్దతు ఉంటుంది.

నాటి అన్యాయంపైనా టిడిపి స్పందించాలి

వి.రాంభూపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి, అనంతపురం.

రైతులు ముఖ్యమంత్రి కాన్వాయ్‌కు అడ్డుపడి తమ సమస్యను విన్నవించే ప్రయత్నం చేశారు. కాని ముఖ్యమంత్రి రైతుల సమస్యలను వినకుండానే వెళ్లిపోయారు. తాము కూడా ఈ రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాం. అయితే టిడిపి హయాంలో జరిగిన బలవంతపు భూసేకరణపైనా కూడా లోకేష్ స్పందించాల్సిన అవసరముంది. ఇద్దరి మధ్యలో రైతులు నష్టపోయారు. వారిని ఆదుకునే చర్యలు ఇప్పటికైనా ప్రభుత్వం చేపట్టాలి. రైతులతో చర్చించి న్యాయమైన పరిహారం అందించాలి.

రైతులకు అన్యాయమే జరిగింది...

నాడు టిడిపి హయాంలో రైతుల నుంచి బలవంతంగా భూసేకరణ చేశారు. ఐదు లక్షల రూపాయలు కోర్టులో డిపాజిట్ చేశారు. దీన్ని పెంచాలని నేను ఎమ్మెల్యే అయిన తరువాత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాను. కాని ఒకసారి పెంచితే రాష్ట్రంలో మరికొన్ని చోట్ల ఇటువంటి డిమాండ్లు వస్తాయని, పెంచలేమని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. గత పాలకులు చేసిన తప్పులకు పరిహారం విషయంలో రైతులకు అన్యాయం జరిగింది.

– కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే.

కోర్టులో ఉన్నందునే పరిహారం అందలేదు

పోతులనాగేపల్లి పరిధిలో 90 మంది నిర్వాసిత రైతులుంటే 38 మంది రైతులకు పరిహారం అందింది. తక్కిన వారు అంగీకరించక కోర్టుకు కెళ్లారు. దీంతో వారికివ్వలేకపోయాం. పరిహారం మొత్తం ధర్మవరం ఆర్డీవో వద్దనే ఉంది. ఈ వివాదం పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. తప్పుడు సమాచారాన్ని ప్రచురించడాన్ని ప్రసారం చేయడాన్ని ఖండిస్తున్నట్టు కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు.

అరుణ్‌బాబు సత్యసాయి జిల్లా కలెక్టర్.

సమాజాన్ని మేల్కొల్పే చిత్రాలు రావాలి

'ద్రోహి' చిత్ర పోస్టర్ ఆవిష్కరించిన కోలగట్ల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సమాజాన్ని మేల్కొల్పే చిత్రాలు మరిన్ని రావాలని శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. పూర్తిగా విజయనగరానికి చెందిన కళాకారులతో యువ దర్శకుడు అఖిల్ బలరాం దర్శకత్వం వహించిన 'ద్రోహి' చిత్ర పోస్టర్‌ను తన నివాసం వద్ద ఆయన గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. కళలకు నిలయమైన ఈ ప్రాంతంలో ఎంతోమంది వివిధ రంగాల్లో ఖ్యాతి గడించారని తెలిపారు. ఈ చిత్రం మంచి విజయవంతం కావాలని ఆకాంక్షించారు. 30 ఏళ్ల క్రితం విజయనగరంలో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తీసినట్లు దర్శకుడు అఖిల్ తెలిపారు. మణి క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ లో త్వరలో విడుదల చేయనున్నామని చెప్పారు. కార్యక్రమంలో కథానాయిక సుష్మ కృష్ణారావు, సంగీత దర్శకుడు శ్రీకాంత్ శర్మ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష నాయకులపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి-విజయనగరం

భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్వాసితులకు మద్దతుగా వామపక్ష పార్టీల ఆధ్వర్యాన విజయనగరం ఆర్‌టిసి కాంప్లెక్సు వద్ద 2017 సెప్టెంబరులో నిరసన తెలిపిన నాయకులపై పోలీసులు పెట్టిన కేసును జిల్లా కోర్టు గురువారం కొట్టివేసింది. 25 మందిపై కేసులు నమోదు చేయగా విచారణ అనంతరం ఎడిఎం జిల్లా కోర్టు జడ్జి కొట్టివేశారు. దీంతో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై వామపక్షాలు నిరంతరం పోరాడుతాయని తెలిపారు.

దక్షిణమధ్య రైల్వే
@SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు, ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

తేది: 21.04.2023 ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నం.డిఆర్ఎమ్/వర్క్స్/బిజెడ్ఎ/09/2023 PUB/0429

భారత రాష్ట్రపతి మరియు దిగువసంతకందారుడు తరఫున ప్రతి దానికి పేర్కొన్న తేదీలకు వ్యతిరేకంగా మరియు 11.00గం. వరకు క్రింద పేర్కొన్న పనుల కొరకు ఇ-టెండర్‌లు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1. టెండర్ నం.: ఇ-06-నార్త్-బిజెడ్ఎ-2023. పని వివరాలు: పని పేరు: విజయవాడ డివిజన్: విజయవాడ జంక్షన్ విశాఖపట్నం జంక్షన్ సెక్షన్ - సీనియర్ డిఇఎన్/నార్త్/బిజెడ్ఎ అధికార పరిధి యొక్క ఎడిఇఎన్/ఎస్ఎల్ఓ సబ్ డివిజన్ లో ప్రతిపాదిత రక్షణ సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు మరియు ఇరత పనులు. పూర్తి కాలం: 12 (పన్నెండు) నెలలు. టెండర్ విలువ: రూ.6,27,84,329/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం: రూ.4,63,900/-, ముగింపు తేది: 08.05.2023

క్ర.సం.: 2. టెండర్ నం.: ఇ-09-(బ్రిడ్జిలు-బిజెడ్ఎ-2023. పని వివరాలు- పని పేరు: విజయవాడ డివిజన్: విజయవాడ జంక్షన్-విశాఖపట్నం జంక్షన్ సెక్షన్- రైల్ కం రోడ్డు బ్రిడ్జ్ నం.248/ఎ (గోదావరి వంతెన) పై ఉన్న వివిక్త ప్రదేశాలలో ఇప్పటికే ఉన్న పగుళ్లు/తుప్పుపట్టిన స్టీల్ ఎస్ఇజె స్లీపర్ల స్థానంలో కొత్త బిల్ట్-అప్ గాల్వనైజ్ స్టీల్ ఎస్ఇజె స్లీపర్లు. పూర్తి కాలం: 6 (ఆరు) నెలలు. టెండర్ విలువ: రూ.24,44,443/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం: రూ.48,900/-, ముగింపు తేది: 08.05.2023

క్ర.సం.: 3. టెండర్ నం.: ఇ-10-(బ్రిడ్జిలు-బిజెడ్ఎ-2023. పని వివరాలు: పని పేరు: ఎన్ఎన్ఇ/బిఆర్/బిటిటిఆర్ సెక్షన్‌లో బిఆర్.నం.357 అప్ రివైటెడ్ గ్రిడ్డర్లు మరియు బిఆర్. నం.357 డిఎన్ ని బలోపేతం చేయడం ద్వారా స్టీల్ గిర్డర్ వంతెనలకు ప్రత్యేక మరమ్మతులు. పూర్తి కాలం: 14 (పద్నాలుగు) నెలలు. టెండర్ విలువ: రూ.2,74,76,339/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం : రూ.2,87,400/-, ముగింపు తేది: 15.05.2023

క్ర.సం.: 4. టెండర్ నం.: ఇ-11-(బ్రిడ్జిలు-బిజెడ్ఎ-2023. పని వివరాలు: పని పేరు: విజయవాడ డివిజన్- గూడూరు జంక్షన్ - ఒంగోలు స్టేషన్ల మధ్య స్టీల్ గిర్డర్ వంతెనలకు ప్రత్యేక మరమ్మతులు, సెక్షన్ వేగాన్ని గంటకు 130 కిమీకి పెంచడానికి బదులుగా ఎస్ఎస్ఇ/బిఆర్/బిటిటిఆర్ విభాగంలో క్రాస్ లెవెల్‌లు మరియు రేఖాంశ స్థాయిలను బలోపేతం చేయడం మరియు సర్దుబాటు చేయడం. పూర్తి కాలం: 14 (పద్నాలుగు) నెలలు. టెండర్ విలువ: రూ.2,93,00,674/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం: రూ.2,96,500/-, ముగింపు తేది: 15.05.2023.

క్ర.సం. : 5. టెండర్ నం.: ఇ-12-(బ్రిడ్జిలు-బిజెడ్ఎ-2023, పని వివరాలు: పని పేరు: విజయవాడ జంక్షన్-విశాఖపట్నం జంక్షన్ సెక్షన్: ఎడిఇఎన్/బిఆర్/ఎన్/బిజెడ్ఎ సెక్షన్ కింద **Br.No.277 Up , 383 Dn & Up, 386 Up & Dn, 407 Up & Dn, 445 Dn, 449 Up, 451 Up & Dn, 452 Up & Dn, 455 Up, 458 Up & Dn , 460 Up & Dn, 470 Up & Dn, 608 Up & Dn, 614 Dn, 628 Dn, 544 Up & Dn, 703 Dn** పనిని బలోపేతం చేయడం ద్వారా వంతెనలకు ప్రత్యేక మరమతులు. పూర్తి కాలం: 14 (పద్నాలుగు) నెలలు. టెండర్ విలువ: రూ.3,18,59,192/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం: రూ.3,09,300/-, ముగింపు తేది: 15.05.2023

క్ర.సం.: 6. టెండర్ నం.: ఇ-13-(బ్రిడ్జిలు-బిజెడ్ఎ-2023. పని వివరాలు: పని పేరు: విజయవాడ జంక్షన్-విశాఖపట్నం జంక్షన్ సెక్షన్: డిఇఎన్/బిఆర్/బిజెడ్ఎ కింద ఎడిఇఎన్/బిఆర్/నార్త్/బిజెడ్ఎ యొక్క ఎస్ఎస్ఇ/బిఆర్/2/ఆర్‌జెవై లో **(8Dn,9Up,10Up, 11Up,13Up, 13Dn, 57Up, 104 Up, 220 Dn, 220 Up, 236 Up, 236 Dn, 239 Up, 239 Dn, 245 Up, 245 Dn-**16 (బ్రిడ్జిలు) సెక్షనల్ బ్రిడ్జిల బలోపేతం. పూర్తి కాలం: 14 (పద్నాలుగు) నెలలు. టెండర్ విలువ: రూ.4,33,49,920/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం: 3,66,800/-, ముగింపు తేది: 15.05.2023

క్ర.సం.: 7. టెండర్ నం.: ఇ-18-ఈస్ట్-బిజెడ్ఎ-2023, పని వివరాలు: పని పేరు: రాయనపాడు: వీల్ షాప్ యొక్క బే1 మరియు బే2 పొడిగింపు. పూర్తి కాలం: 14 (పద్నాలుగు) నెలలు. టెండర్ విలువ: రూ.87,33,019/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం: రూ.1,74,700/-, ముగింపు తేది: 05.05.2023

క్ర.సం.: 8. టెండర్ నం.ఇ-19-ఈస్ట్-బిజెడ్ఎ-2023. పని వివరాలు: పని పేరు: విజయవాడ-విజయవాడ జంక్షన్ స్టేషన్ యొక్క పిఎఫ్ నం.6 మరియు 7 వద్ద సౌత్ ఎండ్ మరియు ఎస్కలేటర్లు మరియు ఎఫ్‌ఓబిలు మరియు రూఫ్‌ల దగ్గర ప్లాట్‌ఫారమ్ ఉపరితలాలకు మరమ్మతులు. పూర్తి కాలం: 9 (తొమ్మిది) నెలలు. టెండర్ విలువ: రూ.1,03,83,066/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం: రూ.2,01,900/-, ముగింపు తేది: 12.05.2023

క్ర.సం.: 9. టెండర్ నం.: ఇ-20-ఈస్ట్-బిజెడ్ఎ-2023, పని వివరాలు: పని పేరు: విజయవాడ జంక్షన్: ఎడిఇఎన్/లైన్స్/బిజెడ్ఎ సబ్ డివిజన్ యొక్క ఎస్ఎస్ఇ/పి.వే/సౌత్/బిజెడ్ఎ, నార్త్/బిజెడ్ఎ మరియు ఎస్ఎస్ఇ/పి.వే/జిడివి సెక్షన్ లో ఇన్-సర్వీస్ పట్టాల పెయింటింగ్. పూర్తి కాలం: 12 (పన్నెండు) నెలలు. టెండర్ విలువ: రూ.1,12,14,842/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం: రూ.2,06,100/-, ముగింపు తేది: 12.05.2023

క్ర.సం. : 10. టెండర్ నం.: ఇ-21-ఈస్ట్-బిజెడ్ఎ-2023 పని వివరాలు: పని పేరు: విజయవాడ డివిజన్: ఎడిఇఎన్/బివిఆర్ఎమ్ సబ్ డివిజన్ యొక్క ఎస్ఎస్ఇఎన్/పి.వే/బివిఆర్ఎమ్, టిఎన్‌కెయు మరియు ఎమ్‌టిఎమ్ సెక్షన్లలో ఇన్ సర్వీస్ పట్టాల పెయింటింగ్. పూర్తి కాలం: 12 (పన్నెండు) నెలలు. టెండర్ విలువ: రూ.1,70,90,114/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం: రూ.2,35,500/-, ముగింపు తేది: 12.05.2023.

1) ఏదైనా టెండర్ లో ఏవైనా మార్పులు/సవరణ కొరకు టెండర్ ముగింపు తేదీకి ముందు భావి టెండర్‌దారులు వెబ్‌సైట్ **"www.ireps.gov.in"** ని సందర్శించమని సూచించబడ్డారు.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ.

తేది : 25.04.2023, ఇ-టెండర్ నం.: డివై.సిఇ-జిఎస్-బిజెడ్ఎ-12, 13 మరియు 14-2023 (ireps.gov.in ద్వారా) టెండర్ నోటీసు ఆహ్వానిస్తుంది. PUB/0430

భారత రాష్ట్రపతి మరియు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ గాటి శక్తి, సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడ తరఫున టెండరింగ్ యొక్క ఓపెన్ టెండర్/సింగిల్ ప్యాకెట్ సిస్టమ్ లో క్రింది పనుల కొరకు ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది.

క్ర.సం.: 1. టెండర్ నోటీసు నం.: డివై. సిఇ-జిఎస్-బిజెడ్ఎ-12, తేది: 19.04.2023. పని వివరణ: విజయవాడ డివిజన్: విజయవాడ జంక్షన్-విశాఖపట్నం జంక్షన్-సామర్లకోట: ఎస్ఎల్ఓ నుండి సిఓఎ దిశకు యుపి మరియు డిఎన్ రైళ్లను ఏకకాలంలో స్వీకరించడం మరియు పంపడం కొరకు ఎస్ఎల్ఓ వద్ద అదనపు క్రాస్ ఓవర్ ఏర్పాటు. టెండర్ విలువ (రూ.) : 5,33,813.26., ధరావత్తు డిపాజిట్ మొత్తం (రూ.): 10,700/-, పూర్తి కాలం: (9) తొమ్మిది నెలలు., టెండర్ ఫారం యొక్క ఖరీదు (రూ.) : లేదు. ముగింపు తేది మరియు సమయం: 10.05.2023 15.00గం.

క్ర.సం.: 2. టెండర్ నోటీసు నం.: డివై.సిఇ-జిఎస్-బిజెడ్ఎ-13-2023, తేది: 20.04.2023. పని వివరణ: విజయవాడ డివిజన్: విజయవాడ- గుణదల మరియు తాడేపల్లి గూడెం స్టేషన్ల వద్ద ప్లాట్‌ఫారం ఉపరితలాల అభివృద్ధి. టెండర్ విలువ (రూ.) : 10,69,63,063.91/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం (రూ.): 6,84,800/-, పూర్తి కాలం: (9) తొమ్మిది నెలలు, టెండర్ ఫారం యొక్క ఖరీదు (రూ.) : లేదు. ముగింపు తేది మరియు సమయం: 11.05.2023, 15.00గం.

క్ర.సం. : 3. టెండర్ నోటీస నం.: డివై.సిఇ-జిఎన్-బిజెడ్ఎ-14-2023, తేది: 20.04.2023, పని వివరణ: ఎస్‌డబ్ల్యూ-1 : విజయవాడ డివిజన్: అమృత భారత్ స్టేషన్ పథకం కింద అనకాపల్లి, నిడదవోలు, తాడేపల్లిగూడెం, తెనాలి మరియు సింగిరాయకొండ స్టేషన్ల వద్ద 12 మీ. వెడల్పు ఫుట్ ఓవర్ బ్రిడ్జి యొక్క ప్రతిపాదిత నిర్మాణం. 2) ఎస్‌డబ్ల్యూ-2 : గుంతకల్లు డివిజన్- కడప స్టేషన్ వద్ద 12 మీ. వెడల్పు ఫుట్ ఓవర్ బ్రిడ్జి యొక్క ప్రతిపాదిత నిర్మాణం. 3) ఎస్‌డబ్ల్యూ-3 : గుంటూరు డివిజన్- రేపల్లె మరియు దొనకొండ స్టేషన్ల వద్ద 12 మీ. వెడల్పు ఫుట్ ఓవర్ బ్రిడ్జిల ప్రతిపాదిత నిర్మాణం.
గమనిక: ప్రీ-బిడ్ కాన్ఫరెన్స్ తేది: 01.05.2023, ఉ.11.30 గం.
టెండర్ విలువ (రూ.) : 63,92,14,944.50/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం: రూ.33,46,100/-, పూర్తి కాలం: (9) తొమ్మిది నెలలు. టెండర్ ఫారం యొక్క ఖరీదు (రూ.) : లేదు. ముగింపు తేది మరియు సమయం: 22.05.2023, 15.00 గం.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ **https://ireps.gov.in** లో లాగిన్ అవ్వండి.
2. ధరావత్తు డిపాజిట్ మొత్తం మరియు టెండర్ డాక్యుమెంట్ ఖరీదు చెల్లింపులు ఐరెప్స్‌లో నెట్ బ్యాంకింగ్/గేట్‌వే సౌకర్యం ద్వారా మాత్రమే ఆన్‌లైన్ లో అందుబాటులో కలవు.
3. టెండర్లు తమ ఆఫర్‌లను టెండర్ సమర్పణ / బిడ్డింగ్ వ్యవధిలో ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు, ఇది టెండర్ ముగింపుకు పదిహేను రోజుల ముందు ఉంటుంది.
4. ఏదైనా సవరణ కొరకు (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) టెండర్ సమర్పణ కాలం ప్రారంభం వరకు టెండరర్లు చూసుకోవాలి.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గాటి శక్తి, విజయవాడ.

తేది: 23.04.2023 ఇ-టెండర్ నోటీసు నం.: 12-డివై.సిఇ-జిఎస్-జిఎన్‌టి, PUB/0431

16.05.2023, 15.30 గం. వరకు క్రింద పేర్కొన్న పనుల కొరకు దిగువసంతకందారుడు ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది.

క్ర.సం.: 01. టెండర్ ఐడి: 34. సెక్షన్ : డివై.సిఇ/జిఎస్/జిఎన్‌టి. పని వివరణ: అమృత భారత స్టేషన్ పథకం కింద గుంటూరు డివిజన్ యొక్క నంద్యాల, గిద్దలూరు, కంభం మరియు మార్కాపురం (4 స్టేషన్లు) స్టేషన్ల అభివృద్ధి. సుమారు విలువ రూ.లో : 17,86,96,372/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం: రూ.10,43,500/-.

1. ఇ-బిడ్స్ యొక్క ఆన్‌లైన్ సమర్పణ కొరకు చివరి తేది 16.05.2023, 15.30 గం. వరకు. వివరణాత్మకమైన సమాచారం కొరకు వెబ్‌సైట్ **www.ireps.gov.in** లో లాగిన్ అవ్వండి.
2. తదుపరి కమ్యూనికేషన్/సవరణ ఏదైనా ఇ-పోర్టల్ **www.ireps.gov.in** ద్వారా అందించబడుతుంది.

డివై. చీఫ్ ఇంజనీర్, గాటి శక్తి, గుంటూరు.

A0595

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైటు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి

ఆసియా క్రీడలకు నలుగురు అర్హత

కోల్‌కతా: ఆసియా క్రీడలకు మహిళా గోల్ఫర్లు ప్రణవి, అవని ప్రశాంత్, అదితి అశోక్ అర్హత సాధించారు. రాయల్ కోల్‌కతా గోల్ఫ్ క్లబ్‌లో జరిగిన పోటీల అనంతరం వీరు ఆసియా క్రీడలకు క్వాలిఫై అయ్యారు. ఫైనల్ రౌండ్ అనంతరం ఖలీన్ జోషీ కూడా ఆసియా క్రీడలకు ఎంపికైంది. 2016 ఒలింపిక్స్‌కు ఛవ్రాసియా ప్రాతినిధ్యం వహించగా.. ప్రణవి, అతిథి అశోక్ టోక్యో ఒలింపిక్స్‌లో ఆడారు. ఇక పురుషుల విభాగంలో అనిర్బన్ లాహిరి, శుభాంకర్ శర్మల జట్టు ఆసియా క్రీడలకు బెర్త్ సంపాదించింది. ఇక లాహిరి, ఉదయన్ మానే 2016, 2020 ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యం వహించారు.

అవని

బుధవారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఓ చిన్నారి పట్టుకున్న ప్లకార్డు ప్రస్తుతం సోషల్ మీడియా వైరల్‌గా మారింది. 'ఆర్‌సిబీ ఐపీఎల్ విజేతగా నిలిచేవరకు స్కూల్‌లో చేరేది లేదు' అని ప్లకార్డు పట్టుకుని మ్యాచ్‌ను చూసేందుకు వచ్చింది. దీంతో మైదానంలో కెమెరాలు ఆమె వైపు తిరగడంతో ఒక్కసారిగా వైరల్‌గా మారింది.

మధుశంక, కుశాల్ డబుల్ సెంచరీలు

శ్రీలంక 704/3డిక్లేర్డ్

గాలే: ఐర్లాండ్‌తో జరుగుతున్న రెండోటెస్ట్‌లో శ్రీలంక జట్టు భారీ స్కోర్‌ను నమోదు చేసింది. ఓవర్ నైట్ స్కోర్ వికెట్ నష్టానికి 357పరుగులతో గురువారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంక మూడు వికెట్ల నష్టానికి 704పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. మధుశంక(205పరుగులు), కుశాల్ మెండీస్(245) డబుల్ సెంచరీలతో కదం తొక్కారు. మధుశంకను ఆండీ మెక్‌బ్రైన్ ఔట్ చేశాడు. ఆ తర్వాత సీనియర్ బ్యాటర్ మాథ్యూస్(100నాటౌట్) కూడా సెంచరీతో కదం తొక్కాడు. దీంతో శ్రీలంక జట్టుకు 212పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. హర్నే, మెక్‌బర్న్, ఛాప్టర్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఐర్లాండ్ జట్టు నాల్గోరోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 54పరుగులు చేయగా.. ఇంకా 158పరుగులు వెనుకబడి ఉంది.

11 సిక్సర్లు కొట్టిన కుశాల్ మెండీస్

శ్రీలంక బ్యాటర్ కుశాల్ మిండీస్ టెస్టుల్లో ఏకంగా 11 సిక్సర్లు కొట్టి మాజీ క్రికెటర్ కుమార సంగక్కర పేర ఉన్న ఓ రికార్డును బ్రేక్ చేశాడు. 2014లో టెస్ట్ ఓ ఇన్నింగ్స్‌లో కుమార సంగక్కర బంగ్లాదేశ్‌పై 8సిక్స్‌లు కొట్టగా తాజాగా ఐర్లాండ్‌పై కుశాల్ మెండీస్ 11 సిక్సర్లు కొట్టి 9ఏళ్ల రికార్డును బ్రేక్ చేశాడు.

ఇయాన్-డింగ్ 13వ గేమ్ డ్రా

ఫిడే ప్రపంచ ఛెస్ ఛాంపియన్‌షిప్

అస్టానా(కజకిస్తాన్): ప్రపంచ ఛెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌కు పోటీపడుతున్న ఇయాన్-డింగ్ లెరెన్‌ల 13వ గేమ్ డ్రాగా ముగిసింది. గురువారం జరిగిన 13వ రౌండ్ పోటీలో 39ఎత్తుల అనంతరం ఇరువురు గ్రాండ్‌మాస్టర్లు డ్రాగా మొగ్గుచూపారు. దీంతో ఇరువురు గ్రాండ్‌మాస్టర్లు 13వ గేమ్ ముగిసిన అనంతరం 6.5పాయింట్లతో సమంగా నిలిచారు. శుక్రవారం చివరి రౌండ్ మ్యాచ్ జరగనుంది. ఈ గేమ్‌లో గెలిచిన గ్రాండ్‌మాస్టర్‌కు టైటిల్ దక్కనుంది. బుధవారం జరిగిన 11వ రౌండ్ గేమ్‌లో రష్యా గ్రాండ్‌మాస్టర్ 34వ ఎత్తులో తప్పిదం చేయడంతో డింగ్ లెరెన్ పుంజుకొన్న సంగతి తెలిసిందే. శుక్రవారం జరిగే ఆఖరి రౌండ్ పోటీలో చైనా గ్రాండ్‌మాస్టర్ డింగ్ లెరెన్ తెల్లటి పావులను కలిగి ఉండడం కలిసి రానుంది.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

రికవరీ ఆఫీసర్-II కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
R.P. No.402 of 2019 in OA No. 473 of 2017

(1) **కెనరా బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచ్, గుంటూరు** వర్సెస్ **M/s. శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ & ఇతరులు** మధ్యనున్న **ఒ.ఎ. నెం.473/2017** నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19(22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ **17.03.2020 తేదిన** జారీచేయబడినది & దానిని అమలుపరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపబడినది.
(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన **రూ.4,41,94,746/- (అక్షరాల నాలుగు కోట్ల నలభై ఒక్క లక్షల తొంభై నాలుగు వేల ఏడు వందల నలభై ఆరు రూపాయలు)** తో పాటు వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు **ఆర్.పి.నెం.402/2019** నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.
(CD-1) **M/s శ్రీనివాస కాటన్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: పొన్నగంటి శ్రీనివాసరావు,** డి.నెం. 2-12-3/15/2, సిమెంట్ రోడ్, రామశాస్త్రి తోట, స్తంభాలగరువు, గుంటూరు.
(CD-2) **శ్రీ పొన్నగంటి శ్రీనివాసరావు, తండ్రి: పి. గోవింద రాజులు,** డి.నెం. 2-12-3/15/2, సిమెంట్ రోడ్, రామశాస్త్రి తోట, స్తంభాలగరువు, గుంటూరు.
(CD-3) **శ్రీ పొన్నగంటి సామ్రాజ్యం, భర్త: పి. శ్రీనివాసరావు,** డి.నెం. 2-12-3/15/2, సిమెంట్ రోడ్, రామశాస్త్రి తోట, స్తంభాలగరువు, గుంటూరు.
(3) **తేది 04.04.2023 నాటికి బకాయి రూ. 12,47,29,414/-** (తేది 04.04.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.
(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 24.05.2023 సా॥ 4 గం.ల వరకు — వేలం తేది: 26.05.2023

షెడ్యూలు	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-సి	ఎ. 2.23 సెంట్లు	రూ.1,00,00,000/-	రూ.10,00,000/-	రూ.1,00,000	ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.లవరకు
షెడ్యూల్-జె	ఎ. 0.68 సెంట్లు	రూ.30,00,000/-	రూ.3,00,000/-	రూ.25,000/-	
షెడ్యూల్-కె	ఎ. 0.34 సెంట్లు	రూ.15,00,000/-	రూ.1,50,000/-	రూ.25,000/-	

* ఇ-వేలం సమయం – ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.
(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా **ఆన్‌లైన్ ఇ-వేలం** నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** సంప్రదించవలసిన వ్యక్తి పేరు: **శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222,** ఇ-మెయిల్: **andhra@c1india.com**
(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.
(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682** వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా **25.05.2023 సాయంత్రం 4 గంటల** లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.
(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ కారుమంచి కుమార్, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8331011695),** ఇ-మెయిల్ ఐడి:**armvij@canarabank.com** వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు

షెడ్యూల్ "సి": **(నల్లపాడు ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నెం. 5353, తేది.29.06.2011):** గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్ఒ, తురకపాలెం గ్రామపంచాయతీ ప్రాంతం, నల్లపాడు గ్రామం, డి.నెం. 674 (ఎ. 0.90 సెంట్లు విస్తీర్ణం) మరియు నల్లపాడు డి.నెం. 682/B (ఎ. 1.33 సెంట్లు విస్తీర్ణం) కలిపి **మొత్తం ఎ. 2.23 సెంట్లు భూమి.** డి.నెం. 674 (ఎ. 0.90 సెంట్లు విస్తీర్ణం) యొక్క హద్దులు: తూర్పు : డొంక, దక్షిణం: డి.రామబ్రహ్మం గారి భూమి, పడమర: బవిరెడ్డి హనుమంతరావు భూమి, ఉత్తరం: ఆయులం రమణయ్యకు చెందిన భూమి. డి.నెం. 682/B (ఎ. 1.33 సెంట్లు విస్తీర్ణం) హద్దులు. తూర్పు: దబ్బూరి వెంకటేశ్వర్లుకు చెందిన భూమి, దక్షిణం: ఆయులం బుచ్చయ్యకు చెందిన భూమి, పశ్చిమం: పొన్నగంటి వెంకటేశ్వర్లుకు చెందిన భూమి, ఉత్తరం: చెరువు సరిహద్దు.
షెడ్యూల్ "జె": **(నల్లపాడు ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నెం. 11565, తేది.15.12.2011):** గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్ఒ, తురకపాలెం గ్రామపంచాయతీ ప్రాంతం, నల్లపాడు గ్రామం, డి.నెం. 700 నందు **ఎ. 0.68 సెంట్లు విస్తీర్ణం భూమి. హద్దులు:** తూర్పు: పొన్నగంటి సామ్రాజ్యం యొక్క భూమి, దక్షిణం: పొన్నగంటి చిన పుల్లయ్య తదితరుల భూమి, పశ్చిమం: పొన్నగంటి వెంకటేశ్వర్లు భూమి, ఉత్తరం: మిగతా మన భూమి.
షెడ్యూల్ "కె": **(నల్లపాడు ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నెం. 5622, తేది.08.08.2011):** గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్ఒ, తురకపాలెం గ్రామపంచాయతీ ప్రాంతం, నల్లపాడు గ్రామం, డి.నెం. 699 నందు **ఎ. 0.34 సెంట్లు విస్తీర్ణం భూమి హద్దులు:** తూర్పు: దబ్బూరి వెంకటేశ్వర్లుకు చెందిన భూమి, దక్షిణం: పొన్నగంటి కృష్ణారావు చెందిన భూమి, పశ్చిమం: ఆయులం ఈశ్వరమ్మ యొక్క భూమి, ఉత్తరం: చెరువు సరిహద్దు.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.12-04-2023 న జారీచేయడమైనది)

సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

స్వాధీనతా ప్రకటన — **DCB BANK**

(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద అనుబంధం-4 ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు డిసిబి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, రుణగ్రహీతలు& సహ-రుణగ్రహీతలు, **1) శ్రీమతి తిరుమలశెట్టి శేషమ్మ (రుణగ్రహీత),** భర్త వీరరాఘవయ్య, ఫ్లాట్ నం.405, పద్మజా అపార్టుమెంట్, త్రూర్పు బజార్, గోరంట్ల, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522034. **మరియు:** భర్త. వీరరాఘవయ్య, 24-14-4, ఇందిరా గాంధీ నగర్, నల్లచెరువు, గుంటూరు బజార్, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522003, **మరియు:** భర్త వీరరాఘవయ్య, 16-5-224/1/1, బాలాజీ నగర్, పాత గుంటూరు, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-పిన్ కోడ్-522001. **మరియు:** భర్త వీరరాఘవయ్య, డోర్ నం.4-168, వంకాయలపాడు గ్రామం, నర్సారావుపేట్ రోడ్, యడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522233. **2) శ్రీమతి తిరుమలశెట్టి కోటేశ్వరమ్మ (సహ-రుణగ్రహీత),** 16-5-224/1/1, బాలాజీ నగర్, పాత గుంటూరు, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-పిన్ కోడ్-522001. **3) కలిశెట్టి శివ్ కుమార్ (సహ-రుణగ్రహీత),** 16-5-224/1/1, బాలాజీ నగర్, పాత గుంటూరు, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-పిన్ కోడ్-522001 అనువారిని సెక్షన్ **13(2) తేది: 23.01.2023** క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి, సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా వడ్డీ, ఇతర చార్జీలు మరియు ఖర్చులు మొ॥వాటితోపాటు రుణ ఖాతా నంబరు: **డిఆర్‌బిఎల్‌విఐఎ00411686**లో చెల్లించాల్సిన బకాయి మొత్తాలు నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **23.01.2023** నాటికి మొత్తాలు **రూ.23,37,756.14 పై.లు (రూపాయలు ఇరువై మూడు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల యాభై ఆరు మరియు పద్నాలుగు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత, హామీదారులు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూలు 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇ ందు దిగువ వివరించిన ఆస్తిని **27 ఏప్రిల్, 2023**న **లాంఛనప్రాయంగా** స్వాధీనంచేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, సంబవించు వడ్డీ& ఇతర చార్జీలు, ఖర్చులు మొ॥వాటితోసహా **డిసిబి బ్యాంకు లిమిటెడ్** కు **రూ.23,37,756.14 పై.లు** ను చెల్లించుటకులోబడి ఉంటుంది.

ఆస్తి యొక్క షెడ్యూలు

వంకాయలపాడు గ్రామం& పంచాయత్, యడ్లపాడు మండలం, ఎస్.ఆర్.ఒ.చిలకలూరిపేట్, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. లోగల సర్వే నం.13, డోర్ నం.4-168, వంకాయలపాడు డివిజన్‌లో 484.0చ.గ.లు లేదా 404.67చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించిన పాత ఆర్.సి.సి.భవనము మొత్తం మరియు సరిహద్దులు: తూర్పు: తిరుమలశెట్టి కోటేశ్వరమ్మకు చెందిన బజార్, దక్షిణం: దగ్గు రాణికి చెందిన ల్యాండ్, పడమర: సోవిల సంధ్యాకు చెందిన ల్యాండ్, ఉత్తరం: కాలిశెట్టి శివరామకృష్ణకు చెందిన ల్యాండ్.

తేది: 28.04.2023
ప్రదేశం: గుంటూరు

అధీకృత అధికారి,
డిసిబి బ్యాంక్ లిమిటెడ్ తరపున

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, ఫస్ట్ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి **2002** నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన **8(6)** అంశాలతో చదువుకొనేలా **2002** నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన **ఇ-వేలం అమ్మకం ప్రకటన,** రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే **ది. 08.07.2022 తేదీన నిర్మాణాత్మక స్వాధీనం** చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే "**ఎక్కడ ఉన్నది అక్కడే**" "**ఉన్నది ఉన్నట్లే**" **మరియు** "**యదాతథం**" ప్రాతిపదికపై **తేది.17.05.2023** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని **ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారులు: (1) మెస్సర్స్ అంజలి సుచరిత కాటన్ ట్రేడర్స్ తరఫున యజమాని: శ్రీమతి శశికళ కూనంనేని, చిరునామా:** 63/3, C/o. శ్రీ రామ్ కాటన్ జిన్నింగ్ మిల్స్, యూనిట్ 1, ఏటుకూరు రోడ్డు, మహాలక్ష్మీపురం, గుంటూరు-522003. **(2) శ్రీమతి శశికళ కూనంనేని, భర్త: శ్రీ శ్రీనివాస హరి ప్రసాదరావు కూనంనేని, చిరునామా:** డి.నెం.13-15-37, రామాలయం వీధి, పినపాడు, తెనాలి, గుంటూరు-522002. **(3) శ్రీ వెంకట సుబ్బారావు గంగినేని, తండ్రి: శ్రీ లక్ష్మీనారాయణ, చిరునామా:** నెం.3-8, హైస్కూల్ రోడ్డు, పెదరావూరు, గుంటూరు-522002. **(4) శ్రీ శ్రీనివాస హరిప్రసాద్‌రావు కూనంనేని, తండ్రి: శ్రీ పుల్లయ్య, చిరునామా:** డి.నెం.13-15-37, రామాలయం వీధి, పినపాడు, తెనాలి, గుంటూరు-522002. నుంచి రుణదాత **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు** బ్రాంచి, **[0863-2222444 (G), 9985202444 (BM), 9676444469 (ABM]** కు **PSOD A/c No.2557000600475501** క్రింద **రూ.1,70,58,826.49 (అక్షరాల ఒక కోటి డెబ్బై లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల ఇరవై ఆరు రూపాయలు మరియు నలభై తొమ్మిది పైసలు మాత్రమే)** 01-08-2021 తేదీనుండి భవిష్యవడ్డీ + వ్యయాలు మొ॥ వాటితో సహా మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరములు

ఐటమ్ నెం.1): గుంటూరు జిల్లా, తెనాలి మునిసిపాలిటీ, పోతరాజు టెంపుల్ మరియు చెరువు దగ్గర, పినపాడు ఎక్స్‌టెన్షన్, 16వ బ్లాక్, 1వ వార్డు, టి.యస్.నెం.574/2, డోర్ నెం.13-17-6 నందు **శ్రీమతి శశికళ కూనంనేని కి చెందిన** 152 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** 20 అ॥ వెడల్పుగల రోడ్డు; **దక్షిణం:** సి.వెంకటరత్నం యొక్క ఆస్తి; **పడమర:** షేక్ బుడా సాహెబ్ యొక్క ఆస్తి; **ఉత్తరం:** పి.వెంకట ఆదినారాయణ మరియు ఇతరుల యొక్క ఆస్తి.
రిజర్వుధర : రూ.11,63,000/- (అక్షరాల పదకొండు లక్షల అరవైమూడు వేల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.1,16,300/- (అక్షరాల ఒక లక్షల పదహారు వేల మూడు వందల రూపాయలు మాత్రమే)

ఐటమ్ నెం.2): గుంటూరు జిల్లా, తెనాలి మునిసిపాలిటీ, పోతరాజు టెంపుల్ మరియు చెరువు దగ్గర, పినపాడు ఎక్స్‌టెన్షన్, 16వ బ్లాక్, 1వ వార్డు, టి.యస్.నెం.574/2, డోర్ నెం.13-17-6 నందు **శ్రీమతి శశికళ కూనంనేని కి చెందిన** 153 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** 20 అ॥ వెడల్పుగల రోడ్డు; **దక్షిణం:** కె.సీతారావమ్మ యొక్క ఆస్తి; **పడమర:** షేక్ బుడా సాహెబ్ యొక్క ఆస్తి; **ఉత్తరం:** సొంత ఆస్తి.
రిజర్వుధర : రూ.11,70,000/- (అక్షరాల పదకొండు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.1,17,000/- (అక్షరాల ఒక లక్షల పదిహేడు వేల రూపాయలు మాత్రమే)

ఐటమ్ నెం.3): గుంటూరు జిల్లా, తెనాలి మునిసిపాలిటీ, పోతరాజు టెంపుల్ మరియు చెరువు దగ్గర, పినపాడు ఎక్స్‌టెన్షన్, 16వ బ్లాక్, 1వ వార్డు, టి.యస్.నెం.574/2, డోర్ నెం.13-17-6 నందు **శ్రీమతి శశికళ కూనంనేని కి చెందిన** 300 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** యన్.సత్యవతికి చెందిన స్థలము; **దక్షిణం:** చల్లా వెంకట సాంబశివ శాస్త్రికి చెందిన స్థలము; **పడమర:** 20 అ॥ వెడల్పుగల రోడ్డు; **ఉత్తరం:** వంగల కోటిలింగంకు చెందిన స్థలము.
రిజర్వుధర : రూ.22,95,000/- (అక్షరాల ఇరవైరెండు లక్షల తొంభై ఐదు వేల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.2,29,500/- (అక్షరాల రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)

ఐటమ్ నెం.4): గుంటూరు జిల్లా, తెనాలి మునిసిపాలిటీ, పోతరాజు టెంపుల్ మరియు చెరువు దగ్గర, పినపాడు ఎక్స్‌టెన్షన్, 16వ బ్లాక్, 1వ వార్డు, టి.యస్.నెం.574/2, డోర్ నెం.13-17-6 నందు **శ్రీమతి శశికళ కూనంనేని కి చెందిన** 300 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** ఉమ్మడి బజారు; **దక్షిణం:** పంటకాలువ; **పడమర:** షాలి బడే సాహెబ్ & ఇతరులకు చెందిన స్థలము; **ఉత్తరం:** పొనుగుమటి వెంకట ఆదినారాయణ మరియు ఇతరులచేత అమ్మిన స్థలము.
రిజర్వుధర : రూ.22,95,000/- (అక్షరాల ఇరవైరెండు లక్షల తొంభై ఐదు వేల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.2,29,500/- (అక్షరాల రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)

ఐటమ్ నెం.5): గుంటూరు జిల్లా, తెనాలి మండలం, అంగలకుదురు గ్రామము, డొంకరోడ్డు ఏరియా, హాస్టల్ బిల్డింగ్ దగ్గర, డోర్ నెం. 43/B1, 43/B2, 43/B3 నందు **శ్రీ వెంకట సుబ్బారావు గోగినేని కి చెందిన** 317 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.65, 66, 67 రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావత్తు. **ఎ) ప్లాట్ నెం.65 కు హద్దులు: తూర్పు:** 30 అ॥ వెడల్పుగల రోడ్డు; **దక్షిణం:** ప్లాట్ నెం.64; **పడమర:** హద్దు లేదు; **ఉత్తరం:** రైల్వే వారి ఆస్తి. **విస్తీర్ణం 90.95 చ॥గ॥. బి) ప్లాట్ నెం.66 & 67 కు హద్దులు: తూర్పు:** బాండ్ కెనాల్; **దక్షిణం:** ప్లాట్ నెం.68; **పడమర:** 30 అ॥ వెడల్పుగల రోడ్డు; **ఉత్తరం:** రైల్వే వారి ఆస్తి. **విస్తీర్ణం 226.14 చ॥గ॥.**
రిజర్వుధర : రూ.27,70,000/- (అక్షరాల ఇరవైఏడు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.2,77,000/- (అక్షరాల రెండు లక్షల డెబ్భైఏడు వేల రూపాయలు మాత్రమే)

ఐటమ్ నెం.6): గుంటూరు జిల్లా, తెనాలి మునిసిపాలిటీ, మారీస్‌పేట, రవివారి వీధి, 14వ బ్లాక్, 2వ వార్డు, టి.యస్.నెం.449/3 నందు **శ్రీ శ్రీనివాస హరిప్రసాదరావు కూనంనేని కి చెందిన** 106.55 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** కెవి వెంకటరెడ్డి యొక్క ఆస్తి; **పడమర:** యమ్.రాజేశ్వరి యొక్క ఆస్తి, సి.హరిగోపాల్ యొక్క ఆస్తి; **ఉత్తరం:** 12అ॥ వెడల్పుగల బజారు.
రిజర్వుధర : రూ.22,64,000/- (అక్షరాల ఇరవైరెండు లక్షల అరవైనాలుగు వేల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.2,26,400/- (అక్షరాల రెండు లక్షల ఇరవై ఆరు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు **కర్ణాటక బ్యాంక్** యొక్క వెబ్‌సైట్ అనగా **www.karnatakabank.com** లో **"mortgaged assets for sale"** హెడ్ క్రింద సందర్శించండి. **ఇ-వేలము 17.05.2023 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు https://bankauctions.in/** పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును.
ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును **https://bankauctions.in/** నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను **(తాత్కాలికంగా 16.05.2023న)** ఆన్‌లైన్ ద్వారా **M/s.4closure,** 605ఎ, HMDA మైత్రీవనం, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500038, సంప్రదించవలసిన నెం: **040-23736405**, mobile **8142000061/66**, Email: **subbarao@bankauctions.in** and **info@bankauctions.in** నుండి పొందవచ్చును.

తేది: 25-04-2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

అమరావతే రాజధాని

• ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో సంపద సృష్టిస్తాం • గుంటూరు జిల్లా మేడికొండూరు సభలో చంద్రబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అమరావతి ఏకైక రాజధానిగా కొనసాగుతుందని మాజీ సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. హైదరాబాద్‌కు ధీటుగా అమరావతిని నిర్మించాలని అనుకున్నానని, గత ఎన్నికల్లో ఓడిపోవడం వల్ల రాజధాని నిర్మాణానికి బ్రేకులు పడ్డాయన్నారు. టిడిపికి అధికారంలోకి వస్తే అమరావతికి మళ్లీ పూర్వవైభవం వస్తుందని తెలిపారు. అమరావతిని సమర్థించి రాజధానిలోనే ఇల్లు కట్టుకున్నానని చెప్పి ప్రజలను సిఎం జగన్ మోసం చేశారని విమర్శించారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం మేడికొండూరు మండలం గండ్లపాలెంలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. పేదవారిని ధనవంతులుగా చేసే బాధ్యత తనదేనని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో సంపద సృష్టించడం ద్వారా పేద వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. పి-4 ఫార్ములా ప్రకారం పేదలను ధనికులుగా మారుస్తానని అన్నారు. సిఎం జగన్‌కు సంపద దోచుకోవడం తప్ప సృష్టించడం అసలు చేతకాదన్నారు. అభివృద్ధి గురించి అవగాహన లేని వారు అధికారంలోకి వస్తే కేవలం దోపిడీ చేయడం తప్ప ఏమీ తెలియదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో విస్పష్టమైన తీర్పుతో వైసిపిని ఓడించి మూడు రాజధానుల విధానానికి ముగింపు పలకాలని ప్రజలను కోరారు. అంతకు ముందు సత్తెనపల్లిలో బిసిల ఆత్మీయ సదస్సులో చంద్రబాబు ప్రసంగించారు. తెలుగుదేశంపార్టీకి బడుగు, బలహీన వర్గాలే వెన్నెముక అని అన్నారు. బిసిల సబ్ ప్లాన్ తీసుకొచ్చి వెనుకబడిన వర్గాలకు రూ.36వేలకోట్లు ఖర్చుపెట్టామని వివరించారు. సబ్ ప్లాన్ కాకుండా, కులవత్తులు, చేతివృత్తులకు అండగా నిలవడానికి ఆదరణ పథకం, ఆధునికమైన పనిముట్లు, యంత్రాలు అందించామని తెలిపారు. బిసిలను ఆదుకునేందుకు త్వరలో కార్యచరణ ప్రకటిస్తామన్నారు. చంద్రబాబు వెంట టిడిపి నాయకులు కొల్లు రవీంద్ర, నిమ్మల కృష్ణప్ప, దువ్వారపు రామారావు, పంచుమర్తి అనూరాధ, పత్తిపాటిపుల్లారావు, జి.వి.ఆంజనేయులు, కోడెల శివరాం, చదలవాడ అరందబాబు, తెనాలి శ్రావణ్‌కుమార్, కోవెలమూడి రవీంద్ర, కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనంద్‌బాబు, నశీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మేడికొండూరు సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

రెండోరోజు ఎసిబి తనిఖీలు

• రూ.19.28 లక్షలు స్వాధీనం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా తహశీల్దారు కార్యాలయాలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎసిబి అధికారులు రెండోరోజు గురువారం తనిఖీలు నిర్వహించారు. డిజిపి ఆదేశాల మేరకు ఏడు సబ్‌రిజిస్ట్రార్, రెండు తహశీల్దార్ కార్యాలయాల్లో 30 మంది ఎసిబి అధికారుల బృందాలతో ఈ దాడులను నిర్వహించింది. ఈ తనిఖీల్లో రూ.19.28 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. బద్వేల్, కడప సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు ఉద్యోగి నుంచి సుమారు రూ2.7 లక్షలను, అలాగే డాక్యుమెంట్ రైటర్ నుంచి రూ.2.1 లక్షలను జప్తు చేశారు. అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేటు డ్రైవరు ఎస్‌కె ఇస్మాయిల్ నుంచి రూ.2 లక్షలను, కందుకూరు, నెల్లూరు కార్యాలయంలో రూ.41 వేలు, డాక్యుమెంట్ రైటర్ల నుంచి రూ.94 వేలు స్వాధీనం చేసుకున్నారు. ఫోన్‌పే ద్వారా సతీష్ అనే వ్యక్తి నుంచి రూ.2.36 లక్షలు సబ్ రిజిస్ట్రార్‌కు, ఫయాజ్ అనే అటెండర్‌కు రూ.1.2 లక్షలను ఆరు నెలల్లో పంపినట్లు గుర్తించారు. తిరుపతిలో డాక్యుమెంట్ రైటర్ నుంచి రూ.90 వేలు, ఇద్దరు ప్రైవేటు వ్యక్తుల నుంచి రూ.56 వేలు, జూనియర్ అసిస్టెంట్ నుంచి రూ.9 వేలు స్వాధీనం చేసుకున్నారు. నర్సాపురం, ఏలూరులో జరిపిన సోదాల్లో సబ్ రిజిస్ట్రార్ చాంబర్ నుంచి రూ.30 వేలు, డాక్యుమెంట్ రైటర్ల నుంచి రూ.20 వేలు, సీనియర్ అసిస్టెంట్ నుంచి రూ.9500 జప్తు చేశారు. మేడికొండూరు, గుంటూరులో తహశీల్దార్ కార్యాలయాల్లో జరిపిన తనిఖీల్లో రూ.1.04 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. జలుమూరు, శ్రీకాకుళం తహశీల్దారు కార్యాలయాల్లో రూ.27 వేలను జప్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులు జరిపిన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినట్లు డిజిపి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల కోసం అందుబాటులో ఉంచిన 14400 నెంబరును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జైల్ల శాఖలో సంస్కరణలు

• హోం శాఖా మంత్రి తానేటి వనిత

ప్రజాశక్తి - పోలవరం

రాష్ట్ర ప్రభుత్వం జైల్ల శాఖలో పలు సంస్కరణలు తీసుకొచ్చిందని హోంశాఖా మంత్రి తానేటి వనిత అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద జైల్ల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన హిందుస్థాన్ పెట్రోలియం బంకును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సత్ప్రవర్తన కలిగిన నేరస్తులతో ఈ బంకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలు కారణాల రీత్యా జైలుకు వచ్చిన ఖైదీల్లో మానసిక పరివర్తన కల్గించేందుకు జైళ్లలో యోగా తరగతులు నిర్వహిస్తున్నామని, ప్రత్యేక నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని, వారి ద్వారా వచ్చే ఆదాయాన్ని జీతాలుగా వారి కుటుంబానికి అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పోలవరం ఎంఎల్ఎ తెల్లం బాలరాజు, వైసిపి మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ ఝాన్సీరాణి, తహశీల్దార్ బి.సుమతి, ఎంపిడిఒ సిహెచ్.శ్రీనివాస్‌బాబు, డిప్యూటీ తహశీల్దార్లు కె.రమేష్ ప్రసాద్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

M.A. No.91 of 2020
IN O.A. No. 777 of 2019.

Between:
Canara Bank, Hindu High School Campus, Guntur Main Branch, Rep., by its Branch Manager **..Petitioner/Applicant**
And
Akhila Cotton Traders and 2 others
...Defendants/ Respondents

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To
D-1: M/s. Akhila Cotton Traders, Rep., by its Prop: Mr. Jampani Satyanarayana, R/o D.No: 6-6-37, Sailok Complex, IV Floor, 6/1, Arundelpet, Guntur-522002, Andhra Pradesh.
D-2: Mr. Jampani Satyanarayana, S/o. Tataiah, R/o. D.No:15-13-230 A/2, 2nd lane, RTC Colony, Guntur Post, Guntur-522001, Andhra Pradesh.
D-3: Mr. Jampani Krishna Babu, S/o. Tataiah, R/o. D.No: 6-7-39, G.S.M. Complex, Beside SBH, 7/1, Arundelpet, Guntur-522002, Andhra Pradesh.
1. WHEREAS the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 to 4) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **16.05.2023** to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
5. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and the seal of the Tribunal on this the day of 19th, April 2023 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal Visakhapatnam

నేడు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

• హాజరుకానున్న రజనీకాంత్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా పోరంకిలో జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో పాటు విశిష్ట అతిథులుగా సినీ నటులు రజనీకాంత్, బాలకృష్ణ, ప్రత్యేక అతిథిగా ప్రముఖ జర్నలిస్ట్ ఎస్ వెంకటనారాయణ హాజరు కానున్నారు. ఎన్టీఆర్ లిటరేచర్, సావనీయర్ అండ్ వెబ్‌సైట్ కమిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. 'ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలు', 'అసెంబ్లీ ప్రసంగాలు' పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఈ సభలోజరగనుంది.

మరో సమాచార చౌర్యం!

• కర్ణాటక అభ్యర్థులకు ఓటర్ల వివరాల విక్రయం • బెంగళూరు సంస్థ నిర్వాకం

న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘానికి చెందిన అధికారిక పోర్టల్ 'ఎరోనెట్' నుంచి విలువైన సమాచారం చౌర్యానికి గురైంది. ఓటర్ల వివరాలన్నీ ఈ పోర్టల్‌లోనే నిక్షిప్తమై ఉంటాయి. వాస్తవానికి ఈ పోర్టల్‌లోని సమాచారం కేవలం ఎన్నికల అధికారులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. కానీ బెంగళూరుకు చెందిన ఓ ప్రయివేటు సంస్థ ఈ సమాచారాన్ని దొంగిలించి, కర్నాటక ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు అమ్ముకుంటోంది. కర్నాటక అసెంబ్లీ ఎన్నికలలో అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు సాగుతోందన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓటర్ల వివరాలు సేకరించి, వారిని ప్రలోభపెట్టేందుకు ప్రధాన పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. దీనిని అవకాశంగా తీసుకొని బెంగళూరు సంస్థ ఆ సమాచారాన్ని ఆయా పార్టీలకు బేరం పెట్టింది. లక్షలాది ఓటర్ల పేర్లు, వారి చిరునామాలు, ఫోన్ నెంబర్లు వంటి వివరాలన్నింటినీ ఈ సంస్థ సేకరించింది. కర్నాటకలోని పార్టీలు, అభ్యర్థులు కేవలం పాతిక వేల రూపాయలకే తమకు కావాల్సిన ఓటర్ల సమాచారాన్ని కొనుగోలు చేస్తున్నారని 'ది న్యూస్ మినిట్' అనే పత్రిక తెలిపింది. బెంగళూరు సంస్థ యజమాని ఎవరో తెలుసుకునేందుకు ఎన్నికల కమిషన్ ప్రయత్నిస్తోంది. ఈ సంస్థ కేవలం ఓటర్ల సమాచారాన్ని మాత్రమే విక్రయించిందా లేక యూపీఐ ద్వారా వారి ఖాతాలలో సొమ్ము జమ చేసి వారి ఓట్లను కొనుగోలు చేసేందుకు కూడా ప్రయత్నించిందా అనే విషయాన్ని కూపీ లాగేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

దేశంలో ఇలాంటి ఉదంతం చోటుచేసుకోవడం ఇది మొదటిసారి కాదు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ఓటర్ల సమాచారాన్ని విక్రయించిన ఘటనలు గతంలో అనేకం జరిగాయి. ఈ వ్యవహారమంతా ఓటర్లకు తెలియకుండానే, వారి అనుమతి తీసుకోకుండానే జరిగిపోతోంది. దేశంలో సమాచార భద్రత, గోప్యతకు సంబంధించి ఇలాంటి ఉదంతాలు అనేక తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. గతంలో ఒక కేసుకు సంబంధించి ఎన్నికల కమిషన్ తరపున బెంగళూరు డివిజన్ ప్రాంతీయ కమిషనర్ అమల్ ఆదిత్య బిశ్వాస్ విచారణ జరిపారు. బృహత్ బెంగళూరు మహానగర పాలిక (బీబీఎంపీ) తరఫున పనిచేసిన పలువురు అధికారులు చిల్యూమ్ అనే ప్రైవేటు ట్రస్ట్‌కు అవాంఛనీయ, అక్రమ లబ్ధి చేకూర్చారని ఆయన తేల్చారు. ఓటర్ల సమాచారాన్ని సేకరించేందుకు వారు ఆ ట్రస్ట్‌కు అనుమతి ఇచ్చారని నిర్ధారించారు.

అవినీతిపై కొరడా

• అన్ని శాఖలకూ చర్యలపై సర్క్యులర్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అవినీతిని నిర్మూలించే లక్ష్యంగా అవినీతి నిరోధక శాఖ, విజిలెన్స్ కసరత్తు ప్రారంభించాయి. ఇటీవల జరిగిన ప్రత్యేక సెమినార్‌లో భాగంగా తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలపై ముందడుగు వేయనున్నాయి. ఈ మేరకు సాధారణ పరిపాలనశాఖ కూడా అన్ని శాఖలకూ నిర్ణయాల వివరాలను పంపిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశించింది. ప్రధానంగా కరప్షన్ ఫ్రీ ఇండియా లక్ష్యంగా కేంద్రం సూచనలకు అనుగుణంగా రాష్ట్రంలో చర్యలు తీసుకుంటున్నారు. అవినీతిని నిర్మూలించేందుకు ముందుగా మూడు విధానాలపై దృష్టి సారించనున్నారు. ఇప్పటికే విజిలెన్స్ అనుసరిస్తున్న వాటిలో పనిటివ్ విజిలెన్స్, ప్రివెంటివ్ విజిలెన్స్, పార్టిసిపేటివ్ విజిలెన్స్‌పై దృష్టి సారించనున్నారు. పనిటివ్ విజిలెన్స్ (శిక్షార్హత కలిగిన) అంశాలపై కేసులను ముందుగా గుర్తించాలని, వాటిపై ఎసిబి, విజిలెన్స్, ఇతర సంబంధిత శాఖల అధికారుల సహకారంతో విచారణ త్వరగా ముగించాలని, వాటిపై ప్రభుత్వ ప్లీడర్లతో సమీక్షించాలని నిర్ణయించారు. వీటిపై చీఫ్ విజిలెన్స్ అధికారులకు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటివరకు ఉన్న పెండింగ్ జాబితా నుంచి పదేళ్ల పెండింగ్ జాబితాను తయారుచేయాలని నిర్ణయించారు.

ముందస్తు నివారణ చర్యలపై

ఇక ప్రివెంటివ్ విజిలెన్స్ (ముందస్తు నివారణ)పైనా ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఇందులో ప్రధానంగా ఆరు అంశాలపై నిఘా సారించనున్నారు. ప్రాపర్టీ మేనేజ్‌మెంట్, ఆస్తుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, సాంకేతికత అమలు చేస్తూ వెబ్‌సైట్ల నిర్వహణ, నిబంధనలు, సర్క్యులర్లు, మాన్యువల్స్ అప్‌డేట్ చేయడం, పెండింగ్‌లోని ఫిర్యాదులను పరిష్కరించడం వంటివి ప్రివెంటివ్ విజిలెన్స్ కిందకు వస్తాయి. ఆస్తుల నిర్వహణకు సంబంధించి వాటి యజమానుల వివరాలు, డాక్యుమెంట్లు, వాటిల్లో ఏమైనా ఆక్రమణలు ఉన్నాయా అన్నది పరిశీలిస్తారు. దీనిపై సంబంధితశాఖలు ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలని నిర్ణయించారు. పార్టిసిపేటివ్ విజిలెన్స్‌లో వివిధ రంగాల వారిని కూడా పాత్రదారులను చేయాలని నిర్ణయించారు. లబ్ధిదారులు, స్టేక్ హోల్డర్లు, వినియోగదారులు ఈ చైతన్య కార్యక్రమాల్లో పాత్రదారులుగా చేర్చాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయిలో పలు శాఖల్లో అమలు చేయాల్సిన అంశాలపైనా చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. రెవెన్యూశాఖలో భూములకు సంబంధించి, ఆదాయానికి చెందిన అంశాలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సిసి కెమెరాల ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఇలా అనేక అంశాలపై తీసుకున్న నిర్ణయాలను అన్ని శాఖలకూ పంపించారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సాధారణ పరిపాలనశాఖ సూచనలు చేసింది.

ఏలూరుకు చేరిన సాయిష్ మృతదేహం

• నేడు పాలకొల్లులో అంత్యక్రియలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్, స్పోర్ట్స్

ఈ నెల 20న అమెరికాలో దుండగుల కాల్పుల్లో మృతి చెందిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన విద్యార్థి వీరా సాయిష్ మృతదేహం గురువారం సాయంత్రం ఏలూరు చేరుకుంది. ఏలూరు అశోక్‌నగర్‌కు చెందిన సాయిష్ అమెరికాలోని ఓహాయో రాష్ట్రంలోని క్లీవ్‌ల్యాండ్ యూనివర్సిటీలో ఎంఎస్ చదువుతూ ఉపాధి కోసం గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్లో చేరాడు. ఈ నెల 20న ఫిల్లింగ్ స్టేషన్లో దోపిడీకి వచ్చిన దుండగుడు జరిపిన కాల్పుల్లో సాయిస్ అక్కడికక్కడే మృతి చెందిన సంగతి తెలిసిందే. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల జోక్యం, ప్రభుత్వ చొరవతో అన్ని లాంఛనాలు పూర్తి త్వరితగతిన పూర్తి చేయడంతో సాయిష్ మృతదేహం గురువారం ఉదయం హైదరాబాద్ చేరుకుంది. అక్కడి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక అంబులెన్స్‌లో గురువారం సాయంత్రానికి ఏలూరు అశోక్‌నగర్‌లోని స్వగృహానికి తరలించారు. తల్లి జయశ్రీ రోదించిన తీరు అక్కడ అందర్నీ కంటతడి పెట్టించింది. చింటూ చింటూ అంటూ ఆమె గుండె పగిలేలా రోదిస్తుంటే ఆ ప్రాంతమంతా తీవ్ర విషాదంలో మునిగిపోయింది. సోదరుడు వెంకటేష్, బంధువుల ఆక్రందనలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ఇంకెవరూ తమ పిల్లలను అమెరికా పంపొద్దు అంటూ ఆ తల్లి రోదించడం చర్చనీయాంశమైంది. అనంతరం సాయిష్ భౌతికకాయాన్ని అతని తండ్రి స్వగ్రామమైన పాలకొల్లు తరలించారు. శుక్రవారం ఉదయం పాలకొల్లులో సాయిస్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ప్రభుత్వం తరపున ఏలూరు తహశీల్దార్ సోమశేఖర్ అన్ని ఏర్పాట్లనూ పర్యవేక్షించారు. ఏలూరు మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు, ఉద్యోగ సంఘ నాయకులు హరినాథ్, చోడగిరి శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా: 7-2-41/బి, గ్రౌండ్ ఫ్లోర్, భవనం వారి వీధి, గంగానమ్మపేట, తెనాలి-522201.
ఫోన్: 08644-225838, 9731451228.
Email: tenali@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699

స్వాధీనత ప్రకటన-8(1)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 క్రింద **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్,** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సదరు చట్టం & సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారులను వినియోగిస్తూ సదరు నోటిసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటిసులో పేర్కొనబడిన బకాయి **రూ. 12,10,628/-** (అక్షరాల పన్నెండు లక్షల పది వేల ఆరు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు పూర్తి చెల్లింపువరకు అయిన వడ్డీ మరియు ఇతర ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు **శ్రీమతి జయవరపు పార్వతి,** భర్త: లేట్ జయవరపు లక్ష్మయ్య వారిని కోరుతూ **ది. 30-01-2023** తేదిన డిమాండ్ నోటిసు జారీచేశారు.

రుణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.26-04-2023**న దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనత** తీసుకున్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతకు ఇందుములముగా హెచ్చరించునదేమనగా సదరు ఆస్థితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్థికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా బకాయి మరియు దానిపై వడ్డీ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

స్థిరాస్తుల వివరములు:

1) గుంటూరు జిల్లా, రేపల్లె, రేపల్లె మున్సిపల్ పరిధి, డివిజన్ నెం.54/2, దగ్గరి డోర్.నెం.5-29-10 లో 193.3 చ.గ.ల ఖాళీ భూమి ఈ దిగువ హద్దులలో **తూర్పు:** 27 అడుగుల వెడల్పు ఉమ్మడి రోడ్డు, **దక్షిణం:** బి.వెంకటేశ్వరరావు గారి ఆస్థి, **పడమర:** యం.చింపయ్య గారి ఆస్థి, **ఉత్తరం:** కె. సముద్రవేణి మరియు ఇతరుల ఆస్థి. **2)** గుంటూరు జిల్లా, రేపల్లె, రేపల్లె మున్సిపల్ పరిధి, రింగు రోడ్డు దగ్గర, డివిజన్ నెం.54/2, వార్డు నెం.23, దగ్గరి డోర్.నెం.5-29-10 లో 145 చ.గ.ల ఖాళీ భూమి ఈ దిగువ హద్దులలో **తూర్పు:** యం.చింపయ్య గారి ఆస్థి, **దక్షిణం:** బి.రామకృష్ణ గారి ఆస్థి, **పడమర:** 20 అడుగుల వెడల్పు ఉమ్మడి రోడ్డు, **ఉత్తరం:** కె. సముద్రవేణి మరియు ఇతరుల ఆస్థి.

తేది : 27-04-2023
స్థలము : తెనాలి
సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు, ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

ఇ-టెండరు ఆహ్వానపు టెండరు ప్రకటన నం.: బి/ఎస్‌జి/సిఎన్/ఎస్ & టి/2/2023-24, తేది: 27.04.2023 (ireps.gov.in ద్వారా) PUB/0432

భారత రాష్ట్రపతి తరపున, **సిగ్నల్ & టెలికం (నిర్మాణము), దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ** వారు దిగువ పని కొరకు, బహిరంగ టెండరు/ సింగల్ ప్యాకెట్ విధానపు టెండరింగ్ క్రింద ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1. టెండరు ప్రకటన నం.: బి/ఎస్‌జి/సిఎన్/ఎస్& టి/2/2023-24, తేది: 27.04.2023. **పని పేరు:** గుంటూరు జంక్షన్- గుంతకల్ జంక్షన్ సెక్షన్ మధ్య డబ్లింగ్ పనితో ఇందుకు సంబంధించి దక్షిణ మధ్య రైల్వే యొక్క గుంటూరు డివిజన్ యొక్క సాటులర్ స్టేషన్ (ఫేజ్-2) వద్ద డిస్ట్రిబ్యూటెడ్ ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్‌తో ఎంఎసిఎల్ఎస్ ఇండోర్ మరియు ఔట్ డోర్ లో మార్పుచేర్పులు. **టెండరు విలువ రూ.:** 4,97,28,300.06 పై.లు. **పూర్తిచేయు కాలవ్యవధి:** 09 నెలలు. **ముగింపు తేది& సమయం:** 19.05.2023న 15:00గం.లు. **బిడ్ సెక్యూరిటీ:** రూ.3,98,700/-.

1. బిడ్ పత్రం మరియు ఇతర వివరాల కొరకు, దయచేసి వెబ్‌సైట్ **https://ireps.gov.in** కు లాగిన్‌చేయండి.
2. టెండరుదారులు టెండరు ముగింపుకు పదిహేను రోజుల ముందుగా టెండరు దాఖలుచేయు కాలవ్యవధి/బిడ్డింగ్ కాలవ్యవధిలో వారి ఆన్‌లైన్ ఆఫర్లను దాఖలుచేయవలెను.
3. టెండరుదారులు టెండరు దాఖలు/ బిడ్డింగ్ కాలవ్యవధి ప్రారంభ తేది వరకు ఏవేని సవరణ (ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీచేయబడుతాయి)ను వీక్షించవచ్చును.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికం. ఇంజినీర్ (నిర్మాణము), విజయవాడ.

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం.: బి/ఇ.ఇజిఎస్/02/2023-24, తేది: 27.04.2023. PUB/0433

భారత రాష్ట్రపతి తరపున క్రింది సంతకందారు దిగువ పనుల కొరకు దిగువ పేర్కొన్న తేదీన **15:00గం.ల** వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.1. టెండరు నం.: బి/ఇ.29/ఇ/ఇజిఎస్/04/2023-24. **పని పేరు:** విజయవాడ డివిజన్ యొక్క పిఠాపురం స్టేషన్ వద్ద 02 లిఫ్టులు ఏర్పాటుచేయుట కొరకు విద్యుత్ సరఫరా ఏర్పాట్లుచేయుట.
పూర్తిచేయు కాలవ్యవధి: 06 నెలలు. **టెండరు విలువ:** 21,53,208/-. **ధరావత్తు డిపాజిట్/ బిడ్ సెక్యూరిటీ (రూ):** 43,100/-. **టెండరు పత్రం ధర రూ.:** నిల్. **ముగింపు తేది: 22.05.2023.**

1) ఆసక్తిగల టెండరుదారులు ఏదేని టెండరులో ఏవేని మార్పు చేర్పులు/ సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదికి ముందు వెబ్‌సైట్ **www.ireps.gov.in** ను దర్శించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ.

బహిరంగ ఈ-టెండరు ప్రకటన నం.: సి/ఇ.29/ఎలక్ట్రిక్/ఎం/ఎస్‌సి/03/ఓఎస్‌డబ్ల్యు/ఓటి/2023-24, తేది: 27.04.2023. PUB/0434

భారత రాష్ట్రపతి తరపున, క్రింది సంతకందారు దిగువ ఇవ్వబడిన పని కొరకు **22.05.2023**న **15:00గం.ల** వరకు ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1. ఇ-టెండరు నం.: ఈ-టెండరు నం.: సి/ఇ.29/ఎలక్ట్రిక్/ఎం/ఎస్‌సి/03/ఓఎస్‌డబ్ల్యు/ఓటి/2023-24, ఇ-టెండరు నం. ఈఎంఎస్‌సి-03-ఓటి-2023-24. **పని పేరు: సికింద్రాబాద్ డివిజన్: ఎలక్ట్రికల్ మేయింటేనన్స్ డిపార్టుమెంట్-** సంచాలన్ భవన్: అనెక్స్ బిల్డింగ్ యొక్క ప్రతిపాదిత నిర్మాణమూ ఎలక్ట్రికల్ ఏర్పాట్లుచేయుట.
టెండరు విలువ (రూ): 1,61,98,370.30పై.లు, **ధరావత్తు డిపాజిట్ (రూ):** 2,31,000/- **mayJune. టెండరు ఫారం ధర (రూ):** నిల్. **పూర్తిచేయు కాలవ్యవధి:** 12 నెలలు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, (ఎం), సికింద్రాబాద్.
A0607

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైటు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి

పని గంటలపై త్వరలో ఐఎల్ఓ నివేదిక

• వీటిని పెంచాలంటున్న రాష్ట్రాలు • 8 గంటలు చాలంటున్న ఐఎల్ఓ

న్యూఢిల్లీ : దేశంలో పని గంటలను ఎనిమిది నుండి పన్నెండుకు పెంచాలని అనేక రాష్ట్రాలు భావిస్తున్న నేపథ్యంలో దీనిపై అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) త్వరలోనే ఒక నివేదికను రూపొందించబోతోంది. దేశంలో ప్రస్తుతం అమలవుతున్న పని గంటలను ఈ నివేదిక సమీక్షిస్తుంది. పని గంటలు పెంచితే ప్రజలు పనిని, జీవనాన్ని ఎలా సమతూకం చేసుకోగలరన్న విషయాన్ని కూడా అధ్యయనం చేస్తుంది. జూలై-ఆగస్ట్ నాటికి ఐఎల్ఓ తన నివేదికను రూపొందిస్తుందని ఎకనమిక్ టైమ్స్ తెలిపింది.

పని గంటలు, పని-జీవనం సమతూకం... ఈ రెండు అంశాలు కార్మిక విధానాల రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. అయితే విధానాలను నిర్ణయించేటప్పుడు ఈ విషయాలను పాలకులు విస్మరిస్తున్నారు. నిర్ణీత సమయం కంటే ఎక్కువ సమయం పని చేయడం లేదా తక్కువ సమయం పని చేయడం వంటి అంశాలను కూడా ఐఎల్ఓ పరిశీలిస్తుంది. అయితే నివేదికపై ఐఎల్ఓ ఇప్పటివరకూ అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. పని గంటలను 8 నుండి 12కు పెంచి, కార్మికులు వారానికి 48 గంటలు పని చేసేలా చూడాలని పలు రాష్ట్రాలు ప్రతిపాదిస్తున్నాయి. అంటే వారానికి నాలుగు రోజుల పని దినాలు ఉంటాయి.

భారత్‌లో నెలకొన్న పని పరిస్థితులను ఇతర ఆగ్నేయాసియా దేశాలతో ఐఎల్ఓ పోల్చుతుంది. దేశంలో పని వాతావరణాన్ని మెరుగుపరచేందుకు చేపట్టాల్సిన చర్యలపై సిఫార్సులు చేస్తుంది. వారానికి 48 పని గంటలు ఉండాలని ఐఎల్ఓ సూచిస్తూనే రోజుకు 8 గంటల చొప్పున వారానికి 6 రోజుల పని దినాలు ఉండాలని అభిప్రాయపడుతోంది. వాస్తవిక పని గంటలు, కార్మికులు కోరుకునే కాల వ్యవధిని కూడా ఐఎల్ఓ బేరీజు వేస్తుంది. పని గంటలపై ఐఎల్ఓ రూపొందించిన అంతర్జాతీయ నివేదిక ప్రకారం ప్రపంచ జనాభాలో మూడో వంతు ప్రజలు వారానికి 48 గంటలకు పైనే పని చేస్తున్నారు. ఐదో వంతు ప్రజలు మాత్రం వారానికి 35 గంటల కంటే తక్కువ సమయం పని చేస్తున్నారు. పని గంటలు ఎక్కువ ఉండడం వల్ల ఎదురయ్యే సమస్యలను ఐఎల్ఓ అంతర్జాతీయ నివేదిక ప్రస్తావించింది. పని గంటలు పెరిగితే ప్రజల ఆరోగ్యంపై, వ్యక్తిగత జీవితంపై ప్రభావం పడుతుందని తెలిపింది. అంతేకాక వారి సామర్థ్యం కూడా తగ్గిపోతుంది. ప్రజలకు వెసులుబాటుగా ఉండే పని గంటలను నిర్ణయించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. పనిని, జీవనాన్ని మరింత మెరుగ్గా సమతూకం చేసుకునేందుకు పని గంటలను తగ్గించాలని కూడా సూచించింది.

ఐదు ఫ్లీట్ సపోర్టు షిప్‌ల ఆర్డర్‌పై సందిగ్ధత

• తుది దశ చర్చలంటూ ఏళ్లతరబడి కేంద్రం కాలయాపన

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

కేంద్రంలో బిజెపి సర్కారు వచ్చినప్పటి నుంచి హిందుస్తాన్ షిప్‌యార్డు లిమిటెడ్ (హెచ్‌ఎస్ఎల్)కు వర్క్ ఆర్డర్లపై నీలినీడలు అలముకున్నాయి. షిప్‌యార్డుకు అత్యంత కీలకమైన, ఆర్థిక ప్రగతికి తోడ్పడే ఐదు ఫ్లీట్ సపోర్టు షిప్ (ఎఫ్ఎస్ఎస్)లకు కేంద్రం క్లియరెన్స్ ఇవ్వడంలో ఏళ్లతరబడి తాత్సారం చేస్తోంది. ఈ ఆర్డర్ దక్కితే శక్తి సామర్థ్యాల్లో ప్రపంచంలో టాప్ 10 షిప్‌యార్డుల్లో ఒకటిగా నిలవనుంది. పాతవి, షిప్‌యార్డు చేతిలో ఉన్న ఆర్డర్లను చేసుకుంటూ 2023 వరకూ నెట్టుకొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి నెలనెలా ఐదు ఎఫ్ఎస్ఎస్‌ల ఆర్డర్ వాయిదాపడుతూ వస్తోంది. వాస్తవానికి ఎఫ్ఎస్ఎస్‌ల ఆర్డర్ ఈనాటిది కాదు. 2014 సంవత్సరం నుంచి వర్క్ ఆర్డర్లపై కేంద్రం మీనమేషాలను లెక్కిస్తోంది. కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీస్ (సిసిఎస్) అనేది ప్రధానమంత్రి, హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రితో కూడిన కమిటీ ఫైనల్ చేయాల్సి ఉంది. ఈ ఆర్డర్ షిప్‌యార్డుకు వస్తే రూ.26వేల కోట్ల పనులను నిర్వహించి ఆర్థికంగా మనుగడ సాధించగలుగుతుంది. ఇటీవలే డిఎస్‌విల నిర్మాణాన్ని సైతం షిప్‌యార్డు పూర్తిచేసింది.

పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 11190 నిస్టార్, 111191 నిపుణ్ డైవింగ్ సపోర్టు షిప్‌లు (డిఎస్‌వి)లను నిర్మాణం చేసి ఇండియన్ నేవీకి అందించింది. ఈ పనిలో 120 వరకూ ఎంఎస్ఎంఇలు పాలుపంచుకున్నాయి. ఈ ఆర్డర్ల తర్వాత షిప్‌యార్డుకు ఐదు ఎఫ్ఎస్ఎస్‌లే కీలకంగా ఉన్నాయి. ఫ్లీట్ సపోర్టు షిప్‌ల ఆర్డర్ దక్కకపోతే షిప్‌యార్డు భవిష్యత్ అంధకారం కానుందని కార్మికులు, ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

ICICI Home Finance | **కార్పోరేట్ కార్యాలయం:** ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/ హామీదారులు/చట్టబద్ద వారసులు. లోను ఖాతా నం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్థి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	ఉల్లంగుల వెంకట నాగేశ్వరరావు (రుణగ్రహీత) ఉల్లంగుల వెంకాయమ్మ (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం.LHGTR00001367404 & LHGTR00001372178	డో.నం.30-148/1 చిలకలూరిపేట గుండయ్యగారి తోట, గుంటూరు ఎన్ఎ గుంటూరు-522601	Rs. 27,79,310/- April 19, 2023	Rs. 24,08,875/- / Rs. 2,40,888/-	May 29, 2023 11:00 AM-03:00 PM	June 02, 2023 02:00 PM-03:00 PM
2.	పల్లపోతు గౌరీశంకర్ (రుణగ్రహీత) పల్లపోతు సువర్చల (సహ రుణగ్రహీత) పల్లబోతు శ్రీరామ్ సాయి (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం. LHGTR00001420826	డో.నం.361-1 బడెపురం రోడ్డు, తాడికొండ గ్రామం, తాడికొండ మండలం, గుంటూరు, గుంటూరు ఆంధ్రప్రదేశ్-522236.	Rs. 50,63,111/- April 19, 2023	Rs. 44,22,600/- / Rs. 4,42,260/-	May 29, 2023 11:00 AM-03:00 PM	June 02, 2023 02:00 PM-03:00 PM

మా వేలం ఏజెన్సీ గ్లోబ్‌టెక్ వెబ్‌సైట్ (**URL Link-https://BestAuctionDeal.com**) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 01 జూన్, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును. కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 లేదా 01 జూన్, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 లేదా 01 జూన్, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి గుంటూరు వద్ద చెల్లించాలి.తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, **https://www.icicihfc.com/** దయచేసి చూడండి..

తేది: 28 ఏప్రిల్, 2023
ప్రదేశం: గుంటూరు
అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

కర్ణాటకలో బిజెపి ఓటమికి కృషి

- ఇంటింటికీ ప్రచారం
- ఎస్ కెఎం కిసాన్ పంచాయత్ నిర్ణయం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కెఎం) పిలుపు ఇచ్చింది. బెంగళూరులోని గాంధీ భవన్లో ఎస్ కెఎం "కిసాన్ పంచాయత్" నిర్వహించింది. కర్ణాటక రైతుల 15 డిమాండ్లు, ఒక ప్రత్యేక, తక్షణ డిమాండ్‌తో కూడిన డిమాండ్‌ల చార్టర్ కిసాన్ పంచాయితీ విడుదల చేయసింది. ఈ సమావేశంలో 20కి పైగా సంఘాలకు వమచెందిన 200 మంది రైతు నాయకులు హాజరయ్యారు. ఎస్ కెఎం సీనియర్ జాతీయ నాయకులు హన్నన్ మొల్లా, యోగేంద్ర యాదవ్, కవిత కురుగంటి, అవిక్ సాహా పంచాయితీని ఉద్దేశించి ప్రసంగించారు. తమ హక్కులు, డిమాండ్ల కోసం రైతులు చేసిన వివిధ పోరాటాలలో తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులైన రైతులకు నివాళు లర్పించారు. త్వరలో జరిగే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కిసాన్ పంచాయితీ రైతు సంఘాలు పోషించగల, పోషించవలసిన పాత్రను చర్చించింది. వివరణాత్మక చర్చల తరువాత, రాబోయే ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక, మతతత్వ, రైతు వ్యతిరేకి బిజెపిని ఓడించడానికి

ఏకగ్రీవంగా పిలుపు ఇచ్చింది. ఇంటింటికీ ప్రచారం, ఇతర కమ్యూనికేషన్ మార్గాలతో ఈ సందేశాన్ని అట్టడుగు స్థాయికి తీసుకెళ్లడానికి అన్ని సంఘాలు అంగీకరించాయి. ఈ సమావేశంలో కిసాన్ పంచాయితీకి జిసి బయ్యారెడ్డి (కెపిఆర్ఆర్), బడగలపుర నాగేంద్ర (కెఆర్ఆర్ఎస్), హెచ్ఆర్ బసవరాజప్ప (కెఆర్ఆర్ఎస్), చెందిన దీపక్ లాంబా (జై కిసాన్ ఆందోళన్), ప్రకాష్ కమ్మరడి (వెటరన్ వ్యవసాయ శాస్త్రవేత్త), నూర్ శ్రీధర్ (కర్ణాటక జనశక్తి) సహా పలువురు రైతు నాయకులు పాల్గొన్నారు.

చార్టర్ ఆఫ్ డిమాండ్స్ కర్ణాటకలోని ప్రధాన రాజకీయ పార్టీలు, జెడిఎస్, కాంగ్రెస్‌లకు అందించారు. ఆయా పార్టీలను కిసాన్ పంచాయితీకి ఆహ్వానించామని, హాజరయ్యారు. ఆహ్వానించినప్పటికి బిజెపి నేతలు హాజరుకాలేదు. రైతుల డిమాండ్లను ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరుస్తామని రాజకీయ పార్టీల నేతలు హామీ ఇచ్చారు. నందినిని అమూల్‌లో విలీనం చేసే రైతు వ్యతిరేక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, లేకపోతే కర్ణాటకలో నందినితో పోటీపడేలా అమూల్‌ను అనుమతించాలని తక్షణ, ప్రత్యేక డిమాండ్‌ను ఎస్ కెఎం లేవనెత్తింది.

డిమాండ్లు

1. భూ సంస్కరణల (సవరణ) చట్టం, ఎపిఎంసి సవరణ చట్టం, పశువుల వధ నిరోధక చట్టం వంటి 2019-2020లో బిజెపి ప్రభుత్వం రూపొందించిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి.
2. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే చట్టం తీసుకొచ్చినా రైతులకు ఇచ్చే విద్యుత్ సబ్సిడీని కొనసాగించాలి.
3. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు, రైతులందరికీ లాభదాయకమైన ధరలను చట్టబద్ధంగా హామీతో కొత్త చట్టాన్ని అమలు చేయాలి.
4. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమర్థవంతమైన విపత్తు నివారణ, పంటల బీమా యంత్రాంగాల అనేక విపత్తుల కారణంగా నష్టపోతున్న వివిధ నష్టాలకు రైతులకు తగిన పరిహారం.
5. రైతులు మరియు వ్యవసాయ కార్మికులు అప్పుల భారంతో బాధలను అనుభవించకుండా మరియు వ్యవసాయ నష్టాల కారణంగా ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉండేలా రుణభారం నుండి రైతుల విముక్తి చట్టం. అలాగే రైతుల బకాయి ఉన్న వ్యవసాయ రుణాలన్నింటినీ ప్రభుత్వం మాఫీ చేయాలి.
6. భూసేకరణ, పునరావాసం మరియు పునరావాస చట్టం (ఎల్ఎఆర్ఆర్) 2013కి బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణలను రద్దు చేయాలి. రైతుల ఇష్టానికి వ్యతిరేకంగా ఎలాంటి భూమిని సేకరించకూడదు.

అమిత్ షాపై కాంగ్రెస్ కేసు

బెంగళూరు : కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై గురువారం కాంగ్రెస్ కేసు నమోదు చేసింది. అమిత్‌షా రెచ్చగొట్టే ప్రకటనలు చేశారంటూ కాంగ్రెస్ సీనియర్ నేతలు రణదీప్ సింగ్ సూర్జేవాలా, డాక్టర్ పరమేశ్వర్, డి.కె.శివకుమార్‌లు బెంగళూరులోని హైగ్రౌండ్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అమిత్ షా వ్యాఖ్యలపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని శివకుమార్ కోరారు. ఈ వ్యాఖ్యలు ఒక సామాన్యుడు చేసి ఉంటే అరెస్ట్ చేసి ఉండేవారని చెప్పారు. ఈ విషయంపై ఇప్పటికే ఎన్నికల సంఘానికి తమ పార్టీ ఫిర్యాదు చేసిందన్నారు. అమిత్ షా దేశానికి హోంమంత్రి అని, బిజెపి స్టార్ క్యాంపెయినర్ కాదని మండిపడ్డారు. సీనియర్ కాంగ్రెస్ నేత రణదీప్ సింగ్ సూర్జేవాలా మాట్లాడుతూ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై ఎఫ్ఐఆర్ దాఖలు చేశామని చెప్పారు. కాంగ్రెస్ అధిష్టానానికి, నేతలపై తప్పుడు వ్యాఖ్యలు చేశారని.. ఇది ఐపిసి 1860 మరియు ప్రజా ప్రాతినిధ్యచట్టం 1951 ప్రకారం శిక్షార్హమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మత కల్లోలాలు పెరుగుతాయని కర్ణాటకలోని బెల్గావి జిల్లా తెర్దాల్‌లో మంగళవారం నిర్వహించిన బహిరంగ సభలో అమిత్‌షా వ్యాఖ్యానించారు.

ఉచితాలకు ముగింపు : ప్రధాని మోడీ

బెంగళూరు : 'ఉచిత పథకాలు' సాంప్రదాయానికి ముగింపు పలకనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం పేర్కొన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి కార్యకర్తలనుద్దేశించి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్‌కు వారంటీ ముగిసిందని వ్యాఖ్యానించారు. 'కార్యకర్తల కృషి వల్ల కర్ణాటకలో బిజెపి రికార్డు సీట్లు సొంతం చేసుకుంటుంది. అయితే అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ ప్రభుత్వం మాత్రమే వస్తే సరిపోదు. అది పూర్తి మెజార్టీతో ఉండాలి. దేశంలో మొదటి ఎయిమ్స్ 1956లో ప్రారంభమైంది. కానీ, ఆ తర్వాతది ఎప్పుడు వచ్చింది..? దాని గురించి కాంగ్రెస్ ఏమీ మాట్లాడదు. మేం అధికారంలోకి వచ్చాం. ఎయిమ్స్ సంఖ్యను మూడు రెట్లు పెంచాం. ఇప్పుడు చెప్పండి డబుల్ ఇంజిన్ వల్ల లాభమా..? నష్టమా..? కాంగ్రెస్ అంటేనే ఒక అబద్ధపు గ్యారంటీ. కాంగ్రెస్ ఉంటే అవినీతికి గ్యారంటీ. ఎలాంటి గ్యారంటీ ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ఉంది. ఆ పార్టీ వారంటీ ముగిసింది' అంటూ మోడీ విమర్శించారు. పార్టీ వారెంటీ ముగిసిన తర్వాత ఎన్ని హామీలిచ్చినా అర్థం లేదని పరోక్షంగా కాంగ్రెస్ గురించి వ్యాఖ్యానించారు. ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయని, ఇలా అయితే దేశాన్ని, ప్రభుత్వాన్ని నడపలేమని అన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి గృహానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని, బిపిఎల్ కార్డు కలిగిన కుటుంబానికి అన్న భాగ్య పథకం కింద పది కేజీల బియ్యం ఉచితంగా అందిస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చింది.

ఎన్ఐఎకి రామనవమి మతఘర్షణల కేసు

కోల్‌కతా : పశ్చిమబెంగాల్ రామనవమి హింసాకాండ కేసును ఉగ్రవాద నిరోధక ఏజన్సీ (ఎన్ఐఎ)కి అప్పగిస్తున్నట్లు కోల్‌కతా హైకోర్టు గురువారం పేర్కొంది. గత నెల రామనవమి వేడుకల సమయంలో హౌరాలో హింసాత్మక ఘటనలు జరిగిన సంగతి తెలిసిందే. పరస్పరం రాళ్లు రువ్వుకోవడంతో పాటు దుకాణాలను ధ్వంసం చేశారు. పోలీసు వాహనాలతో పాటు పలు కార్లకు నిప్పు పెట్టారు. దీంతో ఆ గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు టియర్‌గ్యాస్‌ను ప్రయోగించాల్సి వచ్చింది. ఒక కమ్యూనిటీపై దాడి లక్ష్యంగా కాషాయ గూండాలు రామనవమి ఊరేగింపును నిర్దేశించిన మార్గంలో కాకుండా మరో మార్గంలోకి మళ్లించారు.

నూతన కేబినెట్‌ను ప్రకటించిన గుస్తావో పెట్రో

బొగోటా : కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో తన నూతన క్యాబినేట్‌ను ప్రకటించారు. ఆర్థికం, వ్యవసాయం, ఆరోగ్యం, సైన్స్, సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీస్, రవాణా, అంతర్గత రంగాల్లో కొత్త మంత్రులను నియమించినట్లు తెలిపారు. ఈ నూతన కేబినెట్ కొలంబియా ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. అధ్యక్ష పరిపాలక విభాగం డైరెక్టర్ స్థానాన్ని కూడా మార్చనున్నట్లు సమాచారం. కార్లోస్ రామన్ ఈ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. తమ క్యాబినెట్, చర్చలు, మరియు ఒప్పందాలు, వాటికోసం ప్రయత్నాలను కొంతమంది సాంప్రదాయ రాజకీయ నేతలు తిరస్కరించినప్పటికీ.. తమ కార్యక్రమం గొప్ప జాతీయ ఒప్పందాల కోసం తమ యత్నాలు కొనసాగిస్తామని పెట్రో ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలకు ఆదరణకు విశ్వాస పాత్రంగా తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తామని అన్నారు.

రూ.6,500 కోట్ల సమీకరణలో అదాని గ్రూపు..!

న్యూఢిల్లీ : అదాని గ్రూప్ తన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం 800 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.6,500 కోట్లు) సమీకరించనుందని సమాచారం. ఈ ఏడాది జనవరిలో హిండెన్‌బర్గ్ రిపోర్ట్ ఆరోపణల తర్వాత తీవ్ర ప్రభావితం అయిన అదాని గ్రూపు తొలిసారి నిధుల సేకరణకు వెళ్లనుంది. కొత్త అప్పుల కోసం మిట్సూయి బ్యాంకింగ్ కార్ప్, డిబిఎస్ బ్యాంక్, స్టాండర్డ్ చార్టడ్ తదితర గ్లోబల్ బ్యాంక్‌లతో చర్చలు జరుగుతున్నాయని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు పేర్కొన్నట్లు బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. 700 మిలియన్ డాలర్ల నుంచి 800 మిలియన్ డాలర్లు సమీకరించాలని నిర్దేశించుకున్నట్లు సమాచారం.

'మోడీ... ఓ విష సర్పం'

(మొదటి పేజీ తరువాయి)

దాడులతో బెదిరిస్తారు. అందుకే మోడీ ప్రభుత్వాన్ని విషపూరితమైన పాముతో పోల్చాను." అని ఖార్గె వివరించారు. నారేగల్ ర్యాలీలో కూడా మోడీ ప్రభుత్వంపై ఖార్గె విసుర్లు ఆపలేదు. అవినీతిపై మోడీ వైఖరిని విమర్శిస్తూ, "నేను తినను, తిననివ్వను అని మోడీ చెబుతుంటారు. కానీ 40శాతం కమిషన్లు తీసుకునే వారిని తన పక్కనే కూర్చోబెట్టుకోవడానికి అనుమతించడం ద్వారా రాజకీయాలు చేస్తుంటారు. తన సిద్ధాంతంలో ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు." అని వ్యాఖ్యానించారు. "ప్రతిపక్షం ప్రభుత్వాన్ని విమర్శిస్తే, వెంటనే ఆయన తన 56 అంగుళాల ఛాతీ గురించి మాట్లాడతారు. మేమేమీ ఆయన బాహ్య రూపాన్ని పరీక్షించడం లేదు. ఆయన చేసిన పనులను లెక్కవేస్తున్నాం." అని అన్నారు. మిత్రుల, ప్రత్యర్థులైనా వారి రాజకీయ దిద్దుబాటుకు అవసరమైన చర్యలు సూచిస్తూ వుంటాను, వ్యక్తులతో వారి సమస్యలతో ఆడుకోవడం నానైజం కాదు, పేదల,అట్టడుగు వర్గాల బాధలు వారి ఇబ్బందులు తనకు తెలుసునని అన్నారు. ఐదు దశాబ్దాలుగా బిజెపి, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నానని చెప్పారు. మోడీరాజకీయాలపైనే తన పోరు అని స్పష్టం చేశారు. అంతకుముందు సిమ్లాలో మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి అనురాగ్ థాకూర్ మాట్లాడుతూ, ఇటువంటి వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్‌పార్టీ దేశానికి క్షమాపణ చెప్పాలన్నారు.

భారత్ - చైనా రక్షణ మంత్రుల భేటీ

న్యూఢిల్లీ: భారత్‌కు వచ్చిన చైనా రక్షణశాఖ మంత్రి జనరల్ లీ షాంగ్‌ఫుతో భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. తూర్పు లద్దాఖ్‌లోని సరిహద్దు వివాదంపై వీరిద్దరు చర్చలు జరిపినట్లు సమాచారం. మూడేళ్ల క్రితం తూర్పు లద్దాఖ్‌లో ఘర్షణ జరిగిన అనంతరం చైనా రక్షణమంత్రి భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

ఈ ఏడాది షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ) సమావేశాలు భారత్‌లో జరుగుతున్నాయి. ఈ సదస్సులో భాగంగా రక్షణశాఖ మంత్రుల సమావేశానికి హాజరయ్యేందుకు చైనా రక్షణమంత్రి లీ షాంగ్‌ఫు గురువారం భారత్‌కు చేరుకున్నారు. అనంతరం ఆయన భారత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌తో సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య ఏవిధమైన చర్చలు జరిగాయనే విషయంపై అధికారక ప్రకటన రాలేదు. అయితే, తూర్పులద్దాఖ్‌పై ఇరువురు నేతలు చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఇక చైనా రక్షణమంత్రితోపాటు ఇరాన్, తజకిస్థాన్, కజకిస్థాన్ దేశాల రక్షణ మంత్రులతోనూ రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయ్యారు. పాకిస్థాన్ రక్షణమంత్రి మాత్రం ఈ సమావేశాలకు హాజరు కావడం లేదు. భారత్-చైనా సైనికాధికారుల మధ్య 18వ దఫా చర్చలు ఈనెల 23న జరిగాయి. తూర్పులద్దాఖ్‌లో నెలకొన్న ప్రతిష్టంభనను పరస్పర ఆమోదయోగ్యమైన రీతిలో పరిష్కరించుకోవాలని రెండు దేశాల సైనిక ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇది జరిగిన కొన్ని రోజులకే భారత్-చైనా రక్షణ మంత్రుల భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

మహారాష్ట్ర రైతులు మరో విజయం

- ముగ్గురు మంత్రులను చర్చలకు పంపిన ప్రభుత్వం
- పలు డిమాండ్లకు అంగీకారం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మహారాష్ట్ర రైతులు మరో విజయం సాధించారు. ఎఐకెఎస్ ఆధ్వర్యంలో రైతులు లాంగ్ మార్చ్ చేపట్టారు. బుధవారం మహారాష్ట్రలో రాష్ట్రవ్యాప్త మార్చ్19 జిల్లాల నుండి 15,000 మంది రైతులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు అకోల్ నుండి పాదయాత్రగా బయలుదేరి, సంగమ్‌నేర్ తహసీల్‌లోని ధండర్‌ఫాల్ గ్రామంలో రాత్రి బస చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి సొంత పట్టణంలోకి పెద్ద సంఖ్యలో రైతులు చేరుకుని అక్కడ మహాపదవ్ నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేస్తుందని గ్రహించి, ఎఐకెఎస్ ప్రతినిధులతో ముగ్గురు మంత్రులు గురువారం మధ్యాహ్నం సంగమ్‌నేరులో చర్చలు జరిపేందుకు ముందుకు వచ్చారు. అశోక్ ధావలే, అజిత్ నవాలే, ఉమేష్ దేశ్‌ముఖ్, కిసాన్ గుజార్, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, సిఐటియు నేత డిఎల్ కరాద్ నేతృత్వంలోని ఎఐకెఎస్ ప్రతినిధి బృందంతో రెవెన్యూ, డెయిరీ డెవలప్‌మెంట్ మంత్రి రాధాకృష్ణ, విఖే పాటిల్, గిరిజనఅభివృద్ధి శాఖ మంత్రి విజయ్‌కుమార్ గావిట్, కార్మిక మంత్రి సురేశ్ ఖడే చర్చలు జరిపారు. చర్చలు మూడు గంటల పాటు సుదీర్ఘంగా

జరిగాయి. ఎఐకెఎస్ చాలా ప్రధాన డిమాండ్లకు ముగ్గురు మంత్రులు అంగీకరించారు. ఎఐకెఎస్ పట్టుపట్టడంతో ప్రభుత్వంతో ఏప్రిల్ 25, 27 చర్చల లిఖితపూర్వక మినిట్స్ అతి త్వరలో ఇవ్వడానికి అంగీకరించారు. ముగ్గురు మంత్రులు దందర్‌ఫాల్ గ్రామానికి వెళ్లి కవాతులను ఉద్దేశించి, వారు ఏ డిమాండ్లను అంగీకరించారో బహిరంగంగా ప్రకటించారు. గురువారం సాయంత్రం భారీ విజయోత్సవ బహిరంగ సభ అశోక్ ధావలే అధ్యక్షత జరిగింది. ఎఐకెఎస్ జాయింట్ సెక్రటరీ బాదల్ సరోజ్, అజిత్ నావాలే, ముగ్గురు మంత్రులు ప్రసంగించారు. ఎఐకెఎస్ నాయకులు నిరంతర పోరాటం ద్వారానే ఈ విజయం సాధించారని, ఎఐకెఎస్ ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అనంతరం పెద్ద ఎత్తున నినాదాల మధ్య మార్చ్‌ను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

కవిత పిటిషన్‌ను విచారించండి

- ఇడిపై కవిత పిటిషన్‌ను ధర్మాసనానికి మెన్షన్ చేసిన కపిల్ సిబల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఇడిపై ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌ను త్వరగా విచారణ చేపట్టాలని జస్టిస్ రస్తోగి ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మెన్షన్ చేశారు. మహిళలను ఈడి కార్యాలయానికి పిలిచి విచారణ చేయొచ్చా అనే అంశాన్ని సవాల్ చేస్తూ గతంలో కవిత సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వచ్చే సోమవారం కవిత పిటిషన్ విచారించాలని ధర్మాసనానికి కపిల్ సిబల్ విజ్ఞప్తి చేశారు. అభ్యర్థనను పరిశీలిస్తామని జస్టిస్ రస్తోగి ధర్మాసనం తెలిపింది. ఈడిపై ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో గత నెలలో విచారణ జరిగింది. కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను మూడు వారాల పాటు వాయిదా వేసింది. మహిళలను ఈడి కార్యాలయానికి పిలిచి విచారణ జరిపే విషయంలో గతంలో దాఖలు చేసిన నళిని చిదంబరం పిటిషన్‌కు సుప్రీంకోర్టు ట్యాగ్ చేసింది. కవిత తన పిటిషన్‌లో సరికొత్త అభ్యర్థన చేశారు. మద్యం పాలసీ కేసు విచారణ కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఏర్పాటు చేయాలని కోరారు.

అణు ఉద్రిక్తతలకు ఆజ్యం

- అమెరికా-దక్షిణ కొరియాల అణు ఒప్పందం
- చైనా అభ్యంతరం

వాషింగ్టన్ : ఆసియా ప్రాంతంలో అణు ఉద్రిక్తతలకు ఆజ్యం పోసేలా అమెరికా-దక్షిణ కొరియాలు ఓ అణు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై చైనా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది ఆసియాకు కొత్త విపత్తుగా పరిణమిస్తుందని చైనా విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఉత్తర కొరియాను బూచిగా చూపి అమెరికా అణ్వాయుధాలతో కూడిన జలాంతర్గామిని దక్షిణకొరియా తీరంలో మోహరించేందుకు ఈ ఒప్పందం వీలుకల్పిస్తుంది. అలాగే సియోల్ న్యూక్లియర్ ప్లానింగ్ ఆపరేషన్స్‌లో భాగం కానుంది. దీనికి బదులుగా దక్షిణ కొరియా సొంతంగా అణ్వాయుధాలు తయారు చేయాలనుకొన్న ప్రణాళికలను వదులుకోనుంది. దీనిని 'వాషింగ్టన్ డిక్లరేషన్'గా వ్యవహరిస్తున్నారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాట్లాడుతూ "ఈ ఒప్పందం వల్ల ఉత్తరకొరియాను నిలువరించే క్రమంలో భాగస్వాముల మధ్య సమన్వయం పెరుగుతుంది" బైడెన్ మాటలను నమ్మడానికి వీల్లేదని దక్షిణ కొరియాకు చెందిన పలు పౌర హక్కుల సంఘాలు పేర్కొన్నాయి. . అమెరికాపై ఆధారపడడం మాత్రీశ్లీతీ సొంతంగా అణ్వస్త్రాలను అభివద్ధి చేసుకోవాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు.

దక్షిణ కొరియా అధ్యక్షుడు యూ సుక్ యోల్ వైట్ హౌస్‌లో మాట్లాడుతూ "వాషింగ్టన్ డిక్లరేషన్ రూపంలో దక్షిణ కొరియాకు అద్భుతమైన హామీ లభించింది" అని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య కొన్ని నెలల పాటు జరిగిన చర్చల ఫలితంగా ఈ ఒప్పందం కుదిరింది. మరోవైపు ఈ ఒప్పందాన్ని చైనా తీవ్రంగా విమర్శించింది. ఈ ఒప్పందం "ఉద్దేశపూర్వకంగానే ఉద్రిక్తతలను పెంచి, వివాదాలను ముదిరేలా చేస్తుంది" అని పేర్కొంది.

ఉక్రెయిన్‌కి నాటో సైనిక సహాయం

- 1500కి పైగా యుద్ధ వాహనాలు, 230 ట్యాంకులు
- నాటో చీఫ్ వెల్లడి

కీవ్ : రష్యాతో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో నాటో దేశాలు, ఉక్రెయిన్‌కు 98శాతానికి పైగా యుద్ధ వాహనాలను అందచేశాయని నాటో చీఫ్ గురువారం తెలిపారు. 1550కి పైగా సాయుధ వాహనాలతో పాటూ 230 ట్యాంకులు, ఇతర సామాగ్రిని అందచేసినట్లు నాటో సెక్రటరీ జనరల్ జేన్స్ స్టోలెన్‌బర్గ్ తెలిపారు. సభ్య దేశాలు కూడా అపారమైన మొత్తంలో మందుగుండును పంపినట్లు చెప్పారు. 9కి పైగా బ్రిగేడ్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కొత్త బ్రిగేడ్లలో 30వేల మందికి పైగా సైనికులు వున్నారని అంచనా. వీటిన్నంటితో ఉక్రెయిన్ బలమైన స్థితిలో వుందని, రష్యా అక్రమిత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోగల పరిస్థితిలో వుందని స్టోలెన్‌బర్గ్ బ్రస్సెల్స్‌లో విలేకర్లకు చెప్పారు. ఉక్రెయిన్ మిలటరీని మరింత బలోపేతం చేసేందుకు 31నాటో దేశాలు కట్టుబడి వున్నాయని స్టోలెన్‌బర్గ్ తెలిపారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సుదీర్ఘమైన ఫోన్ సంభాషణ జరిపినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించిన నేపథ్యంలో నాటో చీఫ్ వ్యాఖ్యలు వెలువడ్డాయి. కాగా, జెలెన్‌స్కీ, జిన్‌పింగ్ ఫోన్ చర్చలకు రష్యా పెద్దగా స్పందించలేదు.

టర్కీ సార్వత్రిక ఎన్నికలు

ప్రవాస టర్కీయుల ఓటింగ్ ప్రారంభం

అంకారా : టర్కీ జాతీయ ఎన్నికల్లో విదేశాల్లో నివసిస్తున్న లక్షలాదిమంది టర్కీష్ జాతీయులు ఓటు వేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 16 పోలింగ్ కేంద్రాల్లో మే 9 వరకు వీరు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. టర్కీలో మాత్రం మే 14వరకు ఓటింగ్ జరగదు. అధ్యక్షుడు రెసెప్ తైయిప్ ఎర్డోగన్‌కు మరోసారి అధికార పగ్గాలు అందిస్తారో లేదో ఈ ఎన్నికల్లో తేలిపోనుంది. ఎర్డోగన్ ఆరోగ్యంపై ఆందోళనలు నెలకొన్న నేపథ్యంలో ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ఆరోగ్యం బాగుండకపోవడంతో బుధ, గురువారాల్లో పాల్గొనాల్సిన ఎన్నికల ర్యాలీలను కూడా ఆయన రద్దు చేసుకున్నారు. కాగా, ఓటింగ్ ముందు 110మంది కుర్దిష్ అనుకూల అనుమానితులను టర్కీ అదుపులోకి తీసుకుంది. విదేశాల్లో వున్న టర్కీ జాతీయుల్లో అత్యధికంగా జర్మనీలో 15లక్షల మంది వున్నారు. గత ఎన్నికల్లో జర్మనీలోని మెజారిటీ టర్కిష్ ఓటర్లు ఎర్డోగన్‌కు మద్దతిచ్చారు. ఈసారి ఎన్నికల్లో కూడా అదే రీతిలో మద్దతు లభిస్తుందా లేదా అనేది చూడాలి. కాగా, ఎర్డోగన్ ప్రధాన ప్రత్యర్థి, సెంటర్ లెఫ్ట్ ప్రతిపక్ష పార్టీ నేత కెమల్ ప్రస్తుతం స్వల్ప ఆధిక్యతలో వున్నట్లు ఒపీనియన్ పోల్స్‌లో వెల్లడైంది. ఇటీవలి కాలంలో ఎర్డోగన్ నిరంకుశ వైఖరిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టర్కీలో కుటుంబ మూలాలు వున్న జర్మనీ వ్యవసాయ మంత్రి సెమ్ ఒజ్‌డెమిర్ మాట్లాడుతూ, కెమల్ గెలుపొందితే తిరిగి ప్రజాస్వామ్యం నెలకొంటుందని ఆశిస్తున్నట్లు వ్యాఖ్యానించారు.

విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసననుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొన్న ప్రజా సంఘాల నేతలు

రాష్ట్రంలోనూ వెల్లువెత్తుతున్న ఆగ్రహ జ్వాలలు

- రెజ్లర్లకు మద్దతుగా ప్రజా సంఘాల ఆందోళనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌సింగ్‌పై అత్యాచార కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, రైతు సంఘం ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లు చేస్తోన్న పోరాటానికి సంఘీభావంగా గురువారం ఈ ఆందోళనలు చేపట్టారు. క్రీడాకారులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. బ్రిజ్ భూషణ్ సింగ్‌ను పదవి నుంచి తొలగించాలని నిరసన వ్యక్తం చేశారు.

విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహ వద్ద ధర్నాలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి క్రీడాకారులనే వేధింపులకు గురిచేస్తే సామాన్య మహిళకు రక్షణ ఎక్కడ ఉంటుందన్నారు. వెంటనే బ్రిజ్ భూషణ్‌సింగ్‌ను ఎంపి పదవి నుంచి తప్పించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి ఆర్‌టిసి కాంప్లెక్స్ కూడలిలో ధర్నా, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెలో నిరసన తెలిపారు. అనంతపురంలోని గాంధీ విగ్రహం వద్ద ప్రధాని మోడీ, ఎంపి బ్రిజ్ భూషణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నంద్యాల జిల్లా డోన్‌లో రాస్తారోకో, కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. బ్రిజ్ భూషణ్‌సింగ్‌పై పొక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విజయనగరంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద నిరసన తెలిపారు. ప్రకాశం జిల్లా పిసిపల్లి మండలంలోని బట్టుపల్లి, నడింపల్లి గ్రామంలో ఉపాధి కూలీలతో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

పెల్లుబికిన ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

పడుకోవాల్సిన దుస్థితికి మోడీ ప్రభుత్వమే కారణమని అన్నారు.

రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి..

ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, నిందితులను అరెస్టు చేసి బాధిత మహిళా రెజ్లర్లకు న్యాయం జరిగేలా ఢిల్లీ పోలీసులను, ప్రధానిని ఆదేశించేలా తక్షణమే జోక్యం చేసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరారు. 'దేశ అత్యున్నత పరిపాలనా స్థానంలో ఉన్న మహిళగా మీ కనీస బాధ్యతని రాష్ట్రపతిగా మీ నుంచి ఆశిస్తున్నామ'ని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ క్రీడా మంత్రి అనురాగ్ ఠాకూర్ తక్షణమే రాజీనామా చేయాలని, అన్ని ఆరోపణలపై విచారణ జరిపి దోషులందరికీ శిక్ష పడేలా చేయాలని రాష్ట్రపతిని కోరారు. క్రిమినల్ మాఫియాతో బాధితులను బెదిరించిన నేరానికి పాల్పడిన వారిని, ఫిర్యాదులను పట్టించుకోని కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌లోని పోలీసు అధికారులపైనా విచారణ చేపట్టాలని తపన్ సేన్ (సిఐటియు), విజూ కృష్ణన్ (ఎఐకెఎస్), బి. వెంకట్ (ఎఐఎడబ్ల్యుయు), మరియం ధావలే (ఐద్వా), హిమఘ్నరాజ్ భట్టాచార్య (డివైఎఫ్ఐ), మయూఖ్ బిస్వాస్ (ఎస్ఎఫ్ఐ) ప్రకటన విడుదల చేశారు. ఈ నిరసనలో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో నిరసనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అట్టుడికిన ఢిల్లీ పోలీసు భవన్

క్రీడాకారుల ఫిర్యాదు మేరకు బ్రిజ్ భూషణ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ మహిళా సంఘాలు ఢిల్లీ పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టాయి. ఐద్వా, ఎన్ఎఫ్ఐడబ్ల్యు, ఎఐఎంఎస్ఎస్, పిఎంఎస్, సిఎస్‌డబ్ల్యు సంఘాల నేతలు ఆందోళన చేశారు. ఐద్వా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పికె శ్రీమతి టీచర్, ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, ఐద్వా ఢిల్లీ అధ్యక్షురాలు మైమూనా మొల్లా తదితర నేతలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. నేతలను ఈడ్చుకెళ్లి బస్సులోకి ఎక్కించారు. ఉన్నతాధికారులకు వినతిపత్రం ఇచ్చేందుకు నేతలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దాదాపు యాభై మంది మహిళ నేతలు పాల్గొన్నారు.

ఐదో రోజు కొనసాగిన రెజ్లర్ల ఆందోళన

రెజ్లర్ల ఆందోళన ఐదో రోజూ కొనసాగింది. ఢిల్లీలో జంతర్ మంతర్ లో ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న రెజ్లర్ల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఐద్వా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పికె శ్రీమతి టీచర్, మరియం దావలే, నేతలు శైలజా టీచర్, సిఎస్ సుజాత, డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి హిమఘ్నరాజ్ భట్టాచార్య, ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మయూక్ బిశ్వాస్, జెఎన్ యు ఎస్ యు అధ్యక్షురాలు ఐషీఘోష్ తదితరులు సంఘీభావం తెలిపారు. ఆర్ఎల్డి నేత, రాజ్యసభ ఎంపి జయంతి చౌదరి, ఆర్ఎల్పి నేత, ఎంపి హనుమాన్ బెనివాల్ ఒలింపిక్ విజేత గీతా ఫోగట్ సంఘీభావం తెలిపారు. సత్యాన్ని ఇబ్బంది పెట్టవచ్చు కానీ ఓడిపోకూడదని రెజ్లర్ గీతా ఫోగట్ అన్నారు.

పిటి ఉష వ్యాఖ్యలపై ఐద్వా అభ్యంతరం

న్యాయం కోసం ఆందోళన చేస్తున్న రెజ్లర్లు క్రమశిక్షణను ఉల్లంఘించారని ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, బిజెపి ఎంపి పిటి ఉష చేసిన వ్యాఖ్యలను ఐద్వా అధ్యక్షులు పికె శ్రీమతి టీచర్ తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ వేదికలపై మువ్వన్నెల జెండాను రెపరెపలాడించిన క్రీడాకారిణీగా, మహిళలగా పిటి ఉషను గౌరవిస్తామని, కానీ అలాంటి వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం శోచనీయమని వ్యాఖ్యానించారు.. ఆమె తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దోషులకు శిక్ష పడేలా చూడాలని కోరారు. ఉష వాదనలను తోసిపుచ్చిన ఒలింపిక్ బంగారు పతక విజేత సాక్షి మాలిక్ కూడా తీవ్రంగా ఖండించారు. పిటి ఉషకు తాము ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా స్పందించలేదన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ఒలింపిక్ సంఘం సిద్ధంగా లేదని కూడా బహిరంగంగానే ఉషా చెప్పారని ఈ సందర్భంగా సాక్షి తెలిపారు. లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా మహిళా రెజ్లర్లకు నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని మాలిక్ నిలదీశారు.

క్రీడల మంత్రి బెదిరింపులు : రెజ్లర్ల ఆరోపణ

చర్చల పేరిట తమను క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ బెదిరింపులకు గురి చేసినటుల పలువురు రెజ్లర్లు వాపోయారు. రెజ్లర్లతో 12 గంటల పాటు చర్చలు జరిపామంటూ ఠాకూర్ బుధవారం పేర్కొన్నారు. ఒక కమిటీ కూడా వేశామనీ, ఎవ్వరైనా కమిటీతో సంప్రదింపులు జరపవచ్చునని ఆయన పేర్కొన్నారు. అయితే మంత్రి వ్యాఖ్యలను రెజ్లర్లు పూర్తిగా తప్పుబట్టారు. ఆయన చెప్పినట్లు రెజ్లర్లతో 12 గంటల కాదు కదా కనీసం ఒక గంట కూడా చర్చలు జరపలేదన్నారు. పైగా ఆందోళన విరమించుకొని రాజీకి రావాలంటూ బెదిరింపులకు దిగారని తెలిపారు. దీనిపై ప్రముఖ రెజ్లర్ వినేష్ ఫోగట్ ఘాటుగా స్పందించారు. 'మీరు ఒకరిని బెదిరిస్తే పది మంది అమ్మాయిలు వస్తారు' అని ఆమె హెచ్చరించారు. రెజ్లర్లకు వివిధ ప్రజాసంఘాలతో పాటు 29 ఖాప్ పంచాయతీలు, రాజకీయ పార్టీలు ఇప్పటికే మద్దతు ప్రకటించాయి. ఇంత జరుగుతున్నా మోడీ సర్కార్‌కు మాత్రం చీమ కుట్టినట్టుగా కూడా లేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మీ కోసం

ఇంట్లో బల్లులు, బొద్దింకలు, ఈగల బెడద పోవాలంటే రెండు చెంచాల ఉల్లిరసం, రెండు చెంచాల డెటాల్, ఒక చెంచా నిమ్మ ఉప్పుకు 250 ఎంఎల్ నీళ్లను కలిపి ద్రావణం తయారుచేసుకోవాలి. క్రిమికీటకాలు ఉన్నచోట రోజుకు ఒక్కసారి ఈ ద్రావణం చల్లితే అవి ఇంట్లోకి రావు.

జీవనసౌరభం

జ్ఞానం అంటే మనం సంపాదిస్తే వచ్చేది కాదు.. మనలోని అజ్ఞానాన్ని విడిచిపెడితే వచ్చేది.

మానవత్వం

అక్షరాల నిచ్చెనెక్కి
అందలాలు ఎక్కేస్తాం
అణుకువతో మేము తగ్గి
అన్నింటా నెగ్గేస్తాం

మమతలనే మాలలల్లి
మనుజులకు పంచేస్తాం
పదాలనే పందిరేసి
పదవులనూ పొందేస్తాం

అనురాగపు పూలు అల్లి
ఆనందం అందిస్తాం
ఆపదలో ఆదుకొనీ
సేవచేసి తరిస్తాం

గేయాల హారమల్లి
చదువులమ్మకు వేస్తాం
మానవత్వ మధురిమతో
మనసులను గెలిచేస్తాం!

– రావిపల్లి వాసుదేవరావు
94417 13136

లెక్క తేల్చండి



చిన్నారులూ... ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని నెంబర్లు గా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా మీరు జవాబు రాబట్టండి.

జవాబు : 82

నేను గీసిన బొమ్మ

ఎం.హారిక,
2వ తరగతి,
పెన్నలపాడు ప్రాథమిక పాఠశాల,
తొట్టంబేడు మండలం,
తిరుపతి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

'ఒంటరి' అంటే అంత చులకనా..?

కాలం ఎంత పరుగులు తీస్తున్నా.. కొన్ని పరిస్థితులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. సామాజిక వెలివేతల్లాంటి అంశాలు అప్పడప్పడైనా వెలుగులోకి వస్తాయి. అయితే ఇప్పుడు మనం చెప్పకుంటున్న సమస్య వాటి గురించి కాదు.. చాలా చాలా సాధారణమైనది. చదువు కోసమో.. ఉపాధి కోసమో నేటి యువత నగరాలు, మహానగరాలకు వెళుతున్నారు. నగరానికి చేరుకున్నాక వసతి కోసం వారు పడే తిప్పలు అన్నీఇన్నీ కావు. అయితే పురుషులతో పోలిస్తే మహిళలకు ఈ సమస్య పెద్ద తలనొప్పిగా తయారవుతోంది. ఒంటరి మహిళగా అద్దె ఇంటి కోసం ఆమె పడుతున్న వెతలు పురుషాధిక్య సమాజపు ఆనవాళ్లకు పరాకాష్టగా ఉంటున్నాయి. ఎంతో అభివృద్ధి చెందిన మెట్రో నగరాల్లో కూడా ఒంటరి మహిళలకు అద్దె ఇళ్లు దొరకడమే కష్టమైపోతోంది. ఇది ఎప్పటి నుండో ఉన్నా.. ఇప్పటికీ కొనసాగుతుండడం హేయకరం.

లాక్‌డౌన్ తరువాత మెరుగైన ఉపాధి కోసం రూప చేసిన ప్రయత్నాలు ఫలించి బెంగళూరులో ఓ మల్టీనేషనల్ కంపెనీలో మంచి హోదా గల ఉద్యోగం వచ్చింది. ఆలస్యం చేయకుండా నగరానికి చేరుకుంది. అయితే అద్దె ఇంటి కోసం ఆమె రోజుల తరబడి వేచి చూడాల్సివచ్చింది. 'డబ్బా పెట్టె లాంటి గదులు, గాలి, వెలుతురు కానరాని అపార్ట్‌మెంట్స్ చూసి చూసి విసుగొచ్చింది. ఎట్టకేలకు బాగా విశాలమైన నాకు నచ్చిన ఇల్లు దొరికింది. అయితే ఆ ఇంటి యజమాని పెట్టిన షరతులు చూసి చాలా షాక్‌కు గురయ్యాను. 'స్నేహితులు ఆడైనా, మగైనా ఎవరూ ఇంటికి రాకూడదు. ఒకవేళ మీ కుటుంబ సభ్యులు ఎవరైనా వస్తే వారి పూర్తి వివరాలు నాకు చెప్పాలి' అన్నాడు. అన్ని షరతుల మధ్య ఇంట్లో ఉండడం కష్టమనిపించినా నాకు వేరే చాయిస్ లేదు. గత్యంతర లేని పరిస్థితుల్లో ఆ ఇల్లు అద్దెకు తీసుకున్నాను' అని వివరించింది. ఈ సమస్య ఆమె ఒక్కదానిదే కాదు. వసతి దొరికిన తరువాత కూడా ఒంటరిగా ఉంటున్న మహిళలను ఎన్నో ఆంక్షలు వెంటాడుతూ ఉండడం ఒక రివాజుగా మారిపోయింది!

ఆంక్షలమయం..

తాజా జనగణన ప్రకారం మన దేశంలో 7 కోట్ల 20 లక్షల మంది ఒంటరి మహిళలు ఉన్నారు. నిండైన ఆత్మవిశ్వాసంతో తమకంటూ సుస్థిరస్థానం ఏర్పరచుకునేందుకు సుదూర ప్రాంతాల్లో తలదాచుకుంటున్న శక్తిమంత మహిళలుగా వీరిని పరిగణించవచ్చు. అయితే ఇంటి అద్దె విషయంలో ఒంటరి అన్న వివక్ష ఆమెను వెంటాడుతోంది. అద్దె ఇల్లు కావాలంటే కచ్చితంగా వివాహం అయి ఉండాలన్న ఆంక్షలు ఎదురైన సందర్భాలు కూడా ఉంటున్నాయి.

పెళ్లయ్యింది.. భర్త భూతమని చెబుతాను..

రుచిత చంద్రశేఖర్ బెంగళూరులో హెల్త్ క్లినిక్‌లో పనిచేస్తున్నారు. గతేడాదంతా ఆమె అద్దె ఇంటి కోసం వెతుకుతూనే ఉన్నారు. వెళ్లిన ప్రతి చోటా వివాహం తప్పనిసరి అన్న ఆంక్షలు ఎదురయ్యాయి. 'నేను ఇల్లు వెతికి వెతికి అలసిపోయాను. ప్రతి వాళ్లు నీకు పెళ్లయ్యిందా లేదా అని ప్రశ్నించేవారు. దీంతో, నేను వివాహితగా మారిపోయి ఇంటిని వెతుక్కోవాలని నిశ్చయించుకున్నాను. నా భర్త ఎవరని ప్రశ్నిస్తే.. అతనో భూతమని చెబుతాను. నా భర్తను చూసి మా ఇంటికి స్నేహితులెవరూ రారని కూడా చెబుతాను' అంటూ ఆమె ఎంతో అసహనంతో చేసిన ట్వీట్ బాగా వైరల్ అయ్యింది.

తలవొంపులు వస్తాయంటూ..

రూప, రుచిత మాదిరే రాహుల్ పర్షర్ కూడా బెంగళూరులోనే ఉంటున్నాడు. ఓ అపార్ట్‌మెంట్‌లో అద్దెకు దిగాడు. అయితే తనకెప్పుడు ఇలాంటి ప్రశ్నలు ఎదురవ్వలేదని చెబుతున్నాడు. బెంగళూరు తరువాత నోయిడా నగరం ఇలాంటి అనుభవాలకు వేదికగా నిలుస్తోంది. 'ఇల్లు అద్దెకు ఇవ్వాలనుకున్న యజమానులు కుటుంబాలకు మాత్రమే ఇచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒంటరి మహిళలకు ఇస్తే వాళ్లు ఎవరెవరిని ఇళ్లకు తీసుకువస్తారోనని వారిపై నిఘా ఉంచుతున్నారు' అంటూ ఓ ఇంటి బ్రోకర్ శేఖర్ పాల్ అంటున్నారు. ఒంటరి మహిళలు తమ ఇళ్లల్లో అద్దెకు ఉంటే అది వారికి తలవొంపులుగా చాలామంది ఇంటి యజమానులు భావిస్తారు. సమాజంలో వారికి చెడ్డ పేరు వస్తుందని భయపడతారు' అంటూ మరో ఇంటి బ్రోకర్ పాటీ పురోహిత్ చెబుతున్నారు.

సెంటర్ ఫర్ మానిటరింగ్ ది ఇండియన్ ఎకానమీ ప్రకారం 2022లో 3 కోట్ల 90 లక్షల మంది మహిళలు ఉపాధిరంగంలో అవకాశాలు పొందారు. మెరుగైన ఉద్యోగ అవకాశాల కోసం, స్వతంత్రంగా జీవించడం కోసం వీరిలో చాలామంది మహిళలు మెట్రో నగరాలకు తరలివెళ్లారు.

నిఘా సర్వసాధారణం..

ఒంటరి మహిళ, ఒంటరి తల్లులకు అద్దె ఇల్లు దొరకడం కష్టమైన పరిస్థితుల్లో ఇల్లు దొరికిన తరువాత కూడా ఆమె ప్రతి కదలికపై నిఘా పెట్టడం సర్వసాధారణం అవుతోంది.

ఢిల్లీలో ఉద్యోగం చేసుకుంటున్న నిహారిక శర్మ (27) తన ఇద్దరు స్నేహితురాలితో కలిసి ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. 'ఆ ఇంట్లో మాతో పాటు పురుషులు కూడా ఓ గదిలో అద్దెకు ఉంటున్నారు. అయితే యజమాని మాత్రం నాపై ఎప్పుడూ నిఘా వుంచేది. నా ప్రతి కదలికను గమనించేది. ఒకరోజు ఆఫీసు నుండి రావడం బాగా ఆలస్యమైంది. మరుసటి రోజు ఉదయమే నా గదికి వచ్చి ఎందుకు లేటయ్యింది? మగ స్నేహితులతో ఎక్కడికైనా వెళ్లావా? అంటూ ప్రశ్నలు వేసింది. అవి అక్కడితో ఆగలేదు. ఆమెతో పాటు ఆమె తమ్ముడు కూడా వచ్చి చాలా ప్రశ్నలు వేశాడు. అయితే మా పక్కనే ఉంటున్న పురుష టెనెంట్స్‌ను యజమానుల నుంచి ఎప్పుడైనా మీకు ఇలాంటి సమస్య ఎదురైందా అని ప్రశ్నించినప్పుడు ... అలాంటిదేమీ లేదని వారు సమాధానం చెప్పారు. మద్యం తాగినా, ధూమపానం చేసినా, ఆలస్యంగా వచ్చినా ఏమీ అనేవారు కాదని చెప్పారు. ఒంటరి మహిళలమైన కారణంగానే మాపై ఇన్ని ప్రశ్నలు సంధించారని తెలిసి చాలా బాధపడ్డాను' అంటున్నారు శర్మ.

కావ్యా సింగ్ గ్రేటర్ నోయిడాలో బి టెక్ విద్యార్థిని. అద్దె ఇంటి కోసం వెళ్లినప్పుడు 'నీది చదువుకునే వయస్సు. బుద్ధిగా కాలేజీకి వెళ్లి తిన్నగా ఇంటికి రావడం చేస్తేనే ఇంట్లో ఉండు. రాత్రి పది గంటలకు గేటు మూసేస్తాను' అంటూ ఆంక్షలు పెట్టినట్లు గుర్తు చేసుకుంది.

'ఒక రోజు అర్ధరాత్రి మా ఇంట్లోకి పోలీసులు వచ్చారు. కారణమేంటని అడిగితే.. నేను నా స్నేహితురాలు చట్టవిరుద్ధమైన పనులు చేస్తున్నామని, వచ్చి తనిఖీ చేయమని మా ఇంటి యజమాని ఫోను చేసినట్లు చెప్పారు. అది విని నేను షాక్ అయ్యాను. ఆ తరువాత కూడా యజమాని మా గదిలోకి ఎప్పుడుపడితే అప్పుడు వచ్చేవారు. చాలా అసౌకర్యంగా ఉండేది' అంటూ 22 ఏళ్ల శ్రేయ జర్నలిస్టుగా తన ఇంటర్న్‌షిప్ రోజులను ఇప్పుడు గుర్తు చేసుకున్నారు.

ఖాషిస్ శర్మ నోయిడాలోనే ఒక అపార్ట్‌మెంట్‌లో ఉంటోంది. ఒకసారి నా స్నేహితురాలు నా గదికి వస్తుంటే గేటు దగ్గర వాచ్‌మేన్ ఆపేశాడు. ఆమె వివరాలు చెప్పమన్నాడు. చాలా అసభ్యకరంగా మాట్లాడడంతో నా ఫ్రెండ్ తన గురించి చెప్పలేదు. 'నీలాంటి అమ్మాయిల సంగతి నాకు తెలుసు' అంటూ అతను చాలా నీచంగా మాట్లాడాడని నా ఫ్రెండ్ చెప్పింది. అదే నేను పురుషుడినైనా.. లేక పెళ్లయినా ఇటువంటి నిఘా ఉండదు కదా!' అంటూ తన అనుభవాన్ని పంచుకుంది.

ఇలా ఒక్కొక్కరిది ఒక్కో కథ. కులం, మతం, ఆర్థికస్థితి, లింగ ఆధారిత వివక్ష నిండిన ఈ సమాజంలో ఒంటరి మహిళ, ఒంటరి తల్లులు ఎప్పుడూ ఒకింత చిన్నచూపుకు గురవుతూనే ఉన్నారు. విద్య, ఆధునికత, సాంకేతికతలో దూసుకుపోతున్న ప్రస్తుత సమాజంలో అనాదిగా వేళ్లూనుకున్న ఈ ధోరణులు ఇప్పటికీ కనిపించడం సిగ్గుచేటు.

'ప్రేమ విమానం' టీజర్

దేవాన్ష్ నామా సమర్పణలో అభిషేక్ పిక్చర్స్, జీ5 సంయుక్తంగా నిర్మిస్తోన్న ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్ 'ప్రేమ విమానం'. ఫిల్మ్ టీజర్‌ను గురువారం హీరో మహేష్ రిలీజ్ చేసి టీమ్‌ను అభినందించారు. సంగీత్ శోభన్, శాన్వి మేఘన హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఆకాశంలో ఎగిరే విమానం పట్ల పిల్లల్లో కలిగే ఆలోచనలు, అనుమానాలు కామెడీగా ఉన్నాయి. మరో వైపు సంగీత్ శోభన్, శాన్వి మేఘన ప్రేమ, మధ్యలో మనస్పర్థలు, వాటికి కారణం ఏంటి? వారి ప్రేమని ఊరు అంగీకరిస్తుందా? చివరకు వారు విమానం ఎక్కి ఎందుకు పారిపోవాలని అనుకుంటుంటారు. అసలు విమానానికి వీరి జీవితాలకు సంబంధం ఏంటి? అనేది అసలు కథ. ఫన్, ఎంటర్‌టైనింగ్, ఎమోషనల్‌గా సాగే సన్నివేశాలతో సినిమాను తెరకెక్కించారు. అనూప్ రూబెన్స్ సంగీతాన్ని అందిస్తున్నారు.

నా ఆరోగ్యం దెబ్బతింది..

'అడవిలో ఓ ఫైట్ సీన్‌లో స్మోక్ మిషన్స్ పెట్టారు. ఒక వైపు దట్టంగా పొగ వచ్చేలా మిషన్స్ పెట్టారు. మరోవైపు నన్ను సిగరెట్ తాగుతూ రమ్మంటారు. దాదాపు నాలుగు రోజుల్లో ఐదారువందలు సిగరెట్స్ తాగాను. దీంతో దగ్గు, జ్వరంతో నా ఆరోగ్యం దెబ్బతింది' అంటున్నారు నరేష్. విజయ్ కనకమేడల దర్శకత్వంలో నరేష్ నటించిన 'ఉగ్రం' సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా నరేష్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో చిత్రవిశేషాలు పంచుకున్నారు. నరేష్ కెరీర్లో 60వ సినిమాగా ఈ చిత్రం రాబోతోంది. మీర్నా మీనన్ కథానాయికగా నటిస్తున్నారు. సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మించిన ఈ చిత్రం మే 5న ఆడియన్స్ ముందుకు రాబోతోంది.

మళ్లీ హాస్పటల్‌కి ...

సమంత సోషల్ మీడియాలో తాజాగా పోస్ట్ చేసిన కొన్ని ఫొటోలు నెట్టింట్లో వైరల్ అవుతున్నా యి. హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న ఓ ఫొటోను ఆమె తన ఇన్ స్టాలో షేర్ చేశారు. ఫొటో కింద తాను హైపర్ బారిక్ థెరపీని తీసుకుంటు న్నట్లు సమంత తెలిపారు. శరీరంలో డ్యామేజింగ్ టిష్యూలు ఈ థెరపి కారణంగా బాగుపడతా యంటూ ట్వీట్ చేశారు. ముఖానికి మాస్క్ పెట్టుకుని హాస్పిటల్ బెడ్ పై పడుకుని ఉన్న ఆ ఫొటో చూసిన ఆమె ఫ్యాన్స్, నెటిజన్స్ ఆమెకు ధైర్యంగా ఉండాలని కామెంట్ చేస్తున్నారు.

మే 5న 'ది కేరళ'

హీరోయిన్ ఆదా శర్మ ఫుల్ లెంగ్త్ రోల్ పోషించిన చిత్రం 'ది కేరళ స్టోరీ'. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదలకు సిద్ధమైంది. సుదీప్తో సేన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా రిలీజు కాకముందే పలు పలు విమర్శలు వచ్చాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. కేరళకు చెందిన షాలిని ఉన్నీకృష్ణన్ అనే హిందూ యువతి ముస్లిం అమ్మాయిలా ఎలా మారింది? ఉగ్రవాది సంస్థ అయిన ఐసిస్‌లో షాలినినీ చేరేలా ఎవరు ట్రాప్ చేశారు? అనే అంశాల నేపథ్యంలో సినిమా తెరకెక్కినట్లు ట్రైలర్‌లో చూపించారు. ఆదా ఎంతో ధైర్యంగా చెప్పిన డైలాగ్స్ పట్ల ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. మే 5న విడుదల అవుతున్న ఈ చిత్రాన్ని సన్‌షైడ్ సంస్థ నిర్మిస్తోంది.

'సామజవరగమన' టీజర్ విడుదల

ఏకే ఎంటర్టైన్మెంట్ నిర్మిస్తున్న 'సామజవర గమన' సినిమా నుండి తాజాగా టీజర్ విడుదలైం ది. రామ్ అబ్బరాజు డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో రెబా మోనికా జాన్ కథానాయికగా నటిస్తున్నారు. హాస్య మూవీస్ పతాకంపై అనిల్ సుంకర ఏకే ఎంటర్టైన్‌మెంట్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మే 18న ఈ చిత్రం విడుదల కానుంది. మలయాళ సంగీత దర్శకుడు గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నారు.

రూమర్స్‌పై నాగవంశీ స్పందన

నాగవంశీ దర్శకత్వంలో హీరో మహేష్‌బాబు రూపొంతున్న చిత్రం 'ఎస్‌–ఎస్ఎంబి–28'. సినిమాకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు బాగా రాకపోవడంతో పక్కన పెడుతున్నట్లుగా ప్రచారం మొదలైంది. ఈ రూమర్స్‌పై తాజాగా నాగ వంశీ స్పందించాడు. ఇలాంటి వార్తలు చూసి నవ్వుకోవడమే తప్ప చేసేదేమి లేదని నాగవంశీ వెల్లడించాడు. మహేష్ అభిమానులు ఇలాంటివి పట్టించుకోవద్దని చెప్పాడు. ఈ చిత్రం వచ్చే ఏడాది రిలీజ్ కాబోతుందని గుర్తుంచుకోవాలని ఫైర్ ఎమోజీస్‌ను పెట్టాడు. మే 31న బిగ్ అప్‌డేట్ ఉందని స్పష్టం చేశాడు. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో మహేష్‌కు జోడీగా పూజాహెగ్డే, శ్రీలీల నటిస్తున్నారు. థమన్ స్వరాలందిస్తున్నాడు. హారికా అండ్ హాసినీ క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధా కృష్ణ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.

జయహో.. జైస్వాల్

చెన్నైపై మరోసారి గెలిచిన రాజస్తాన్

జైపూర్: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్)లో చెన్నై సూపర్ కింగ్స్‌కు మరోసారి రాజస్తాన్ రాయల్స్ ఝులక్ ఇచ్చింది. జైపూర్ వేదికగా జరిగిన ఐపిఎల్‌లో రాజస్తాన్ జట్టు 32పరుగుల తేడాతో చెన్నైపై గెలిచింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన రాజస్తాన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 202పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. ఛేదనలో చెన్నై జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 6వికెట్లు కోల్పోయి 170పరుగులే చేయగల్గింది. తొలుత రాజస్తాన్ ఓపెనర్ యశస్వీ జైస్వాల్(77) తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సీజన్‌లో జైస్వాల్ మూడో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. యశస్వీ 26 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో అర్ధసెంచరీ చేశాడు. జోస్ బట్లర్(27) ధాటిగా ఇన్నింగ్స్ ఆరంభించారు. తుషార్ దేశ్‌పాండే ఒకే ఓవర్‌లో సంజూ శాంసన్(17), యశస్విని ఔట్ చేసి రాజస్థాన్‌ను దెబ్బకొట్టాడు. చివర్లో దేవ్‌దత్ పడిక్కల్(27), ధ్రువ్ జురెల్(34) ధనాధన్ ఆడడంతో రాజస్థాన్ భారీస్కోర్ చేసింది. దేశ్‌పాండేకు రెండు, తీక్షణ, జడేజాకు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో చెన్నై ఓపెనర్ గైక్వాడ్(47), దూబే(52), మొయిన్ అలీ(23) జడేజా(23నాటౌట్) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ఆడం జంపాకు మూడు, అశ్విన్‌కు రెండు, కుల్దీప్‌కు ఒక వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జైస్వాల్‌కు లభించింది.

ఐపిఎల్‌లో నేడు..
పంజాబ్ × లక్నో
(వేదిక: మొహాలీ; రా.7.30గం॥లకు)

పాయింట్ల పట్టిక

ఫ్రాంఛైజీ	మ్యా	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	8	5	3	10	+0.93
గుజరాత్	7	5	2	10	+0.58
చెన్నై	8	5	3	10	+0.37
లక్నో	7	4	3	8	+0.54
బెంగళూరు	8	4	4	8	-0.13
పంజాబ్	7	4	3	8	-0.16
కోల్‌కతా	8	3	5	6	-0.02
ముంబయి	7	3	4	6	-0.62
హైదరాబాద్	7	2	5	4	-0.72
ఢిల్లీ	7	2	5	4	-0.96

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర: నెట్‌రన్‌రేట్

సన్‌రైజర్స్‌కు ఎదురుదెబ్బ

హైదరాబాద్: ఐపిఎల్ సీజన్–16లో వరుస ఓటములతో సతమతవుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ గాయం కారణంగా మిగతా మ్యాచ్‌లకు దూరమయ్యాడు. తొడ కండరాల గాయంతో బాధ పడుతున్న అతను టోర్నీ నుంచి తప్పుకోనున్నాడు. ఈ విషయాన్ని హైదరాబాద్ ఫ్రాంఛైజీ గురువారం ట్విటర్‌లో వెల్లడించింది. 'తొడ కండరాల గాయం కారణంగా వాషింగ్టన్ సుందర్ ఈ సీజన్ మొత్తానికి దూరం అవుతున్నాడు. వాషీ.. నువ్వు తొందరగా కోలుకోవాలి' అని ట్విట్టర్ పోస్టులో వెల్లడించింది. ఢిల్లీ క్యాపిటల్స్‌పై జరిగిన చివరి మ్యాచ్‌లో సుందర్ అద్భుతంగా రాణించాడు. ఒకే ఓవర్‌లో డేవిడ్ వార్నర్, సర్ఫరాజ్ ఖాన్, హకీం ఖాన్‌లను పెవిలియన్ పంపాడు. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆడిన ఏడు మ్యాచుల్లో కేవలం రెండింటిలో 9వ స్థానంలో కొనసాగుతోంది.

మహిళా క్రికెటర్లకు గ్రేడ్‌లు ప్రకటించిన బిసిసిఐ

ముంబయి: భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) సీనియర్ మహిళా క్రికెటర్లకు గ్రేడ్‌లను ప్రకటించింది. గురువారం జరిగిన బిసిసిఐ వార్షిక జనరల్ బాడీ సమావేశంలో 2022–23 ఏడాదికి గాను సీనియర్ మహిళా క్రికెటర్లకు ఏ, బి, సి మూడు గ్రేడ్‌ల వారీగా కాంట్రాక్టు కుదుర్చుకుంది. గ్రేడ్–ఏలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్, స్మృతి మంధాన, దీప్తి శర్మ ఉఉండగా.. దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన టి20 ప్రపంచకప్‌లో నిరాశపరిచిన శిఖా పాండే, వికెట్ కీపర్ తానియా భాటియాకు బిసిసిఐ మొండిచెయ్యి చూపింది. గతంలో గ్రేడ్–ఏలో ఉన్న రాజేశ్వరి గైక్వాడ్ గ్రేడ్–బికి పడిపోగా.. గ్రేడ్–ఏలోనే ఉన్న పూనమ్ యాదవ్‌కు ఈ ఏడాది బిసిసిఐ కాంట్రాక్టును దక్కించుకోలేక పోయింది. ఏడాదికి కాంట్రాక్టు దక్కించుకున్న మహిళా క్రికెటర్ల గ్రేడ్–ఏ రూ.50లక్షలు, గ్రేడ్–బి రూ.25లక్షలు, గ్రేడ్–సి రూ.10లక్షలు చొప్పున బిసిసిఐ నగదును అందజేయనుంది.

గ్రేడ్–ఏ : హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ
గ్రేడ్–బి : రేణుక ఠాకూర్, జెమిమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, రీచా ఘోష్, రాజేశ్వరి గైక్వాడ్
గ్రేడ్–సి : మేఘ్న సింగ్, దేవిక వైద్య, ఎస్. మేఘన, అంజలి శర్వాని, పూజ వస్త్రాకర్, స్నేహ్ రాణా, రాధా యాదవ్, హర్లీన్ డియోల్, యస్టికా భాటియా.

క్వార్టర్స్‌కు సింధు, ప్రణయ్

శ్రీకాంత్ ఔట్.. ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

దుబాయ్: ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పివి సింధు, హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లగా.. కిదాంబి శ్రీకాంత్ అనూహ్యంగా రెండోరౌండ్‌లోనే నిష్క్రమించాడు. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో రెండుసార్లు ఒలింపిక్స్ పతక విజేత పివి సింధు 21–12, 21–15తో యు–హన్(చైనా)పై కేవలం 33 నిమిషాల్లోనే విజయం సాధించింది. క్వార్టర్‌ఫైనల్లో సింధు 2వ సీడ్, కొరియాకు చెందిన అన్–సె–యంగ్‌తో తలపడనుంది. అన్–సె–యంద్‌తో ఐదుసార్లు తలపడిన పివి సింధు అన్ని మ్యాచుల్లోనూ విజయం సాధించడం కలిసి రానుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో 8వ సీడ్ హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ 21–16, 5–21, 21–18తో కంటా సునేయమా(జపాన్)పై చెమటోడ్చి నెగ్గాడు. మరో పోటీలో కిదాంబి శ్రీకాంత్ 14–21, 22–20, 9–21తో 4వ సీడ్ కొడాయ్ నరోకా చేతిలో పోరాడి ఓడాడు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి–రోహన్ కపూర్ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించగా.. సుమిత్ రెడ్డి–అశ్విని పొన్నప్ప జోడీ 15–21, 17–21తో గెలిచారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68